# కఠోపనిషత్తు

డా॥ మారెళ్ళ, శ్రీశ్రీరామకృష్ణసమర్థసద్గురుదేవులు ఎమ్మెస్సి, పిహెచ్.డి. గారి

సాధనాత్మక వివరణ

# కఠోపనిషత్తు

డా॥ మారెళ్ళ, శ్రీశ్రీరామకృష్ణసమర్థసద్గురుదేవులు ఎమ్మెస్సి, పిహెచ్.డి. గారి సాధనాత్మక వివరణ

ప్రథమ ముద్రణ : సర్వజిత్‌నామ సంవత్సర జేష్ఠపూర్ణిమ(గురుపూర్ణిమ) కానుకగా

మూల్యం : రూపాయిలు

ప్రతులకు : అపూర్వా పబ్లికేషన్స్, ఒంగోలు
గాయత్రిహిమగిరిపీఠము, ఒంగోలు

డి.టి.పి. మరియు ఎడిటింగ్ : శ్రీమతి లక్కరాజు. లక్ష్మీగోపాల్
(గాయత్రి హిమగిరి పీఠము)
ఫోన్ నం. 9908251841
శ్రీమతి లక్కరాజు. రాజ్యలక్ష్మి
ఫోన్ నం. 08592/284580

## కఠోపనిషత్తు

మీద గుంటూరులో **17.12.2005** నుండి **19.12.2005** వరకు

డా॥ మారెళ్ళ, శ్రీరామకృష్ణ గురుదేవులు

ఇచ్చిన ఉపన్యాసములకు పుస్తక రూపము

*సూచన :- అవసరాన్నిబట్టి అన్ని వల్లీల నుండి కొన్ని మంత్రములను సందర్భానుసారము వివరించారు.*

*శ్లోకములు ముందు వెనుకలు వచ్చాయి. పాఠకులు గమనించ ప్రార్థన*

## ప్రథమః అధ్యాయః - ప్రథమ వల్లీ

మం॥ 1 : ఓం ఉశన్త వై వాజశ్రవసః సర్వవేదసం దదౌ ।
తస్య హ నచికేతా నామ పుత్ర ఆస ॥

మం॥ 2 : తం హ కుమారం సన్తం దక్షినాసు ।
నీయమానాసు శ్రద్ధాఽఽవివేశ సోఽమన్యత ॥

మం॥ 3 : పీతోదకా జగ్ధతృణా దుగ్ధ దోహా నిరిన్ద్రియాః ।
అనన్దా నామ తే లోకాః తాన్ స గచ్ఛతి తా దదత్ ॥

మం॥ 4 : స హోవాచ పితరం తత కస్మై మాం దాస్యసీతి ।
ద్వితీయం తృతీయం తగ్ం హోవాచ మృత్యవే త్వా దదామీతి ॥

మం॥ 5 : బహూనామేమి ప్రథమో బహూనామేమి మధ్యమః ।
కిం స్విద్యమస్య కర్తవ్యం యన్మయాద్య కరిష్యతి ॥

మం॥ 6 : అనుపస్య యథాపూర్వే ప్రతిపశ్య తథాపరే ।
సస్యమివ మర్త్యః పచ్యతే సస్యమివా జాయతే పునః ॥

మం॥ 7 : వైశ్వానరః ప్రవిశత్యతిథిర్బ్రాహ్మణో గృహాన్ ।
తస్యైతాం శాన్తిం కుర్వన్తి హర వైవస్వతోదకమ్ ॥

మం॥ 8 : ఆశాప్రతీక్షే సఙ్గతం సూనృతాం చ ఇష్టాపూర్తే పుత్రపశూఞ్చ సర్వాన్ ।
ఏ త ద్వృఙ్క్తే పురుషస్యాల్పమేధసో యస్యానశ్న న్వసతి బ్రాహ్మణో గృహే ॥

మం॥ 9 : తిస్రో రాత్రీ ర్యదవాత్సీర్గృహే మేఽనశ్నన్ బ్రహ్మన్న తిథి ర్న మస్యః ।
నమస్తేఽస్తు బ్రహ్మన్ స్వస్తి మేఽస్తు తస్మాత్ప్రతి త్రీ న్వరా న్వృణీష్వ ॥

మం॥ 10 : శాన్త సఙ్కల్పః సుమనా యథాస్యాత్ వీతమన్యు ర్గౌతమో మాభి మృత్యో ।
త్వత్ప్రసృష్టం మాభివదే త్ప్రతీత ఏతత్త్రయాణాం ప్రథమం వరం వృణే ॥

మం॥ 11 : యథా పురస్తా ద్భవితా ప్రతీత ఔద్ధాలకి రారుణి ర్మత్ప్ర సృష్టః ।
సుఖం రాత్రీః శయితా వీతమన్యుః త్వాన్ద దృశివా న్మృత్యుముఖాత్ప్ర ముక్తమ్ ॥

మం॥ 12 : స్వర్గేలోకే న భయం కిఞ్చనాస్తి న తత్ర త్వం న జరయా బిభేతి ।
ఉభేతీర్త్వాశనాయా పిపాసే శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥

మం॥ 13 : స త్వమగ్నిం స్వర్గమధ్యేషి మృత్యో ప్రబ్రూహి తం శ్రద్ధధానాయ మహ్యమ్ ।
స్వర్గలోకా అమృతత్వం భజన్త ఏతద్ ద్వితీయేన వృణే వరేణ ॥

మం॥ 14 : ప్రతే బ్రవీమి తదుమే నిబోధ స్వర్గ్యమగ్నిం నచికేతః ప్రజానన్ ।
అనన్తలోకాప్తి మథో ప్రతిష్ఠాం విద్ధి త్వ మేతం నిహితం గుహాయామ్ ॥

మం॥ 15 : లోకాదిమగ్నిన్తముువాచ తస్మై యా ఇష్టకా యావతీర్వా యథా వా ।
స చాపి తత్ప్రత్యవద ద్యథోక్తం అథాస్య మృత్యుః పునరేవా హ తుష్టః ॥
మం॥ 16 : తమబ్రవీత్ప్రీయమాణో మహాత్మా వరం తవే హాద్య దదామి భూయః ।
తవైవ నామ్నా భవితాయ మగ్నిః సృఙ్కాం చేమా మనేక రూపాం గృహాణ ॥
మం॥ 17 : త్రిణాచికేత స్త్రి భిరేత్య సన్ధిం త్రికర్మకృత్తరతి జన్మ మృత్యూ ।
బ్రహ్మజజ్ఞం దేవ మీడ్యం విదిత్వా నిచాయ్యే మాం శాన్తి మత్యన్తమేతి ॥
మం॥18 : త్రిణాచికేత స్త్ర యమేత ద్విదిత్వా య ఏవం విద్వాన్ చినుతే నాచికేతమ్ ।
స మృత్యుపాశాన్పురతః ప్రణోద్య శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥
మం॥ 19 : ఏషతేఽగ్ని ర్నచికేతః స్వర్గ్యో యమవృణీథా ద్వితీయేన వరేణ ।
ఏతమగ్నిం తవైవ ప్రవక్ష్యన్తి జనాస స్తృతీయం వరం నచికేతో వృణీష్వ ॥
మం॥ 20 : యేయం ప్రేతే విచికిత్సా మనుష్యేఽస్తీత్యేకే నాయమస్తీతి చైకే ।
ఏ తద్విద్యా మను శిష్టస్త్వయాహం వరాణా మేష వరస్తృతీయః ॥
మం॥ 21 : దేవై రత్రాపి విచికిత్సి తం పురా నహి సుజ్ఞేయ మణు రేష ధర్మః ।
అన్యం వరం నచికేతో వృణీష్వ మామోపరోత్సీరతి మా సృజైనమ్ ॥
మం॥ 22 : దేవై రత్రాపి విచికిత్సి తం కిల త్వం చ మృత్యో యన్న సుజ్ఞేయ మాత్థ ।
వక్తా చాస్య త్వాదృగన్యో న లభ్యో నాన్యో వరస్తుల్య ఏతస్య కశ్చిత్ ॥
మం॥ 23 : శతాయుషః పుత్రపౌత్రా న్వృణీష్వ బహూన్ పశూన్హస్తి హిరణ్య మశ్వాన్ ।
భూమే ర్మహదాయతనం వృణీష్వ స్వయం చ జీవ శరదో యావదిచ్ఛసి ॥
మం॥ 24 : ఏ తత్తుల్యం యది మన్యసే వరం వృణీష్వ విత్తం చిరజీవికాం చ ।
మహా భూమౌ నచికేత స్త్వమేధి కామానాం త్వాం కామభాజం కరోమి ॥
మం॥ 25 : యేయే కామా దుర్లభా మర్త్యలోకే సర్వాన్ కామాన్ ఛన్దతః ప్రార్థయస్వ ।
ఇమా రామాః సరథాః సతూర్యా న హీ దృశా లమ్భనీయా మనుష్యైః ॥
ఆభిర్మత్ప్రత్తాభిః పరిచారయస్వ నచికేతో మరణం మానుప్రాక్షీః ॥
మం॥ 26 : శ్వోభావా మర్త్యస్య యదన్తకైత త్సర్వేన్ద్రియాణాం జరయన్తి తేజః ।
అపి సర్వం జీవిత మల్పమేవ తవైవ వాహాస్తవ నృత్యగీతే ॥
మం॥ 27 : న విత్తే న తర్పణీయో మనుష్యో లప్స్యామహే విత్తమద్రాక్ష్మ చేత్త్వా ।
జీవిష్యామో యావదీశిష్యసి త్వం వరస్తు మే వరణీయః స ఏవ ॥
మం॥ 28 : అజీర్యతా మమృతానా ముపేత్య జీర్యన్మర్త్యః క్వధఃస్థః ప్రజానన్ ।
అభిధ్యాయ న్వర్ణ రతి ప్రమోదా నతి దీర్ఘే జీవితే కో రమేత ॥
మం॥ 29 : యస్మిన్నిదం విచికిత్సన్తి మృత్యో యత్సామ్పరాయే మహతి బ్రూహినస్తత్ ।
యోఽయంవరో గూఢమను ప్రవిష్టో నాన్యం తస్మాన్నచికేతా వృణీతే ॥

## ప్రథమః అధ్యాయః - ద్వితీయ వల్లీః

మం॥ 1 : అన్యచ్ఛ్రేయోఽన్యదుతైవ ప్రేయస్తే ఉభే నానార్థే పురుషం సినీతః ।
తయోః శ్రేయః ఆదదానస్య సాధు భవతి హీయతేఽర్థాద్య ఉప్రేయో వృణీతే ॥

మం॥ 2 : శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్యమేత స్తౌ సమ్పరీత్య వివినక్తి ధీరః ।
శ్రేయోహి ధీరోఽభిప్రేయసో వృణీతే ప్రేయో మన్దో యోగక్షేమా ద్వృణీతే ॥

మం॥ 3 : సత్వం ప్రియాన్ప్రియ రూపాంశ్చ కామా నభిధ్యాయ న్నచికేతోఽత్యస్రాక్షీః ।
నైతాం సృఙ్కాం విత్తమయీ మవాప్తో యస్యాం మజ్జన్తి బహవో మనుష్యాః ॥

మం॥ 4 : దూరమేతే విపరీతే విషూచీ అవిద్యా యా చ విద్యేతి జ్ఞాతా ।
విద్యాభీప్సినం నచికేతసం మన్యే న త్వా కామా బహవోఽలోలుపన్త ॥

మం॥ 5 : అవిద్యాయామన్తరే వర్తమానాః స్వయం ధీరాః పణ్డితం మన్యమానాః ।
దన్ద్రవ్యమాణాః పరియన్తి మూఢా అన్ధనైవ నీయమానా యథాన్ధా ॥

మం॥ 6 : న సామ్పరాయః ప్రతిభాతి బాలం ప్రమాద్యన్తం విత్తమోహేన మూఢమ్ ।
అయం లోకోనాస్తి పర ఇతి మానీ పునః పునర్వశ మాపద్యతే మే ॥

మం॥ 7 : శ్రవణాయాపి బహుభిర్యో న లభ్యః శృణ్వన్తోఽపి బహవో యం న విద్యుః ।
ఆశ్చర్యో వక్తా కుశలోఽస్య లబ్ధాఽఽశ్చర్యో జ్ఞాతా కుశలాను శిష్టః ॥

మం॥ 8 : న నరేణావరేణ ప్రోక్త ఏష సు విజ్ఞేయో బహుధా చిన్త్యమానః ।
అనన్యప్రోక్తే గతిరత్ర నాస్తి అణీయా న్హ్య తర్క్య మణుప్రమాణాత్ ॥

మం॥ 9 : నైషా తర్కేణ మతిరాపనేయా ప్రోక్తాన్యేనైవ సుజ్ఞానాయ ప్రేష్ఠ ।
యాం త్వమాపః సత్యధృతిర్బతాసి త్వాదృఙ్నో భూయాన్నచికేతః ప్రష్టా ॥

మం॥ 10 : జానామ్యహం శేవధి రిత్యనిత్యం నహ్యధ్రువైః ప్రాప్యతే హి ధ్రువం తత్ ।
తతో మయా నాచికేత శ్చితోఽగ్ని రనిత్యైర్ద్రవ్యైః ప్రాప్తవానస్మి నిత్యమ్ ॥

మం॥ 11 : కామస్యాప్తిం జగతః ప్రతిష్ఠాం క్రతోరానన్త్యమభయస్య పారమ్ ।
స్తోమం మహదురుగాయం ప్రతిష్ఠాం దృష్ట్వా ధృత్యా ధీరో నచికేతోఽత్యస్రాక్షీః ॥

మం॥ 12 : తం దుర్దర్శం గూఢ మనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్ ।
అధ్యాత్మ యోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి ॥

మం॥ 13 : ఏతచ్ఛ్రుత్వా సమ్పరిగృహ్య మర్త్యః ప్రవృహ్య ధర్మ్యమణుమేత మాప్య ।
సమోదతే మోదనీయం హి లబ్ధ్వా వివృతం సద్మ నచికేతసం మన్యే ॥

మం॥ 14 : అన్యత్ర ధర్మాదన్యత్రా ధర్మా దన్యత్రాస్మా త్కృతాకృతాత్ ।
అన్యత్ర భూతాచ్చ భవ్యాచ్చ యత్తత్పశ్యసి తద్వద ॥

మం॥ 15 : సర్వే వేదా యత్పద మామనన్తి తపాంసి సర్వాణి చ యద్వదన్తి ।

యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తేపదం సఙ్గ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్ ॥

మం॥ 16 : ఏ తద్ధ్యే వాక్షరం బ్రహ్మ ఏ తద్ధ్యే వాక్షరం పరమ్ ।

ఏ తద్ధ్యే వాక్షరం జ్ఞాత్వా యో యదిచ్ఛతి తస్య తత్ ॥

మం॥ 17 : ఏత దాలమ్బనం శ్రేష్ఠ మేత దాలమ్బనం పరమ్ ।

ఏత దాలమ్బనం జ్ఞాత్వా బ్రహ్మలోకే మహీయతే ॥

మం॥ 18 : నజాయతే మ్రియతే వా విపశ్చి న్నాయం కుతశ్చిన్న బభూవ కుతశ్చిత్ ।

అజోనిత్యః శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే ॥

మం॥ 19 : హన్తా చేన్మన్యతే హన్తుం హతశ్చే న్మన్యతే హతమ్ ।

ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥

మం॥ 20 : అణోరణీయా న్మహతో మహీయా నాత్మాస్య జన్తోర్నిహితో గుహాయామ్ ।

తమక్రతుః పశ్యతి వీతశోకో ధాతుప్రసాదా న్మహిమాన మాత్మనః ॥

మం॥ 21 : ఆసీనో దూరం వ్రజతి శయానో యాతి సర్వతః ।

కస్తం మదామదం దేవం మదన్యో జ్ఞాతు మర్హతి ॥

మం॥ 22 : అశరీరం శరీరేష్వనవస్థేష్వ వస్థితమ్ ॥

మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి ॥

మం॥ 23 : నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన ।

యమేవైష వృణుతే తేన లభ్య స్తస్యైష ఆత్మా వివృణుతే తనూంస్వామ్ ॥

మం॥ 24 : నా విరతో దుశ్చరితాన్నాశాన్తో నా సమాహితః ।

నాశాన్తమానసో వాపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్ ॥

మం॥ 25 : యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవతః ఓదనః ।

మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర సః ॥

## ప్రథమః అధ్యాయః - తృతీయా వల్లీ

మం॥ 1 : ఋతం పిబన్తౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధే ।
ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యే చ త్రిణాచికేతాః ॥

మం॥ 2 : యః సేతురీజానానామక్షరం బ్రహ్మ యత్పరమ్ ।
అభయన్తి తితీర్షతాం పారం నాచికేతం శకేమహి ॥

మం॥ 3 : ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవతు ।
బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ ॥

మం॥ 4 : ఇన్ద్రియాణి హయానాహు ర్విషయాంస్తేషు గోచరాన్ ।
ఆత్మేన్ద్రియ మనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః ॥

మం॥ 5 : యస్త్వవిజ్ఞాన వాన్భవత్య యుక్తేన మనసా సదా ।
తస్యేన్ద్రియాణ్యవశ్యాని దుష్టాశ్వా ఇవ సారథేః ॥

మం॥ 6 : యస్తు విజ్ఞానబాన్భవతి యుక్తేన మనసా సదా ।
తస్యేన్ద్రియాణి వశ్యాని సదశ్వా ఇవ సారథేః ॥

మం॥ 7 : యస్త్వ విజ్ఞాన వాన్భవత్య మనస్కః సదాఽశుచిః ।
న స తత్పద మాప్నోతి సంసారం చాధిగచ్ఛతి ॥

మం॥ 8 : యస్తు విజ్ఞానవాన్ భవతి సమనస్కః సదా శుచిః ।
స తు తత్పదమాప్నోతి యస్మాద్ భూయో న జాయతే ॥

మం॥ 9 : విజ్ఞానసారథిర్యస్తు మనఃప్రగ్రహవాన్ నరః ।
సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ॥

మం॥ 10: ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః ।
మనసస్తు పరా బుద్ధిర్బుద్ధేరాత్మా మహాన్ పరః ॥

మం॥ 11 : మహతః పరమవ్యక్తమవ్యక్తాత్ పురుషః పరః ।
పురుషాన్నపరం కిఞ్చిత్ సా కాష్ఠా సా పరాగతిః ॥

మం॥ 12 : ఏషసర్వేషు భూతేషు గూఢోఽఽత్మా న ప్రకాశతే ।
దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః ॥

మం॥ 13 : యచ్ఛేద్ వాఙ్ మనసీ ప్రాజ్ఞస్తద్యచ్ఛేద్ జ్ఞాన ఆత్మని ।
జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్ తద్యచ్ఛేచ్ఛాన్త ఆత్మని ॥

మం॥ 14 : ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరాన్ నిబోధతః ।
క్షురస్యధారా నిశితా దురత్యయా దుర్గం పథస్తత్ కవయో వదన్తి ॥

మం॥ 15 : అశబ్ద మస్పర్శ మరూపమవ్యయం తథారసం నిత్యమగన్ధ వచ్చయత్ ।

అనాద్యనన్తం మహతః పరంధ్రువం నిచాయ్య తన్మృత్యు ముఖాత్ ప్రముచ్యతే ॥

మం॥ 16 : నాచికేత ముపాఖ్యానం మృత్యుప్రోక్తం సనాతనమ్ ।

ఉక్త్వా శ్రుత్వా చ మేధావీ బ్రహ్మలోకే మహీయతే ॥

మం॥ 17 : య ఇమం పరమం గుహ్యం శ్రావయేత్ బ్రహ్మ సంసది ।

ప్రయతః శ్రాద్ధకాలే వా తదానన్త్యాయ కల్పతే ॥

## ద్వితీయః అధ్యాయః - ప్రథమా వల్లీ

మం॥ 1 : పరాఞ్చి ఖాని వ్యతృణ త్స్వయమ్భూ స్తస్మా త్పరా ఙ్పశ్యతి నాన్తరాత్మన్ ।
కశ్చిద్ధీరః ప్రత్యగాత్మాన మైక్ష దావృత్త చక్షు రమృతత్వ మిచ్ఛన్ ॥

మం॥ 2 : పరాచః కామాననుయన్తి బాలా స్తే మృత్యోర్యన్తి వితతస్య పాశమ్ ।
అథ ధీరా అమృతత్వం విదిత్వా ధ్రువ మధ్రువేష్విహ న ప్రార్థయన్తే ॥

మం॥ 3: యేన రూపం రసం గన్ధం శబ్దాన్స్పర్శాంశ్చ మైథునాన్ ।
ఏతేనైవ విజానాతి కిమత్ర పరిశిష్యతే ఏతద్వై తత్ ॥

మం॥ 4: స్వప్నాన్తం జాగరితాన్తం చో భౌ యేనానుపశ్యతి ।
మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి ॥

మం॥ 5 : య ఇమం మధ్వదం వేద ఆత్మానం జీవమన్తికాత్ ।
ఈశానం భూత భవ్యస్య న తతో విజుగుప్సతే ఏతద్వై తత్ ॥

మం॥ 6 : యః పూర్వం తపసో జాత మద్భ్యః పూర్వ మజాయత ।
గుహాం ప్రవిశ్య తిష్ఠన్తం యోభూతేభిర్వ్యపశ్యత ఏతద్వై తత్ ॥

మం॥ 7 : యా ప్రాణేన సమ్భవత్యదితిర్దేవతా మయీ ।
గుహాం ప్రవిశ్య తిష్ఠన్తీం యా భూతే భిర్వ్యజాయత ఏతద్వై తత్ ॥

మం॥ 8 : అరణ్యోర్నిహితో జాతవేదా గర్భ ఇవ సుభృతో గర్భిణీభిః ।
దివే దివ ఈడ్యో జాగృవద్భిర్హ విష్మద్భిర్మనుష్యేభిరగ్నిః ఏతద్వై తత్ ॥

మం॥ 9 : యతశ్చోదేతి సూర్యోఽస్తం యత్రచ గచ్ఛతి ।
తం దేవాః సర్వేఽర్పితాస్తమ నాత్యేతి కశ్చన ఏతద్వై తత్ ॥

మం॥ 10 : యదేవేహ తదముత్ర యదముత్ర తదన్విహ ।
మృత్యోః సః మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి ॥

మం॥ 11 : మనసైవేదమాప్తవ్యం నేహ నానాస్తి కిఞ్చన ।
మృత్యోః స మృత్యుం గచ్ఛతి య ఇహ నానేవ పశ్యతి ॥

మం॥ 12 : అఙ్గుష్ఠమాత్రః పురుషోమధ్య ఆత్మని తిష్ఠతి ।
ఈశానో భూత భవ్యస్య న తతో విజుగుప్సతే ఏతద్వై తత్ ॥

మం॥ 13 : అఙ్గుష్ఠమాత్రః పురుషో జ్యోతిరివాధూమకః ।
ఈశానో భూతభవ్యస్య న ఏవాద్య స ఉ శ్వః ఏతద్వై తత్ ॥

మం॥ 14 : యథోదకం దుర్గేవృష్టం పర్వతేషు విధావతి ।
ఏవం ధర్మాన్ పృథక్ పశ్యన్ తానేవాను విధావతి ॥

మం॥ 15 : యథోదకం శుద్ధే శుద్ధమాసిక్తం తాదృగేవ భవతి ।
[illegible] ॥

## ద్వితీయః అధ్యాయః - ద్వితీయా వల్లీ

మం॥ 1 : పుర మేకాదశ ద్వారమజస్యావక్ర చేతసః ।
అనుష్ఠాయ న శోచతి విముక్తశ్చ విముచ్యతే ఏతద్వై తత్ ॥

మం॥ 2 : హంసః శుచిషద్వసురన్తరిక్ష సద్ధోతా వేదిష దతిథిర్దు రోణసత్ ।
నృషద్వ రసదృ తసద్వ్యోమ సదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ ॥

మం॥ 3 : ఊర్ధ్వం ప్రాణమున్న యత్యపానం ప్రత్యగస్యతి ।
మధ్యే వామన మాసీనం విశ్వేదేవా ఉపాసతే ॥

మం॥ 4 : అస్య విస్రం సమానస్య శరీరస్థస్య దేహినః ।
దేహా ద్విముచ్యమానస్య కిమత్ర పరిశిష్యతే ఏతద్వై తత్ ॥

మం॥ 5 : న ప్రాణేన నాపానేన మర్త్యో జీవతి కశ్చన ।
ఇతరేణతు జీవన్తి యస్మిన్నేతా వుపాశ్రితౌ ॥

మం॥ 6 : హన్త త ఇదం ప్రవక్ష్యామి గుహ్యం బ్రహ్మ సనాతనమ్ ।
యథా చ మరణం ప్రాప్య ఆత్మా భవతి గౌతమ ॥

మం॥ 7 : యోనిమన్యే ప్రపద్యన్తే శరీరత్వాయ దేహినః ।
స్థాణుమన్యేఽను సంయన్తి యథాకర్మ యథాశ్రుతమ్ ॥

మం॥ 8 : య ఏష సుప్తేషు, జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః । తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృత ముచ్యతే ।
తస్మింల్లోకాః శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన, ఏతద్వై తత్ ॥

మం॥ 9 : అగ్ని ర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ ।
ఏకస్తథా సర్వ భూతాన్తరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ ॥

మం॥ 10 : వాయుర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ ।
ఏకస్తథా సర్వ భూతాన్తరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ ॥

మం॥ 11 : సూర్యో యథా సర్వలోకస్య చక్షు ర్న లిప్యతే చాక్షుషైర్బాహ్య దోషైః ।
ఏకస్తథా సర్వభూతాన్తరాత్మా న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః ॥

మం॥ 12 : ఏకోవశీ సర్వభూతాన్తరాత్మా ఏకం రూపం బహుధా యః కరోతి ।
తమ్మాస్థం యేఽను పశ్యన్తి ధీరా స్తేషాం సుఖం శాశ్వతం నేతరేషామ్ ॥

మం॥ 13 : నిత్యోఽనిత్యానాం చేతనశ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్ ।
తమాత్మస్థం యోఽనుపశ్యన్తి ధీరా స్తేషాం శాన్తిః శాశ్వతీ నేతరేషామ్ ॥

మం॥ 14 : తదేతదితి మన్యన్తేఽనిర్దేశ్యం పరమం సుఖమ్ ।
కథం ను తద్విజానీయాం కిము భాతి విభాతి వా ॥

మం॥ 15 : న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం నేమా విద్యుతో భాన్తి కుతోఽయమగ్నిః ।

## ద్వితీయః అధ్యాయః - తృతీయా వల్లీ

మం॥ 1 : ఊర్ధ్వమూలోఽవాక్శాఖ ఏషోఽశ్వత్థః సనాతనః ।
తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృత ముచ్యతే ।
తస్మింల్లోకాః శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన ఏతద్వై తత్ ॥

మం॥ 2 : యదిదం కిఞ్చ జగత్సర్వం ప్రాణ ఏజతి నిఃసృతమ్ ।
మహద్భయం వజ్రముద్యతం య ఏతద్విదురమృతాస్తే భవన్తి ॥

మం॥ 3 : భయాదస్యాగ్ని స్తపతి భయాత్తపతి సూర్యః ।
భయాదిన్ద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతి పఞ్చమః ॥

మం॥ 4 : ఇహ చేదశకద్ బోద్ధుం ప్రాక్ శరీరస్య విస్రసః ।
తతః సర్గేషు లోకేషు శరీరత్వాయ కల్పతే ॥

మం॥ 5 : యథాదర్శే తథాత్మని తథా స్వప్నే తథా పితృలోకే ।
యథాప్సు పరీవ దదృశే తథా గన్ధర్వలోకే ఛాయాతపయోరివ బ్రహ్మలోకే ॥

మం॥ 6 : ఇన్ద్రియాణాం పృథగ్భావముదయాస్తమయౌ చ యత్ ।
పృథగుత్పద్యమానానాం మత్వా ధీరో న శోచతి ॥

మం॥ 7 : ఇన్ద్రియేభ్యః పరం మనో మనసః సత్త్వముత్తమమ్ ।
సత్త్వాదధి మహానాత్మా మహతోఽవ్యక్తముత్తమమ్ ॥

మం॥ 8 : అవ్యక్తాత్తు పరః పురుషః వ్యాపకోఽలిఙ్గ ఏవ చ ।
యం జ్ఞాత్వా ముచ్యతే జన్తురమృతత్వం చ గచ్ఛతి ॥

మం॥ 9 : న సందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చనైనమ్ ।
హృదా మనీషా మనసాభిక్లుప్తో య ఏ తద్విదు రమృతాస్తే భవన్తి ॥

మం॥ 10 : యదా పఞ్చావ తిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ ।
బుద్ధిశ్చ న విచేష్టతి తామాహుః పరమాం గతిమ్ ॥

మం॥ 11 : తాం యోగ మితి మన్యన్తే స్థిరా మిన్ద్రియ ధారణామ్ ।
అప్రమత్త స్తదా భవతి యోగోహి ప్రభవాప్యయౌ ॥

మం॥ 12 : నైవ వాచా న మనసా ప్రాప్తుం శక్యో న చక్షుషా ।
అస్తీతి బ్రువతోఽన్యత్ర కథం తదుపలభ్యతే ॥

మం॥ 13 : అస్తీత్యేవో పలబ్ధవ్యస్తత్త్వభావనే చోభయోః ।
అస్తీత్యేవోపలబ్ధస్య తత్త్వభావః ప్రసీదతి ॥

మం॥ 14 : యదా సర్వే ప్రముచ్యన్తే కామాయేఽస్య హృది శ్రితాః ।

అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే ॥

మం॥ 15 : యదా సర్వే ప్రభిద్యన్తే హృదయస్యేహ గ్రన్థయః ।

అథమర్త్యోఽమృతో భవత్యేతావద్ధ్యనుశాసనమ్ ॥

మం॥ 16 : శతం చైకా చ హృదయస్య నాడ్య స్తాసాం మూర్ధాన మభినిః సృతైకా ।

తయోర్ధ్వ మాయ న్న మృతత్వ మేతి విష్వఙ్గనా ఉత్క్రమణే భవన్తి ॥

మం॥ 17 : అఙ్గుష్ఠమాత్రః పురుషోఽన్తరాత్మా సదా జనానాం హృదయే సన్నివిష్టః ।

త్వం స్వాచ్ఛరీరా త్ప్రవృహేన్ముంజాది వేషీకాం ధైర్యేణ

తం విద్యాత్ శుక్ర మమృతం తం విద్యాత్ శుక్రమమృత మితి ॥

మం॥ 18 : మృత్యుప్రోక్తాం నచికేతోఽథలబ్ధ్వా విద్యామేతాం యోగవిధిం చ కృత్స్నమ్ ।

బ్రహ్మ ప్రాప్తో విరజోఽభూద్వి మృత్యు రన్యోఽప్యేవం యో విదధ్యాత్మ మేవ ॥

# కఠోపనిషత్తు

## ప్రార్థన

యస్మిన్ సర్వం యతః సర్వం యః సర్వం సర్వద్రుక్తథా ।
సర్వభావ పదాతీతం స్వాత్మానం తం స్మరామ్యహమ్ ॥

# శాన్తి పాఠః

ఓం సహనావవతు ।

సహనౌభునక్తు ।

సహవీర్యంకరవావహై ।

తేజస్వినావధీతమస్తు ।

మావిద్విషావహై

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥

అర్థము : ఓం= ఓ పరమాత్మ!, నౌ=మా ఇద్దరిని(గురుశిష్యులను), సహ=కూడ, అవతు=రక్షింపుము.

నౌ=మా ఇద్దరిని, సహ=కూడ, భునక్తు=పాలింపుము.

సహ= కూడ(కలిసియే), వీర్యం=శక్తిని, కరవావహై=పొందుదుము.

నౌ=మా ఇద్దరియొక్క, అధీతం=చదివిన విద్య, తేజస్వి=ప్రకాశవంతము, *అస్తు=అగుగాక.*

*మా, విద్విషావహై=ద్వేషించుకొనము.*

*ఓం=ఓ పరమాత్మ! శాంతిః=మాకు శాంతిని ప్రసాదింపుము. శాంతిః=మా సమాజమునకు శాంతిని ప్రసాదింపుము. శాంతిః =లోకమునకు శాంతిని ప్రసాదింపుము. (ఆధ్యాత్మిక ఆధిదైవిక ఆధిభౌతిక రూప త్రివిధ తాపశాంతి కలుగుగాక!)*

భావము : ఓ సర్వరక్షక! మా గురుశిష్యులను రక్షింపుము. మమ్ములను పరిపాలింపుము. మేము ఉభయులము విద్యా సంబంధమగు సామర్థ్యమును పొందుదుముగాక!మా ఉభయుల అధ్యయనము శక్తివంతమగుగాక! మేము ద్వేషింపము (మాలో మేము ద్వేషించుకొనము. ఇతరులను ద్వేషింపము). మూడు విధములగు దుఃఖము శాంతించుగాక!!!

# కథ

*కఠోపనిషత్తులో వాజశ్రవసుడు అనే ఋషి విశ్వజిద్యాగము చేసి తన సర్వస్వమును దానము చేసే ప్రయత్నములో భాగముగా బ్రాహ్మణులకు, ఋత్విక్కులకు దక్షిణారూపముగా ధనమును దానము చేస్తున్నాడు. గోదానము కూడ చేస్తున్నాడు.*

*అతని కుమారుడు నచికేతుడు. తండ్రి వద్దనే విద్యాభ్యాసము చేస్తున్నాడు. అతడు తండ్రి చేస్తున్న యాగమును చూశాడు. తండ్రి ఒట్టిపోయిన గోవులను దానము చేస్తుండగా అతనికి తండ్రి చేస్తున్న పని సబబుగా అనిపించలేదు. నచికేతునిలో తండ్రి చేసే యాగమువట్ల, దానమువట్ల శ్రద్ధ ఆవహించినది. దానితో బాలుడగు నచికేతుడు - తండ్రి చేస్తున్న గోదానము ఆతనికి వున్నత లోకములను యివ్వకపోగా అథో లోకములను ప్రసాదించును. కనుక తండ్రి యెందుకు అలాంటి ఒట్టిపోయి, పనికిరాని గోవులను దానము చేస్తున్నాడు? దానివలన అతనికి పాపము, తద్వారా నరకము ప్రాప్తించునుగదా!! అన్న ఆలోచనలో పడతాడు.*

*వెంటనే నచికేతుడు తండ్రి వద్దకు వెళ్ళి 'నన్నెవరికి దాన మిస్తావు?' అని మూడుసార్లు అడుగుతాడు. తండ్రికి కోపము వచ్చి 'నిన్ను యమునకు దానమిస్తాను' అని అన్నాడు. నచికేతుడు తండ్రి ఆజ్ఞను శిరసావహించి, వెనువెంటనే యమపురికి వెళ్ళెను.*

*యముడు యమపురిలో లేడు. అందుచేత నచికేతుడు యమపురిలోనే మూడు రోజులు నిరాహారముగా వుండి యమునికొఱకు యెదురుచూస్తాడు. తర్వాత యమధర్మరాజు వచ్చి విషయము తెల్సుకుని తన యింట అతిథిరూపములో వుండి, అదికూడ నిరాహారముగా వుండి తనకోసము యెదురుచూసిన నచికేతుని అర్ఘ్యపాద్యాదులచే పూజించి, అతనిని వున్నతాసనమున ఆసీనుని చేసెను.*

*తర్వాత నచికేతునితో సమవర్తియైన యముడు నా యింట అతిథిగా మూడురోజులపాటు వుపవాసముండి నాకోసము యెదురుచూశావు. అతిథిని ఆదరించుటలో ఆలశ్యము జరిగినది. నిన్ను తృప్తి పఱచుట నా కర్తవ్యము. కనుక నీవు మూడు వరములు కోరుకొనుము. నేను వాటిని నెరవేర్చెదను అని అన్నాడు.*

*అప్పుడు బాలుడైన నచికేతుడు మొదటి రెండు వరములను యీవిధముగ కోరెను.*

***1. నా తండ్రి శాంతమనస్కుడగుగాక! నాపట్ల కోపము లేనివాడగుగాక! నేను తిరిగి యింటికి వెళ్ళినప్పుడు నా తండ్రి నన్ను గుర్తించుగాక! నాతో ప్రేమతో మాట్లాడుగాక!***

***2. స్వర్గసాధకమగు అగ్నివిజ్ఞానమును తెలుపుము. స్వర్గలోకవాసులు అమరత్వమును యేవిధముగా పొందుదురో తెలుపుము!***

*మృత్యుదేవుడు నచికేతునకు పై రెండు వరములను అనుగ్రహించెను. అతనికి యజ్ఞవిద్య లేక అగ్నివిజ్ఞానమునుగురించి చెప్పెను. నచికేతుడు దానిని శ్రద్ధతో విని, తిరిగి యమునకు ఆ విద్యను తు.చ. తప్పకుండా చెప్పెను. దానితో యముడు శిష్యుడైన నచికేతుని యోగ్యతకు సంతసించి అతనికి 'నేను స్వర్గసాధకమగు అగ్నివిద్యను నీకు నేర్పితిని. ఆ అగ్ని యికనుండి నీ పేరున నాచికేతాగ్నిగా పిలువబడుతుంది' అని అనుగ్రహించెను. అంతేకాక అతనికి చిత్రవర్ణముగల ఒక మాలనుకూడ ప్రసాదించెను.*

౩. మూడవ వరముగా 'మృత్యుదేవ! నాకు ఆత్మతత్త్వమును బోధింపుము' అని అడిగెను.

అప్పుడు ధర్మదేవతయైన యముడు శిష్యుడైన నచికేతునికి ఆత్మవిద్యను పొందే అర్హత వున్నదా? లేదా? అని అనేక ప్రలోభములు పెట్టి ఆతని యోగ్యతను పరీక్షించెను. యముడు యెన్ని ఆశలు చూపినను, యెన్ని ప్రలోభములు పెట్టినను నచికేతుడు ఆత్మవిద్యను పొందాలన్న తన తీవ్రమైన యిఛ్ఛనుమాత్రమే వెల్లడించాడుగాని, యముడు యిస్తానన్న యితరములను దేనిని స్వీకరించలేదు. దానితో సంతుష్టుడైన యముడు శ్రద్ధాళువైన నచికేతునకు పరతత్త్వమునుగూర్చి విపులముగా వివరించెను. దానితో బాలుడైన నచికేతుడు బ్రహ్మమునుగూర్చి తెలిసికొని అమరత్వమును పొందెను.

# భారతీయులు - అమరత్వము

విశ్వమంతటిలో భారతీయులకి ఒక ప్రత్యేక వున్నత స్థానమున్నది. అదేమిటంటే భారతీయులు భౌతికజగత్తుకన్నా, అంతర్జగత్తుకు యెక్కువ ప్రాముఖ్య మచ్చి, దానిలోని అనేక రహస్యములను శోధించారు. ఆ శోధనా ఫలితములను ప్రపంచమునకు యెప్పటికప్పుడు అందిస్తూ వచ్చారు. ఆ శోధనయొక్క పరాకాష్ఠగా వారు అమరత్వమును సాధించారు. మృత్యువును అధిగమించారు.

అలా సాధించారు అన్న దానికి వుదాహరణ హిమాలయములో అనేక వేల సంవత్సరములబట్టీ వుంటున్న యోగులు, సిద్ధపురుషులు, గురువులు. వీరందఱు ఆధ్యాత్మికజగత్తులోని మర్మములను ఛేదించి, ప్రపంచమునకు ఆ రహస్యములను అనేక రూపములలో అందిస్తున్నప్పటికి; ఆ సాధనలలోని రారాజు సాధనైన అమరత్వసాధనగురించి ప్రత్యేకముగా చెప్పారు. అదే కఠోపనిషత్తు. ఆ కఠోపనిషత్తు ద్వారా వీరు అమరత్వమును యెలా సాధించాలి? అనేది చెప్పారు. కఠోపనిషత్తును చదివిన ప్రతివారు అమరత్వమును పొందవచ్చు. పొందాలనేదే హిమాలయములోని గురుసత్తా, యోగుల, సిద్ధపురుషుల కోరిక. కనుక ఆ కఠోపనిషత్తు ద్వారా మీకు అర్థ మవ్వవల్సిన దేమిటంటే భారతీయులు అమరత్వవిద్యను నేర్చుకుని వున్నారు అని. వారు దాన్ని నేర్చుకోవడమేకాదు, కొందరు దాన్ని పొందారుకూడ. అమరత్వమును పొందిన మేము, చనిపోము అని తెల్పిన వ్యక్తులు భారతీయులు. ఆ అమరత్వవిద్యను కఠోపనిషత్తు మనకు పరిపూర్ణముగ తెలుపుతుంది.

ఈ ఉపనిషత్తులో పంచాగ్నివిద్య ద్వారా అమరత్వమును యెలా పొందవచ్చో చెప్పబడి వున్నది.

భారతభూమిలో కుండలినిసాధనయొక్క పరాకాష్ఠ అవధూతవిద్య. అది భాగవతములోని ఏకాదశ స్కంధములో చెప్పబడి వున్నది. ఈ కుండలినివిద్యద్వారా లేక కఠోపనిషత్తులో చెప్పబడిన నచికేతునియొక్క పంచాగ్నివిద్య అనే సాధనా విధానమును వుపయోగించుకుని మీరు అమరత్వము వైపు వెళ్లాలి. ఈ ఉపనిషత్తు నేర్చుకుంటే మీకు అమరత్వము రావాలి. అమరత్వమునుగురించే భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఈవిధముగ చెప్పాడు.

అజోపిసన్నవ్యయాత్మాభూతానామీశ్వరోఽపి సన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సమ్భవామ్యాత్మమాయయా ॥ (గీత అ॥4, శ్లో॥6)

తాత్పర్యము :- నేను జన్మ లేనివాడను. నాశములేని వాడనైయుండియూ, సకల ప్రాణులకు ప్రభువునైయుండియూ, నా ప్రకృతిని అధీనము చేసికొని నా యోగమాయ ద్వారా ప్రకటితమగుచు నుందును.

84 సంవత్సరముల వయస్సుగల అర్జునునితో 125 సంవత్సరముల వయస్సుగల శ్రీకృష్ణుడు మహాభారతయుద్ధ సమయములో అన్న మాట లివి. 5 వేల సంవత్సరముల క్రిందట అర్జునుడికి శ్రీకృష్ణుడు చెప్పిన మాటలు యీనాడు మనము యెందుకు చదువుకోవడము? ఎందుకంటే మనకుకూడ ఆ మాటలు యినాడు అదేవిధముగ వుపయోగపడతాయి కనుక చదువుకుంటున్నాము, దాన్నిగురించి చెప్పుకుంటున్నాము.

## కఠోపనిషత్తు - అమరత్వవిద్య

కఠోపనిషత్తు అమరత్వము అనే విషయమే చెబుతుంది. దీనిలో చెప్పిన సాధనలు చేస్తే మీరు కూడ శ్రీకృష్ణుడు చెప్పినట్లు గానే 'నేను అమరుడిని' అని చెప్పవచ్చు. చెబుతారుకూడ. అది చెప్పగలిగినప్పుడే ఈ కఠోపనిషత్తు మీకు అర్థమైనట్లు. అంతకంటే తక్కువస్థాయిలో మీరు దీనిలోని సాధనలు చేసినా వుపయోగము లేదు, ఫలించవు. యోగవిద్య మీకు అంతుబట్టదు. ఈనాడు యీ యోగవిద్య దాదాపు నాశనమైపోయినట్లే. ఎందుకంటే దీన్ని అభ్యసించేవారు యీనాడు అఋదుగా వున్నారు. ఈ యోగవిద్య ఆదికాలములో చెప్పబడినది. [illegible]

## యోగవిద్యా ప్రదాత సూర్యుడు

అనాదిగ అభ్యసింపబడిన ఈ యోగవిద్య 5వేల సంవత్సరముల క్రిందటే నాశనమైపోయింది. ఈ మాట స్వయముగ శ్రీకృష్ణుడే పార్థునితో అన్నాడు. ఈనాడు మఱి మనము సాధన చేసే యోగము పేరేమిటో దేవుడికి తెలియాలి. యోగవిద్య సూర్యునికి చెప్పబడింది కనుక భౌతికముగ అది లుప్తమైనట్లు కనిపించిన అసలైన యోగము మనకు సూర్యునినుండే వస్తుంది.

శ్రీకృష్ణుడు నేను ఈ యోగవిద్యను సూర్యభగవానునునికి ఉపదేశించితిని అని అన్నప్పుడు అర్జునుడికి ఇదెలా సంభవము? మనిద్దరము యీ యుగములో ఇంచుమించు సమవయస్కులుగా పుట్టాముగదా! మఱి నువ్వు, నేను ఈ యోగవిద్యను సూర్యుడికి నేర్పాను అంటే నేనెలా నమ్మేది? ఇదెలా సాధ్యము? అని అర్జునుడు జగద్గురువుని అడుగుతాడు. మనమిద్దరము కల్సి అనేక జన్మలెత్తాము అని అన్నప్పుడు అర్జునుడికి చిన్న అనుమానము వచ్చింది. దానికి ప్రతిగా శ్రీకృష్ణుడు యిచ్చిన జవాబుని మీరు జాగ్రత్తగ గుర్తుంచుకొండి.

**బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున । తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప ॥ (గీత అ॥4, శ్లో॥ 5)**

తాత్పర్యము :- శ్రీభగవానుడిట్లనెను. శత్రువుల తపింపజేయు అర్జునా! ఇంతకు పూర్వము నీకు, నాకు యెన్నో జన్మలు గడిచిపోయినవి. వానినన్నింటిని నీవెరుగవు. అయితే నాకు అవన్నియు తెలియును.

శ్రీకృష్ణుడికి తన అనేక జన్మలగురించి తెల్సు. అర్జునుడికి తన జన్మపరంపరగురించి తెలియదు. శ్రీకృష్ణుడికి, అర్జునుడికి వున్న తేడా ఇంతే. ఆ జన్మపరంపరలగురించి కఠోపనిషత్తు సాధన చేస్తే మీరు చెప్పగలగాలి.

**కఠోపనిషత్తులోని ఈ సాధనల వలన మీరుకూడ అనేక జన్మల రహస్యములను చెప్పగలుగుతారు. భూత భవిష్య వర్తమాన జన్మపరంపర తెలుస్తుంది.**

ఈ ఉపనిషత్తులోని సాధన మిమ్మల్ని చాల సులభముగ ఆ స్థితికి చేరుస్తుంది. ఆ స్థితికి చేరడానికి భాగవతము బాగా వుపయోగపడుతుంది. భాగవతములో చెప్పబడిన అనేక విషయములలో ముఖ్యమైనది "నువ్వుగనుక ఒక సద్గురువుని ఆశ్రయిస్తే మృత్యువుని దాటిపోతావు. అంటే భాగవతవిద్య నేర్చుకుంటే అమరత్వము వస్తుంది" అని. భాగవతములో ఈ విషయము చెప్పబడి వున్నది అని చాల తక్కువమంది చెబుతున్నారు.

యమాచార్యుడు యే విద్య నైతే నచికేతునకు చెప్పి, అతడికి అమరత్వమును ప్రసాదించాడో; ఆ యమాచార్యుడు భాగవతవిద్యను నేర్చుకున్న గురువు అని కఠోపనిషత్తులో చెప్పబడి వున్నది. అందుచేత యముడు భాగవత విద్య పరిపూర్ణముగ తెలిసున్న చేతనత్వము అని మనకు అర్థమౌతోంది.

### ' ఆయుః కర్మచ విత్తంచ విద్యా నిధన మేవ చ '

శంకరాచార్యులు ఒక మాట చెబుతాడు. అదేమి టంటే – ఆయుః కర్మచ విత్తంచ విద్యా నిధన మేవ చ.

ఈ ఐదు తల్లి గర్భములో వున్నప్పుడే నిర్ణయించబడతాయి. ఇది భారతీయ ఆధ్యాత్మికతయొక్క పరాకాష్ఠ. ఇది మీ బుఱ్ఱలో వుండాలి. ఉదాహరణకు మీరు చేసే సత్సంగాలన్నీకూడ తల్లి గర్భములో వున్నప్పుడే నిర్ణయించబడ్డాయి. సత్సంగములో చెప్పినవి విన్నాక మీరు వాటిలోని మంచిని ఆచరిస్తారా? లేదా? అన్నది తల్లి గర్భములో నిర్ణయింపబడలేదు. ఎలా ఆచరిస్తారు? అన్న వీలు మాత్రమే మీకు వున్నది. మహాభారత యుద్ధములో పాలుపంచుకోవాలనేది అర్జునుడికి తల్లి గర్భములో వుండగానే నిర్ణయించబడింది. అయితే యుద్ధము చేస్తాడా? చెయ్యడా? అన్నది మాత్రము నిర్ణయించబడలేదు. మీకు స్వాతంత్ర్యము వున్నది. అయితే చేస్తారా? చెయ్యరా? అన్న స్వేచ్ఛ మాత్రమే మీకున్నదితప్ప అంతకుమించి యింకేమీ లేదు.

### ప్రథమః అధ్యాయః - ప్రథమ వల్లీః

**మంత్రము 1 :** ఓం ఉశన్హ వై వాజశ్రవసః సర్వవేదసం దదౌ ।

తస్య హ నచికేతా నామ పుత్ర ఆస ॥

భావము :- వాజశ్రవసుడు అను ముని విశ్వజిత్ అను పేరుగల యాగమును చేసెను. యాగఫలమును పొందకోరి తన ధనము నంతటిని దానము చేసెను. ఆ మునికి నచికేతుడను పుత్రుడు కలడు.

## కఠోపనిషత్తు యెటువంటివారికి వుపయోగపడుతుంది?

కఠోపనిషత్తు యెటువంటి వారికి వుపయోగపడుతుంది? అని చెప్పే మొదటి మంత్రము యిది. ఈ ఉపనిషత్తు సంపూర్ణ ఆస్తిని దానము చేసిన వ్యక్తికి వుపయోగపడుతుంది. 'నేను' అందరియందు దర్శించుటకోసమై మనము 'నాది' అనబడేదాన్ని దేన్నయినాసరే యితరులకు సమర్పణ బుద్ధితో యియ్యవల్సి వుంటుంది. ఇది బ్రహ్మవిద్యోపాసనకనుక, ఇతడు మొదటి ఉపాసనగా, తనకున్నటువంటి సమస్తము ఈ వాజశ్రవసుడు అనే వ్యక్తి అందరికి యిచ్చేస్తున్నాడు.

వాజశ్రవసుడు అనే ముని విశ్వజిద్యాగము చేసి తన సమస్తమును దానము చేస్తున్నాడు. ఇక్కడ వాజశ్రవసుడు అనగ యేమిటో తెల్సికొందాము. వాజి-అనగ గుఱ్ఱము, శ్రవస్-అనగ చెవులు అని అర్థము. కనుక వాజశ్రవసుడు అనగ గుఱ్ఱపుచెవులు గలవాడు అని. ఈ ఋషి గుఱ్ఱపు చెవులు గలవాడు. గుఱ్ఱము సామర్థ్యమునకు, శక్తికి ప్రతీక. అంతేగాక దాని శరీర మంతటా అవి రెండు సమానముగా పనిచేస్తూ వుంటాయి. అంటే శరీరములో ప్రతి అంగమునందు ప్రజ్ఞ మేల్కొంచియే వుంటుంది. అంతేగాక వేదపరముగ శరీరములో గుఱ్ఱము ప్రాణమయకోశమునకు సంకేతము.

తర్వాత దశావతారములలో కలియుగములోని కల్కి అవతారము గుఱ్ఱము నధిరోహించి, చేతిలో కత్తిని ధరించి అధర్మపరులను, వేదమతమునకు (హిందూమతమునకు, భారతీయసాంప్రదాయమునకు) వ్యతిరేకులైన వారిని నశింపజేసి ధర్మమును స్థాపింపజేయడానికి వస్తుంది అని ప్రాచీన పుస్తకములలో చెప్పబడివున్నది.

వేదము శ్రుతివిద్య. చెవులు శబ్దమును గ్రహిస్తాయి. వేదవిద్య నేర్చుకునేందుకు అర్హత కలవాడు యెవరయ్యా అంటే గుఱ్ఱపు చెవులున్నవాడు. అందుచేత వాజశ్రవసుడు అనగ వేదమును శబ్దముద్వార గ్రహించే అర్హత కలవాడు అని. కేవలము విన్నా సరిపోదు, దానిలో చెప్పబడినదాన్ని ఆచరించాలి. అసలు ఆ వినడ మెలా? దాన్ని ఎలా సాధన చేయాలి? అన్న దానికి భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ

ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్మామనుస్మరన్ ।
యః ప్రయాతి త్యజన్దేహం యాతి పరమాం గతిమ్ ॥ (గీత అ॥8, శ్లో॥ 13)

తాత్పర్యము :- సర్వేంద్రియ ద్వారములను నిగ్రహించి, మనస్సును హృద్దేశమున స్థిరముగావించి, వశమైన ఆ మనస్సు ద్వార ప్రాణమును మస్తకమున స్థాపించి పరమాత్మ సంబంధమైన యోగధారణను నిలిపి యే పురుషుడు 'ఓం' అనే యీ ఏకాక్షర రూపమగు బ్రహ్మను ఉచ్చరించుచు దానికి అర్థరూపుడను నిర్గుణ బ్రహ్మనగు నన్ను చింతించుచు దేహము వదలి వెళ్లునో అట్టి పురుషుడు పరమగతిని చేరుకొనుచున్నాడు.

పరమాత్మను ఓంకారముద్వార ఉచ్చరిస్తూ, వినడానికి ప్రయత్నిస్తేతప్ప ఆయన అనుగ్రహమును పొందలేరు.

ఆత్మవిద్యను నేర్చుకోవడానికి వాజశ్రవస తత్త్వమున్నా చాలదు. అతనికి నచికేతుడనే వ్యక్తిత్వమున్న పుత్రు డుండాలి.

వాజశ్రవస్ ఒక ఋషి. ఈయన తన సంపూర్ణ ఆస్తిని దానము చేశాడు. అయితే అతనికి తన కుమారునివలన ఒక సమస్య వచ్చింది. ఏమిటా సమస్య? క్రింది శ్లోకములో చెప్పుచున్నాడు.

మంత్రము 2 : తం హ కుమారం సన్తం దక్షిణాసు ।
నీయమానాసు శ్రద్ధాఽఽవివేశ సోఽమన్యత ॥

భావము :- వాజశ్రవసుడు ఇచ్చిన గో ధనమును బ్రాహ్మణులు తీసికొని వెళ్లుచుండగ బాలుడగు నచికేతునందు ఆస్తిక్యబుద్ధి ప్రవేశించును. అత డిట్లు తలచెను. " నా తండ్రి యజ్ఞము పూర్తియైనది. ఋత్విక్కులు నా తండ్రి యిచ్చిన గోరూపధనమును తీసికొని వెళ్లుచున్నారు " అని.

నచికేతుడు ఆ గోవులను చూచినాడు. అతనిని శ్రద్ధ ఆవహించినది. ఆ ఆస్తిక్యబుద్ధితో అతడు ఆలోచింపసాగెను. విశ్వజిద్యాగము పూర్తి చేశాక తండ్రి బ్రాహ్మణులకు అనేకమైనవాటిని దక్షిణ యిస్తున్నాడు. ఇంతలో నచికుతునిమీద శ్రద్ధ ఆవేశించినది.

మంత్రము 3 : పీతోదకా జగ్ధతృణా దుగ్ధ దోహా నిరిన్ద్రియాః ।

అనన్దా నామ తే లోకాః తాన్ స గచ్ఛతి తా దదత్ ॥

భావము :- నా తండ్రి దానముగ నిచ్చిన గోవులు నీరు త్రాగలేని స్థితిలో వున్నవి. వానికి గడ్డి తిను ఓపికయు లేదు. అవి పూర్వము పాలిచ్చినవేకాని యిప్పుడు ఒట్టి పోయినవి. అవి పుత్పాదనశక్తి లేని ముసలి ఆవులు. అటువంటి వృద్ధ గోవులను దానము చేసినవారు సుఖ లేశముకూడ లేని పాపలోకములను పొందుదురు.

ఇంద్రియాలు పనిచెయ్యలేని స్థితిలో సాధన చేసి నువ్వు ఆనందము పొందగలిగే స్థాయికి వెళ్లలేవు. భగవంతుని పొందదలచినప్పుడు నీకున్నదంతా సమర్పించాలి. అలా సమర్పణ చెయ్యదలచుకున్నప్పుడు యీ ఇంద్రియాలు, మనస్సు, శరీరము యివన్నీ యేవేవో వాటి పనులు అవి చేసి దుర్బలత్వమును పొంది, ఇంక అవి కదలలేని స్థితిలో వున్నప్పుడు పరమాత్మకు చెయ్యెత్తి దణ్ణముకూడ పెట్టలేని స్థితిలో వున్నప్పుడు వాటిని భగవంతునికి దానము చెయ్యడము యెందుకు? ఇంద్రియములతో నీవే ఆనందము పొందలేని స్థితిలో వుండి, వాటిని ఆనందము పొందే ఉన్నతలోకాలను పొందటానికి దానము చేస్తే, ఆ లోకాలను పొందగలమా? పొందలేము.

మంత్రము 4 : స హోవాచ పితరం తత కస్మై మాం దాస్యసీతి ।

ద్వితీయం తృతీయం తగ్ం హోవాచ మృత్యవే త్వా దదామీతి ॥

భావము : - ఆ నచికేతుడు ఆ విధముగ ఆలోచించి తండ్రితో యిట్లు పలికెను. " తండ్రీ! న న్నెవరికి యిచ్చెదవు? " ఈ విధముగ రెండు మూడు మాఱులు అడిగెను. అపుడు తండ్రి పుత్రునితో " నిన్ను యమునకు యిచ్చెదను " అనెను.

## భారతీయ ఆలోచనావిధానము - 1

**కర్మసిద్ధాంతము :-** నచికేతుడు వృద్ధ గోవులను ఋత్విక్కులకును, సదస్యులకును దక్షిణగ యిచ్చుటవలన తండ్రికి కలుగు అనిష్టఫలమును ఆలోచించి తన్ను దానమిచ్చిన దక్షిణావిధానము నెరవేరును. యాగఫలము పుష్టమై తండ్రికి సద్గతి కలుగునని తలచి తండ్రిని " నన్ను యెవరికి దాన మిచ్చెదవు? " అని అడిగెను. తండ్రి వినిపించుకొనలేదు. మఱల మఱల అదేవిధమున అడుగగ తండ్రికి కోపము వచ్చి ' నిన్ను యమునకు యిచ్చెదను " అనెను.

కఠోపనిషత్తులో కుమారుడు, తండ్రికి చెబుతున్నాడు. మన భారతీయ ఆధ్యాత్మికవిధానములో యిది చాల చిత్రమైన పరిస్థితి.

రాముడు యెలాంటి పరిస్థితులలో వున్నాడు? అప్పటికి యువరాజే. చాల శక్తిమంతుడే. కానీ ప్రస్తుతము అడవిలో నారబట్టలు కట్టుకుని తినడానికి తిండికూడ సరైనది లేకుండా నిజముగా బాధపడుతూ లక్ష్మణుడితోపాటు ఒంటరిగ తిరుగుతున్నాడు. సీతని యెవరో ఎత్తుకెళ్లిపోయారు. ఆవిడ ఎక్కడుందో తెలియదు. ఆవిడను వెదుకుతూ తమ్ముడితోపాటు అడవిలో ఒంటరిగ తిరుగుతున్నాడు. అంటే భార్య లేకుండా తిరుగుతున్నాడు. అప్పుడు అడవిలో హనుమంతుడు కలిశాడు. ఆయన రాముడితో ' నీ భార్యని యెవరో యెత్తుకెళ్లారు. ఆవిడ యెక్కడుందో నీకు తెలియదు. అదే పరిస్థితులలో సుగ్రీవు డున్నాడు. కనుక నువ్వు అతనితో స్నేహము చెయ్యి ' అంటాడు. ఇక్కడ నాటు-కోసుకో అనేది స్పష్టముగ చెప్పాడు వాల్మీకి.

**మీరు మీ బాధలను పోగొట్టుకోవడానికి పెద్దపెద్ద పనులేమి చెయ్యక్కర్లేదు. అటువంటి బాధ పడుతున్నవారికి మీరు చెయ్యగలిగిన సహాయము చెయ్యండి. మీ కేదైనా కావాలన్నా, మీ కోరిక తీరాలన్నా మీరు అదే పనిని యితరులకి చేసి పెట్టండి. మీకు ఆ కోరిక తీరుతుంది. మీకు కావల్సినది మీకు లభిస్తుంది. ఈ నాటు-కోసుకో అర్థ మైతే భారతీయ ఆధ్యాత్మికతయొక్క మొదటి అడుగు అర్థ మౌతుంది. అదే కర్మ సిద్ధాంతము.**

అలాగే మీరు చెయ్యవల్సిన పని లేక సహాయము మీ చుట్టుప్రక్కలే వుంటుంది. దాన్ని మీరు గమనించుకుంటే చాలు. రాముడు తన భార్యను వెతికే ప్రయత్నము చేస్తుంటేనే హనుమంతుడు కనిపించి ' నీలాంటి పరిస్థితే సుగ్రీవుడికి వున్నది. కనుక నువ్వు అతనికి సహాయము చెయ్యి. నీ పని వెంటనే అవుతుంది ' అని చెప్పాడు. మీకు యే కోరికైతే వున్నదో అదే కోరిక యితరులకి తీర్చాలి. ఈనాడు కంప్యూటర్ వుపయోగించుకుని మీరు నాటు-కోసుకో అనే దానిని బాగ వుపయోగించుకోవచ్చు. కర్మ సిద్ధాంతము మన పురాణాలలో నాటిలో చాల సుపముగ చెపబడి వున్నది!! రామాయణములో ఇలాంటిదే యింకో ఉదాహరణ యిస్తాడు వాల్మీకి.

## భారతీయ ఆలోచనావిధానము - 2

**ఏది జరిగినా కారణము నువ్వే :-** తర్వాత ఇంకోటేమిటంటే భారతీయ ఆధ్యాత్మికతలో యేది జరిగినా యితరుల వలన జరిగింది అనేది వుండదు. భారతీయ ఆలోచనావిధానము యితరులవలన నీకిది జరిగినది అనేదాన్ని ఒప్పుకోదు.

ఒకడు ఒక ప్రమాదంలో మరణించా డనుకుందాం. అతను అలాంటి చావుని కోరి తెచ్చుకున్నాడు. అంతేతప్ప కేవలము ఆ ప్రమాద మెవరివల్ల జరిగిందో వారు ఆ వ్యక్తి మరణానికి కారణంకాదు. అతను తన మరణాన్నలా నాటుకున్నాడు కనుకే అలా జరిగింది.

## భారతీయ ఆలోచనావిధానము - 3

**తగిన మూల్యము చెల్లించాలి :-** భారతీయుల యింకో అతి ముఖ్యమైన సిద్ధాంత మేమిటంటే దేనికైనా తగిన మూల్యము చెల్లిస్తేనే ఫలితము పూర్తిగ లభిస్తుంది. తపస్సు చెయ్యకుండ రాముడికి, కృష్ణుడికి యెవరికి సిద్ధులు రాలేదు. వారు తపస్సు చేశారు. గురువులను ఆశ్రయించారు. వారికి శుశ్రూష చేశారు. గురువు ఆదేశమును పాటించారు. గురుదక్షిణ సమర్పించారు. సత్ఫలితములను పొందారు. ఎప్పుడైనాసరే శిష్యులు అలా ప్రవర్తిస్తేనే గురువు అనుగ్రహానికి పాత్రులౌతారు.

### మనకున్న వనరులని మనము మృత్యుముఖములో పడేస్తున్నాము.

అయితే మనమేమి చేస్తున్నాము? మనకున్న అనేక అతి గొప్ప వనరులని మనము మృత్యుముఖములో పడేస్తున్నాము. ఎలా? మన ఇంద్రియముల శక్తి, మనోశక్తి మొదలగువానినన్నిటిని విషయవాసనలలో పడేసి వాటి శక్తిని క్షీణింపజేసు కుంటున్నాము. అంతేగాక గురువు చెప్పిన పని, లేక నిత్యజీవితములో నువ్వు ఆచరించవల్సిన పనులను తక్షణమే చెయ్యకుండ వాయిదా వేస్తేమాత్రము ఆధ్యాత్మికజగత్తులో ఒక్క అడుగుకూడ ముందుకు వెళ్ళలేరు. ఎందుకంటే ముసలితనము ప్రవేశిస్తుంటే యింద్రియముల శక్తి క్షీణిస్తుంది. క్షీణిస్తుంది అని తెలిసినా వాటిద్వార పరమాత్మను చేరే మార్గము సాధించక, వాటి శక్తిని దుర్వినియోగము చేస్తే అవి చివరికి శక్తిహీనమై మృత్యుముఖములో పడతాయి. అప్పుడు యెంత మొత్తుకున్నా యేమి లాభము లేదు. వాజశ్రవసుడు అలానే చేసి వుంటాడు. వాజశ్రవసుడుమాత్రమే గాదు. మనము చేసేదీ అదే. ఏ పనైనా రేపు చేస్తాను అని అంటే మీరు మృత్యుముఖములోకి వెళ్ళినట్లే. జపము చెయ్యాలి అంటే రేపు చేస్తాను అనకండి. తక్షణమే చెయ్యండి. అదే సినిమాకు వెళ్లాలంటే తక్షణమే వెళ్ళిపోతున్నారుగదా!! అంటే మీ రుచి దేనిలో వున్నదో మీరు చేసే పనినిబట్టే తెలుస్తున్నది.

అయితే అనుకున్న లక్ష్యమును సాధించటానికి కొన్ని పనులు చెయ్యాలి. అవి -

**1. మీ కోరిక తీరాలంటే దానికి తగిన ధనమును చెల్లించాలి.**

మీరు అలా చేయటమే లేదు.

**2. మీ కోరిక తీరడానికి తగినంత కాలము చెల్లించాలి.**

మీరు అదీ చేయటము లేదు.

వాజశ్రవసుడు ఆత్మదర్శనము కోరి విశ్వజిద్యాగము చేసి తన సర్వస్వాన్ని బ్రాహ్మణులకు దానము చేస్తున్నాడు. అయితే ఆ దానములో పైన చెప్పిన రెండు సూత్రాలను అతడు సరిగ పాటించటము లేదు. ఒట్టిపోయిన గోవులను దానము చేస్తున్నాడు. అప్పుడు నచికేతుడు అలాంటి దానము యెందుకు చేస్తావు? ఇచ్చేదేదో మంచిదే ఇయ్యి. యాగపరిసమాప్తిలో నీ సర్వస్వాన్ని దానము చెయ్యాలిగదా! నేను నీ పుత్రుడిని కదా! మరి నువ్వు నన్ను యెవరికి దాన మిస్తావు? అని తండ్రిని పదేపదే అడుగసాగాడు. తండ్రి ఆ మాటలకు విసిగిపోయి మూడవసారి నిన్ను 'మృత్యువుకి లేక యమునకు యిచ్చేస్తున్నాను' అన్నాడు నచికేతునితో. నచికేతుడు వెంటనే మృత్యుదేవుడు లేక యముని దగ్గరకు వెళ్లిపోయాడు.

## యమములు

ఇక్కడ కొంచెము యమముగురించి తెల్సుకోవాలి. యమము అనేది పతంజలి మహర్షి చెప్పిన అష్టాంగయోగ సూత్రములలో మొదటి సూత్రము. పతంజలిమహర్షి సాధనాపాదములో 30 వశ్లోకములో యిలా అంటాడు -

" అహింసా సత్యాస్తేయ బ్రహ్మచర్యా పరిగ్రహో యమాః "

**హింసాబుద్ధి లేకుండుట, సత్యప్రవర్తనము, దొంగబుద్ధి లేకుండుట, స్త్రీపురుష కామముపై దృష్టిలేకుండుట, ఇంకొకరి సొమ్మున కాశింపని బుద్ధి నభ్యసించుట యమ మనబడును. క్లుప్తముగా యమము అనగా సాధకుడు భౌతిక ప్రపంచములో ఎలా మసలుకోవాలి అని తెలిపే విధానాలు. ఇవి 5.**

1. అహింస:- అహింస అనగ ఏ ప్రాణికి మానసికముగానైన బాధ కలిగించని స్థితి. అంతేగాక ఏ ప్రాణికి కష్టము కలిగిన సహించని ప్రేమమయస్థితిలో జీవించగలగాలి. అహింస పాటించేవాని సన్నిధిలో వైరము త్యాగము చేయబడుతుంది.

2. సత్యము:- సత్యము అనగ వున్నది వున్నట్లు చెప్పు, ఋజువర్తనను కలిగివుండటము. మనము యెవరికి యేమి చేయగలము అనేది చూసికొని దానికి సంబంధించిన పనిచేయడము, మాట మాట్లాడటము, ఊహ చేయడము అనేది సత్యము. సత్యమును ఎల్లప్పుడు ఆచరించేవాడు క్రియాఫలములకు స్వామి అవుతాడు.

3. అస్తేయము:- అస్తేయము అంటే దొంగబుద్ధి లేకుండుట. తనది కాని వస్తువును దొంగిలించకుండ వుండటమేకాకుండ మానసికముగానైన దానిని కోరుకోకుండ వుండుట. అస్తేయము అభ్యసిస్తే సర్వ రత్నములు లభిస్తాయి సాధకుడికి.

4. బ్రహ్మచర్యము:- బ్రహ్మచర్యము అనగ బ్రహ్మ యందు చరించుట. శారీరికవీగా బ్రహ్మచర్యాన్ని పాటిస్తు, మానసికంగ అన్ని ప్రాణులయందు పరబ్రహ్మ స్వరూపాన్ని దర్శించే మార్గము. బ్రహ్మచర్యం పాటించినవానికి అనంతమైన శక్తిసామర్థ్యములు లభిస్తాయి.

5. అపరిగ్రహము:- అపరిగ్రహము అనగ అప్పటికి మీకేమి కావాలో అది తీసికోవడము, చేస్తూన్న పనిని ముందుకు కొనసాగించడము. ఇతరుల వస్తువులు మొదలైనవాటిని ఆశించకుండుట. ఇది పాటించినవానికి జన్మ, పునర్జన్మల రహస్యము తేటతెల్లమగును.

యమములు సాధన చేస్తున్నప్పుడు మీ వ్యక్తిగత జీవితములో సాధన యెలాంటి మలుపు తిరుగుతుందో గమనించండి.

## శిష్యత్వస్థాయిలు

మంత్రము 5 : బహూనామేమి ప్రథమో బహూనామేమి మధ్యమః ।

కిం స్విద్యమస్య కర్తవ్యం యన్మయాద్య కరిష్యతి ॥

భావము : నచికేతుడు తండ్రి మాట విని యేకాంతమున యిట్లు ఆలోచించెను. నేను నా తండ్రికి గల పుత్రులలో శిష్యులలో, ప్రథముడనై యున్నాను. అనేక పుత్రులలో, శిష్యులలో మధ్యముడనై యున్నాను. అంతేకాని అథముడుగ మాత్రము లేను. అట్టి గుణవంతుడనైన నన్ను యమునకు యిచ్చెదనని నా తండ్రి అనుట కోపవశముననే. యమునకు నావలన సిద్ధించు ప్రయోజనమేమి కలదు?

ప్రయోజనము వున్నను లేకపోయినను తండ్రి మాట వ్యర్థము కాకూడదని తలచి, అట్లేల పలికితినని శోకావిష్టుడై యున్న తండ్రిని సమీపించి క్రింది విధముగా పలికెను.

నన్ను నా తండ్రి మృత్యువుకి యెందుకిస్తానన్నాడు అని నచికేతుడు ఆలోచిస్తాడు. మృత్యువుకి మనము దేనిని యిస్తాము? పనికిరానిది. మరి పనికిరాని వస్తువును దానమిస్తే తీసుకున్న ఆయనకి లాభము యేమి వుండదుగదా! మరి నన్ను యమునకు దాన మిస్తే ఆయనకు నావల్ల ఏమి లాభము? అయినా నేను పనికిరాని వాడిని కాదుకదా? నా తండ్రి దగ్గఱున్న శిష్యులలో అనేక విషయాలలో నేను ప్రథముడిని. అనేక విషయాలలో నేను మధ్యముడిని. మరి నన్ను యెందుకు యమునికి యిస్తున్నాడు? అని ఆలోచిస్తాడు.

## నచికేతునిలో రగిలిన జిజ్ఞాస

మంత్రము 6 : బహూనామేమి ప్రథమో బహూనామేమి మధ్యమః ।

కిం స్విద్యమస్య కర్తవ్యం యన్మయాద్య కరిష్యతి ॥

భావము : ప్రాచీన పురుషులగు నీ పితామహ ప్రపితామహాదులు యే విధముగ వ్యవహరించుచుండిరో దానిని ఆలోచింపుము. నేటి సత్పురుషులు యేవిధముగ ప్రవర్తించుచుండిరో గమనింపుము.

రమణమహర్షి మొత్తము సాధన దీనిమీదే ఆధారపడి వున్నది. రమణాశ్రమములో ఒక బోర్డు మీద 'మృత్యువుతో ఆయన అనుభూతి' అని వ్రాసి వున్నది. ఆ ఒక్క సాధన ఆయన్ని రమణమహర్షిగా మార్చేసింది.
ఒకరోజు ఆయన మధ్యాహ్నము యింటికి వచ్చాడు. అపుడు ' నేను చనిపోతాను అనే భయము నన్ను పట్టుకున్నది. నేను నిద్రపోయాను. అలా నిద్రపోతున్నప్పుడు చనిపోతున్న వ్యక్తి యెలా ప్రవర్తిస్తాడో, అలా ప్రవర్తించాను ' అని చెప్పాడు ఆయన. ఆ నిద్రలో ఆయన చనిపోయిన వ్యక్తి యెలా వుంటాడో అలాగ తన శరీరాన్ని మార్చేసుకున్నాడు. నిద్ర లేచిన తర్వాత ఆయన రమణమహర్షిగా మారాడు.

## వైశ్వానరాగ్ని

**మంత్రము 7 : వైశ్వానరః ప్రవిశత్యతిథిర్బ్రాహ్మణో గృహాన్ ।**

**తస్యైతాం శాన్తిం కుర్వన్తి హర వైవస్వతోదకమ్ ॥**

భావము : అగ్ని అతిథియగు బ్రాహ్మణరూపమున గృహములను ప్రవేశించును. అర్ఘ్య పాద్యాదులనిచ్చి అతిథిని శాంతింప చేయవలెను. ఓ ధర్మరాజ! ఈ అతిథిని సత్కరించుటకు జలము తెమ్ము.

**అహం వైశ్వానరోభూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।**

**ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥ (గీత అ॥15, శ్లో॥14)**

తాత్పర్యము :- నేనే అన్ని ప్రాణుల శరీరములయందు స్థితుడనై ప్రాణాపానసమాయుక్త వైశ్వానరాగ్నినై వుండి ప్రాణులు భుజించు చతుర్విధాన్నములను పచనము చేయుచున్నాను.

మన శరీరములో 5 అగ్ను లున్నాయి. వాటినే మనము పంచప్రాణాలని పిలుస్తూంటాము. ప్రాణము, అపానము, సమానము, ఉదానము, వ్యానము.

✍ **పంచప్రాణములలో 'ఉదానవాయువు' ని వుపయోగించుకోవడమే కఠోపనిషత్తులో చెప్పబడినది.**

**దాన్నే వైశ్వానర అగ్ని అని అంటారు.**

గీత 15వ అధ్యాయములో ఈ విషయమునుగురించి జగద్గురువు చెప్పాడు. మనకున్న 5 ప్రాణాలలో; ప్రాణము మన హృదయము సరిగా పనిచేసేటట్లు చేస్తుంది. అది చాల ముఖ్యము కనుక దాని పేరే ప్రాణవాయువు అని పెట్టారు ఋషులు. అపానవాయువు మన అధోభాగములో పనిచేస్తుంది. సమానవాయువు మన అణుగుదల వ్యవస్థమీద పనిచేస్తుంది. ఉదానవాయువు పైకి వెళుతూవుంటే; వ్యానవాయువు శరీరమంతా వ్యాపించి వుంటుంది.

✍ **మానవ శరీరములోని 5 ప్రాణవాయువులగురించి, వాటి నడకనుగురించి తెల్సికోవడమే నచికేతుని పంచాగ్నివిద్య.**

ఈ 5 ప్రాణాల విద్యను అగ్నితో పోల్చాడు అక్కడ.

## కఠోపనిషత్తు చెప్పిన జ్యోతి సాధనే - వివేకానందుని సాధన

రమణమహర్షి కఠోపనిషత్తుయొక్క సక్రియాత్మక సాధనను అందించారు. ఇక్కడ మీరుకూడ ఆ సాధన చెయ్యాలి. వాజశ్రవసుడు, తన కుమారుడైన నచికేతుని యమునకు యిచ్చినట్లు మీరుకూడ మీ శరీరాన్ని ప్రతిరోజు రాత్రి పూట మృత్యువు కివ్వాలి. అపుడు మీరు చనిపోయినవాడు యెలా ప్రవర్తిస్తాడో అలా ప్రవర్తించాలితప్ప యింకేమి చెయ్యకూడదు. ఎప్పుడు మీరు ఆలోచించకుండా వుంటారో అపుడు ఒక విచిత్రమైన సంఘటన జరుగుతుంది.

ఆ విచిత్రమైన సంఘటన వివేకానందకు జరుగుతున్నదా? లేదా అన్నది తెలుసుకున్నాకే శ్రీరామకృష్ణపరమహంస, వివేకానందని తన దగ్గరకు రానిచ్చాడు. ఒకసారి శ్రీపరమహంస, వివేకానందుణ్ణి' నువ్వు యెలా నిద్ర పోతావు? ' అని అడిగాడు. అందఱు నిద్రపోయినట్లే నేనూ నిద్రపోతాను అన్నాడు. అప్పుడు రామకృష్ణపరమహంస, వివేకానందని యింకా యేమి అడుగుతాడంటే ' నువ్వు నిద్ర పోతున్నపుడు నీకు భృకుటివద్ద జ్యోతి యేమైనా కనిపిస్తుందా?' అని. కనిపిస్తుంది అన్నాడు వివేకానంద. అయితే యిది అందరికి కనిపించదా? అనికూడా అడుగుతాడు. అప్పుడు శ్రీపరమహంస వివేకానందను తన శిష్యుడిగా స్వీకరించి, చివరికి తన సర్వశక్తులను అతనికి ధారపోస్తాడు.

**ఎవరికైనాసరే ఉదానవాయువు ఆజ్ఞాచక్రము వద్దకు చేరితేనే నిద్ర పడుతుంది. లేకపోతే నిద్ర పట్టదు.**

**వివేకానందకు ఆ క్రియ సహజముగానే జరిగిపోయేది. ఆయనకు జ్యోతి దర్శన మయ్యేది.**

కనుక మీరు రాత్రి నిద్రపోయేటప్పుడు ' నేను యింక మృత్యుముఖములోకి వెళుతున్నాను ' అని అనుకున్నాక మీ దృష్టి భృకుటిలో వుండాలి. అప్పుడు అక్కడ వున్న జ్యోతిని గమనించాలి. జ్యోతి అన్నా, అగ్ని అన్నా ఒకటే. ఆ అగ్నిని ఆదరించాలి.

అందుకే మంత్రములో 'బ్రాహ్మణరూపములో అతిథిగా వచ్చిన అగ్నిని సత్కరించదానికి నీరు తీసుకునిరా' అని అంటాడు.

## <u>వైవస్వతోదకమ్ - సువర్ణవిద్య</u>

పూర్వకాలములో అందుకే మంచము క్రింద రాగిపాత్రలో నీరు పెట్టుకుని పడుకుని ఉదయాన్నే వాటిని త్రాగేవారు. ఈనాడు నీరు పెట్టుకోరు, త్రాగరు. పెట్టుకున్నా యెందుకు పెట్టుకుంటున్నారో తెలియదు. మీరుకూడ అమరత్వమును సాధించాలంటే అలాగే నీరు పెట్టుకుని త్రాగండి.

**సాధకునికి కఠోపనిషత్తు బంగారము చేసే విద్యనికూడ నేర్పుతుంది.**

దీనికే శ్రీరామశర్మఆచార్యులు హిందీలో వున్న ఒక మంత్రాన్ని యథాతథముగా మీరు జపించేందుకు యిచ్చేశారు. మంత్రమునకు వివరణ కొంచెమే యిచ్చారు. అంతకంటే యెక్కువ చెప్పను అనికూడ చెప్పారు. సువర్ణవిద్య అనేది అద్భుతమైన విద్య. రాగిపాత్రలోని నీటితో బంగారము తయారవుతుంది. రాగిపాత్ర బంగారముగా మారుతుంది. ఆ విధానము వస్తే అదే మారుతుంది. అయితే సాధన సరిగా చెయ్యండి. దానిలో నిష్ణాతులుకండి. అప్పుడు కచ్చితముగా ఫలితము వస్తుంది. రమణమహర్షి సాధనలో ఆ తీవ్రత వుండేది. తీవ్రతతో చేస్తే మీరైనా ఫలితములు పొందుతారు.

అయితే ఆ సాధనా సమయములో మీకు నచ్చిన గురువుని స్మరించండి. గురువు అని ఒకరిని నమ్మితే యింక ఆయన చనిపొమ్మంటే మీరు చనిపోవాలి.

ఆ స్థాయి భక్తి, ప్రేమ గురువుమీద వుంటే తప్ప లాభము లేదు. ఆ స్థాయి వుంటేనే " సమృత్యుంతరతి, సమృత్యుంతరతి, సమృత్యుంతరతి ' అని ఆ గురువు మిమ్మల్ని మృత్యుముఖమునుండి దాటించగలడు. గురువును లేదా ఒక యిష్టదైవమును హృదయములో స్మరించండి. దేవతాశక్తుల లేదా గురువుయొక్క ముఖ్యలక్షణము యేమిటంటే అంధకారమును తొలగిస్తారు. మీ హృదయములో గురువునికాని లేదా దేవతనికాని ఎపుడైతే స్మరిస్తారో అపుడు దానంతటదే మీ శరీరములో వేడి మొదలౌతుంది. అయితే మీరు మృత్యుముఖములో వున్నారు. ఆ సాధన చేస్తూ వుంటే మీరు మెలకువగా వున్న స్థితిలోనే మీ ఆజ్ఞాచక్రము వెలుగుతుంది. ఆ వెలుగుతో రాగిపాత్ర బంగారముగా మారుతుంది. అయితే అగ్ని ప్రవేశించిన స్థితిలో మీకు బంగారము అనవసరము అని అనిపిస్తుంది.

## <u>సాధన</u>

*పద్మాసనములో కూర్చుని మీ శ్వాసని గమనించండి. కుడి ఊపిరితిత్తులలో మూడు భాగములు, ఎడమతిత్తులలో రెండు భాగములు వుంటాయి. అవే, శ్వాస లోపలికి ప్రవేశించి అయిదు భాగములు విడివడే స్థానములు. వాటి క్రింద గుండె వుంటుంది. మీ శ్వాస ఆ 5 భాగములలో ఐదుగా విభజింపబడటము గమనించండి. అలా విభజింపబడటము వల్లనే అహంకారము వస్తుంది. బయట వున్నపుడు అది వాయువే. మీ లోకి ప్రవేశించి నపుడు ఆ శ్వాసే అహంకారముగా మాఱుతుంది. వాయువు అలా ఐదుగా విభజింపబడి, ఆ విభజింపబడిన ఐదు ప్రాణాలు యేమి చేస్తాయో, శరీరములో యెక్కడికి వెళతాయో, ఏయే ఫలితాలనిస్తాయో అని తెల్సుకోవడమే పంచాగ్నివిద్య. మెల్లిగా ఊపిరితిత్తులనుండి మీ దృష్టిని హృదయములోకి తీసుకువెళ్లండి. అప్పుడు నిద్రలోకి జాఱిపొండి. రాగిపాత్ర పెట్టుకున్నవారు మఱ్నాడు మొహముకూడ కడుక్కోకుండా ఆ నీరు త్రాగాలి. దానితో సాధన పూర్తైనట్లు.*

## బ్రహ్మవిద్యాప్రాప్తికి - అతిథిపూజ వేదోక్తమార్గము

నిత్యజీవితములో ఒక గృహస్థు యెలా తన అతిథి ధర్మాన్ని నిర్వర్తించాలో మన ఋషులు చెప్పినంత చక్కగ యెవరూ చెప్పలేదు.

**✍ బ్రహ్మవిద్యను నేర్చుకునేందుకు అతిథిని ఆదరించడము మొదటి సూత్రము.**

అందుకే మన పూర్వులు 'అతిథి దేవో భవ' అన్నారు. అతిథిని భగవంతునిగా పూజించడము మన భారతీయ సాంప్రదాయములోనే వున్నది. ప్రపంచములో యింకెక్కడా లేదు.

మన సాంప్రదాయములోని గొప్పతనమును వివరిస్తూ ఇ.కె. గారు – మనము పిలువకుండా వచ్చిన వారినికూడ భగవంతునిగా ఆరాధిస్తాము అని అన్నారు. నువ్వు అతిథిని ఆదరించకుండ దేవుణ్ణిగురించి యెంత తెల్సుకున్నా యేమి లాభము లేదు. కాంతిని పట్టుకోకుండ, కాంతిగురించి వ్రాసిన పుస్తకమును యెప్పుడు చేతిలో పట్టుకుని తిరుగుతూవుంటే దానిగురించి తెలుస్తుందా? తెలియదు. ఇదీ అంతే! అతిథిని ఆదరించడము వేదోక్తమార్గము.

నచికేతుడు శరీరములో ప్రవేశించిన జీవునకు, అతిథిగా వచ్చినవాడు భగవంతునకు సంకేతము అనుకుంటే; జీవుడు అనేక జన్మలెత్తుతు, మరణిస్తూ వుంటాడు. పరమాత్మ ఈ జీవుని శరీరమనే గృహములోకి అతిథిగా వస్తాడు. యముడు గురువుగా వ్యవహరించాడు నచికేతునకు. యముడు అనగా యమమును ప్రసాదించే గురువు. యమమును పాటించాలంటే భౌతికశరీరములో ఇంద్రియములచే బంధింపబడ్డ మనస్సు వుండాలి. కఠోపనిషత్తులోని కథలో తండ్రిని శరీరధారిగను, కుమారుని శరీరబద్ధునిగను వర్ణించడమైనది. శరీరబద్ధమైన కుమారునికి కావల్సిన క్రమశిక్షణ నేర్చుకునేందుకే యముడికి దానము చెయ్యబడ్డాడు. నచికేతుడు యమపురికి వెళితే అక్కడ యముడు లేనందున, మూడురాత్రులు ఆయనకోసము ఎదురుచూస్తాడు. ఆ మూడురాత్రులు ఉపవాసము కూడ చేస్తాడు. అంటే నచికేతుడు యముడికి అతిథిగా మూడురాత్రులు వున్నాడన్నమాట. మరి మన సాంప్రదాయము ప్రకారము అతిథిని ఆదరించాలిగదా! యముడు అక్కడ లేనందున తర్వాత అతను వచ్చిన విషయము తెల్సికొని, మూడురాత్రులు తనకోసము ఉపవాసము చేసి యెదురు చూశాడు గనుక ఆ కుఱ్ఱవానికి మూడువరాలు యివ్వాలనుకుంటాడు. నచికేతుడుకి యముడు గురుస్థానము వహించాడన్నమాట.

## శిష్యుల స్థాయిలు - నచికేతుని విశ్లేషణ

మంత్రము 5 : బహూనామేమి ప్రథమో బహూనామేమి మధ్యమః ।
కిం స్విద్యమస్య కర్తవ్యం యన్మయాద్య కరిష్యతి ॥

భావము : నచికేతుడు తండ్రి మాట విని యేకాంతమున యిట్లు ఆలోచించెను. నేను నా తండ్రికి గల పుత్రులలో, శిష్యులలో, ప్రథముడనై యున్నాను. అనేక పుత్రులలో, శిష్యులలో మధ్యముడనై యున్నాను. అంతేకాని అధముడుగ మాత్రము లేను. అట్టి గుణవంతుడనైన నన్ను యమునకు యిచ్చెదనని నా తండ్రి అనుట కోపవశముననే. యమునకు నావలన సిద్ధించు ప్రయోజన మేమి కలదు?

చాలా విషయాలలో నేను ప్రథముడిని, చాలా విషయాలలో నేను మధ్యముడిని, కాని కనిష్ఠుడిని మాత్రము కాదు అని అనుకుంటాడు నచికేతుడు.

ఒక్క ఆధ్యాత్మి విద్యయే కాదు, ఏ విద్య నేర్చుకున్నప్పటికి కూడ పై వాక్యము ఒక పరీక్ష అవ్వాలి. ఆధ్యాత్మికజగత్తుకి పునాది యేమి టంటే – గురువు యేది చెబితే అది చెయ్యడము. గురువుని ప్రశ్నించకూడదు. మీమొక్క యింగితమునుగాని, పని చేయడములో మీ వీలుగాని గురువు దగ్గఱ యెత్తకూడదు. ఈ శ్లోకములో మూడు స్థాయిల శిష్యులగురించి చెబుతున్నాడు:

### 1. ప్రథమస్థాయి

మొదట ప్రథముడిగురించి అనగ మొదటి రకము శిష్యునిగురించి యేమి చెబుతున్నాడంటే – గురువు మనసులో ఏమున్నదో ముందే గ్రహించుకుని, గురువు దాన్ని వాక్కు రూపములో చెప్పకుండానే చెయ్యగలగడము. గురువు తన ఆలోచనలు వాక్కు రూపములో చెప్పకపోయినా గురువుకి యేది అవసరమౌతుందో అది తెల్సికొని దాన్ని చెయ్యాలి. గురు సేవ చెయ్యగలగడము. నేను అలాంటివారిలో ప్రథముడిని అనుకుంటాడు నచికేతుడు.

## 2. ద్వితీయస్థాయి

మధ్యము డంటే యెలాంటి వాడంటే – గురువు పని చెప్పాక చెయ్యగలిగేవాడు. నచికేతుడు నేను గురువు ఒక పనిని చెప్పాక ఆ చెప్పిన పనిని చెప్పినట్లే తు.చ. తప్పకుండ చేస్తాను. కనుఎక నేను మధ్యముడిని అని అనకుంటాడు.

## 3. తృతీయస్థాయి

మూడవ రకము శిష్యులు యెవరంటే - గురువు చెప్పినా చెయ్యని వ్యక్తులు.

ఇక్కడ ఈ శ్లోకమునుబట్టి మనము యే స్థితిలో వున్నామో జాగ్రత్తగ అర్థము చేసుకోండి. కఠోపనిషత్తులో నచికేతునియొక్క సమస్యను అర్థము చేసుకొండి. చాల వాటిలో నేను మధ్యముడిని, కొన్నిటిలో నేను ప్రథముడిని అని అనుకున్నాడు నచికేతుడు. అంటే యేమిటి? మధ్యముడు అంటే – చెబితే చేయడము. ప్రథముడు అనగ– చెప్పకుండ చెయ్యడము. ఇక్కడ నచికేతుడు తను ఏమైనా తప్పును చేశాడా అని తనను తాను విశ్లేషించుకుంటాడు. నచికేతుడుకి తన గురువు (తండ్రి) తనను యెవరికి దానము యిస్తున్నాడో ముందుగా తెలియదు. ప్రథముడైన శిష్యుడికి అది ముందుగానె తెలిసుండాలి లేదా ఊహించాలి. నచికేతుడిని అతని తండ్రి వాజశ్రవసుడు పిల్లవానిని యమునికి దాన మిస్తానన్నాడు. ఆ విషయము పిల్లవానికి తెలియదు. అందుకని తండ్రిని తనను యెవరికి దాన మిస్తున్నాడో చెప్పమని వెంటబడి అడుగుతాడు. తండ్రి విసిగిపోయి చివఅకు నిన్ను యముడికి దాన మిస్తాను అని చెబుతాడు.

పూర్వకాలములో చాలవఅకు తండ్రే గురువుగా వుండేవాడు. అప్పుడు ఉపాధ్యాయుడి యొక్క కుమారుడు కూడ శిష్యుడే అవుతాడుగదా! అలాంటి పరిస్థితే వచ్చింది నచికేతుడుకి, వాజశ్రవసుడుకి. అందుచేత ముందు నచికేతుడు యేడుస్తాడు. ఎందుకు? నేను నా తండ్రిని, గురువుని నన్ను యెవఱికి దాన మిచ్చాడో అడగాల్సిన పరిస్థితి వచ్చిందని యేడుస్తాడు. తండ్రి తనను యెవరికి దాన మిచ్చాడో తెలియదు. తండ్రి యేమి చెప్పాడు? నేను నిన్ను యముడికి దాన మిస్తున్నాను అని చెప్పాడు. గురువు అయిన తండ్రి చెప్పింది చెయ్యాలిగదా! వెంటనే యముడి దగ్గరికి వెళ్లాలి. నచికేతుడు దానికేమి బాధ పడలేదు. వెంటనే నేను యముని దగ్గఱికి వెళతాను, అయితే దీని వలన నా కేమి లాభము? తండ్రి తనను యెందుకు యముడికి దాన మిచ్చాడు? దానివలన అతని కేమి లాభము? అని ఆలోచించాడుగాని విషయము అర్థము కాలేదు. కనుక నేను కచ్చితముగ అథముడి నైనాను అని అనుకుంటాడు.

## హిరణ్యాక్ష, హిరణ్యకశిపుల దృష్టికోణము

ఇక్కడ శిష్యుడి యొక్క బాధ మీకు అర్థము కావాలి. గురు – శిష్య సంబంధము మీకు అర్థము కావాలి. ఆ గురు శిష్య సంబంధాలు మనము యీనాడు పూర్తిగ మర్చిపోయాము. అందుచేత ఈ స్థితిలో మనకు ' హిరణ్యాక్ష, హిరణ్యకశిపుల ' స్థితి వస్తుంది. గురువు దగ్గఱికి వెళ్లినా మీకు యే దృష్టి వస్తుంది అంటే గురువు డబ్బున్న వాళ్లని గమనిస్తున్నాడుతప్ప, డబ్బు లేని వాళ్ళని చూడటము లేదని. ఇది తప్పు అభిప్రాయము. ఇది హిరణ్యాక్ష దృష్టి.

సత్యసాయిబాబామీద కూడ ఒక విమర్శ వచ్చింది. ఒక విమర్శకుడు ' భారతదేశములో ప్రజాస్వామ్య మున్నది. కనుక సత్యసాయి అందఱిని సమానముగా చూడాలిగాని కొందఱికి ప్రాధాన్యమిచ్చి, కొందఱిని దూరముగా వుంచుతున్నాడు, అది తప్పు ' అని అన్నాడు. అయితే ప్రజాస్వామ్యములో ప్రజలద్వారా యెన్నుకోబడిన ముఖ్యమంత్రి మంత్రు లందఱిని సమానముగ చూస్తున్నాడా? చూడటము లేదు. చూడలేడుకూడ. ఎవరికి యిచ్చే ప్రాధాన్యత వారికియ్యాలి. ఈ నియమము ఎవరికైనా ఒకటే. మఱి సాయిని విమర్శించిన వ్యక్తికి యీ విషయముమాత్రము స్ఫురణకు రాలేదు. సత్యసాయిని విమర్శించిన వ్యక్తే స్వయముగ ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లలేడు. మఱి అలాంటి వ్యక్తి సత్యసాయిని విమర్శిస్తే టి.వి. వారు దాన్ని గొప్పగ ప్రచారము చేశారు. అది మన అజ్ఞానానికి సంకేతము కాదా? అది మూర్ఖత్వముకాదా!

సమాజ వ్యవస్థలో యే విద్యావిధానము వుండాలి? ఎలా వుండాలి? మొదలైన విషయాలనుగురించి చర్చించి, నిర్ణయించేందుకు విద్యాశాఖ మంత్రిగ 'అవిద్యావంతుడిని' నియమిస్తారు. విద్యావ్యవస్థకూడ ఎందుకు అలాంటి అర్హత లేని వ్యక్తిని నియమించారు? అని ప్రశ్నించదు. ఎదురు చెప్పదు. ఎందుకు యెదురు చెప్ప లేదంటే వారికి అనేకమంది అధికారులనుండి అనేక ఒత్తిడులు వస్తాయి కనుక. అనర్హుడైనా అతను చెప్పింది వింటారు, ఎదురు ప్రశ్న వెయ్యరు. ఆయన చెప్పింది అమలు జరుపుతారు.

హిరణ్యకశిపుడు తప్పు చేస్తుంటే ఋషులు యేమి మాట్లాడారు? మౌనంగా వున్నారు. ఇక్కడా అంతే. ఎవరైనా వినే వారికి యేదైన చెప్పగలరుగాని, వినని వారికి యేమి చెప్పలేరుగా?

ఉపనిషత్తులకి మొత్తము ఆధారమైన యీ శ్లోకమును యెవరు అంతగా పట్టించుకో లేదు. గురువులు చెప్పిన పనికి మనము ప్రథములుగ వుంటున్నామా? మధ్యములుగ వుంటున్నామా? లేక కనిష్ఠులుగ వుంటున్నామా? అన్నది గమనించుకోండి. ఒకవేళ గురువు చెప్పిన పని చెయ్యడము మొదలెట్టినా; ' ఎలా చెయ్యాలి ' అనే అనుమానము వస్తే దానికి జవాబు తర్వాతి శ్లోకములో చెబుతున్నాడు.

## గురువు చెప్పిన పని ' ఎలా చెయ్యాలి? '

**మంత్రము 6 : అనుపశ్య యథాపూర్వే ప్రతిపశ్య తథాపరే ।**

**సస్యమివ మర్త్యః పచ్యతే సస్యమివా జాయతే పునః ॥**

భావము : ప్రాచీన పురుషులగు నీ పితామహ ప్రపితామహాదులు యే విధముగ వ్యవహరించుచుండిరో దానిని ఆలోచింపుము. నేటి సత్పురుషులు యేవిధముగ ప్రవర్తించుచుండిరో గమనింపుము. *(అసత్యమువలన యెవడును జరామరణములను జయించి శాశ్వతుడై యుండలేదు. ప్రాచీనులు అసత్యమాడలేదు. నేటివారును అసత్యమాడుటలేదు. మానవుడు సస్యమువలెనే మఱల పుట్టును. కనుక సత్యమును పాటించి నన్ను యమునివద్దకు పంపుము.)*

మీరు ప్రథములుగ వుండాలన్నా, మధ్యములుగ వుండాలన్నా యిదివఱకు శిష్యులు వారి గురువులకి యెలా పని చేశారో తెలియాలి. గురువు – శిష్యుడికి; శిష్యుడు – గురువుకి యేమి చేయాలనేదికూడ ఈనాటి వారికి తెలియదు. ఒక ఆశ్రమము వుంటే ఆ ఆశ్రమములో పని చేస్తే గురువుకి సేవ చేస్తున్నట్లే, అది సరిపోతుంది అని అనుకుంటున్నారు. ఆశ్రమములో పని చెయ్యండి. దానము లివ్వండి. అదే గురుసేవ కాదు.

గురువుకి వ్యక్తిగతముగా సేవ చేయడము, ఆశ్రమంలో సేవ చేయడము గురుసేవ క్రిందికే వస్తాయిగాని, అసలు పని పరిణామక్రమానికి అనుగుణ్యముగ గురువు చెప్పిన పనులు చెయ్యడము.

గురువు ఏమి చెయ్యాలనుకుంటున్నాడు? ఆ పనినెలా చెయ్యాలనుకుంటున్నాడు? అన్నది ప్రథముడిగ వున్న శిష్యుడికే తెలుస్తుంది. అందుకే గురువు యేమి కావాలనుకుంటాడు? అన్నది యమ – నచికేత సంవాదములో తెలుస్తుంది.

## కేవల కుంభక స్థితి

**మంత్రము 7 : వైశ్వానరః ప్రవిశత్యతిథిర్బ్రాహ్మణో గృహాన్ ।**

**తస్యైతాం శాన్తిం కుర్వన్తి హర వైవస్వతోదకమ్ ॥**

భావము : అగ్ని అతిథియగు బ్రాహ్మణరూపమున గృహములను ప్రవేశించును. అర్ఘ్య పాద్యాదులనిచ్చి అతిథిని శాంతింప చేయవలెను. ఓ ధర్మరాజ! ఈ అతిథిని సత్కరించుటకు జలము తెమ్ము.

ఈ శ్లోకములో నుండి ఒక సాధన చెప్పాను. రాత్రి మీరు నిద్ర పోతున్నప్పుడు మీరు నిజముగానే భావనాత్మకముగ చనిపొండి. కేవలకుంభక స్థితిలో వుండండి. ప్రాణాయామములో అతి ముఖ్యమైన సాధన యిదే. అదితప్ప అన్నీ చేస్తారు. సాధన లెన్ని వెర్రితలలు వేస్తున్నాయో!! ప్రాణాయామములో కుంభకము చాల ముఖ్యము. అయితే దీన్ని ఒక అనుభవజ్ఞుడైన సాధకుని దగ్గరే నేర్చుకోవాలి. స్వయముగ పుస్తకములు చదివి చేయడము అంత తెలివైన పనికాదు.

ప్రాణాయామములో సాధించవల్సిన స్థితి కేవలకుంభకస్థితి. *కేవల కుంభకము అనగా శ్వాస లోపలికి వెళ్లదు, బయటికి రాదు.*

అయితే రమణమహర్షి ఈ సాధనకు ఒక చిన్న తేలిక విధానమును అభివృద్ధి చేశారు. అదేమిటంటే 'నీ శరీరము, నీ యింద్రియాలు సరిగా పనిచేస్తే నువ్వు కేవల కుంభకములోకి వెళతావు. పని చెయ్యకపోతే నిద్ర బాగ పడుతుంది.' అయితే యోగసాధకులు చాలబాగా నిద్ర పోతారు. యోగుల నిద్రకి, సామాన్య మానవుల నిద్రకి చాలా బేధ మున్నది.

రమణమహర్షి చిన్నప్పుడు యింకా యోగి కాకముందు, ఆయన స్నేహితులలో యెవరికైనా ఆయన మీద కోపముంటే ఆయన నిద్ర పోతున్నప్పుడు వచ్చి ఆయన్ని కొట్టేవారు. అయినా ఆయనకు అది తెలిసేది కాదు. అంత గాఢముగా నిద్ర పోయేవాడు.

కేవలకుంభక సాధనతో మీ కొచ్చే లాభము యిదే. కనుక రాత్రి పడుకునేటప్పుడు హృదయము మీద దృష్టి నుంచుకుని మీరు శ్వాసని నియంత్రించేందుకు ప్రయత్నించండి. అది అభ్యాసము చెయ్యగచెయ్యగా ఆ స్థితి అదే వస్తుంది. మరణిస్తున్న వ్యక్తి తన సమస్యల గురించి ఆలోచించదుగా! మీరు దాన్ని అభ్యాసములో పెట్టండి. అది యెలా చెయ్యాలో 7 వ శ్లోకము చెబుతుంది.

## సాధన

రాత్రి పడుకునేముందు రాగిచెంబులోని నీటిలో తులసిదళము వేసి ఆ నీటిని మీ పడక ప్రక్కనే అందుబాటులో పెట్టుకొండి. నిద్ర పోయేటప్పుడు మీ దృష్టి హృదయము మీద వుండాలి. తర్వాత మీరు ఆలోచనా రహిత స్థితిలో వుండాలి. చనిపోయిన వ్యక్తి మానసికస్థితి రావాలి. ఆ స్థితిలోకి వెళ్లి నిద్రపోవాలి. మర్నాడు మెలకువ రాగానే రాగిచెంబులో వున్న నీరు త్రాగండి.

ఇది ఒక అద్భుతమైన సాధనా విధానము.

### అతిథి అనాదరణ మీ సమస్తాన్ని హరిస్తుంది

మంత్రము 8 : ఆశాప్రతీక్షే సఙ్గతం సూనృతాం చ ఇష్టాపూర్తే పుత్రపశూంశ్చ సర్వాన్ ।
ఏ త ద్వృఙ్క్తే పురుషస్యాల్పమేధసో యస్యానశ్న న్వసతి బ్రాహ్మణో గృహే ॥

భావము : ఎవనియొక్క గృహమున అతిథియగు బ్రాహ్మణుడు భుజింపక నివసించునో ఆ బ్రాహ్మణుడు ఆ గృహయజమానియొక్క ఆశాప్రతీక్షలను, వానివలన కలుగు ఫలమును, సత్యఫలమును, ఇష్టాపూర్తములను, సకల పుత్రులను, పశువులను నశింప చేయును.

ఇదొక విచిత్రమైన శ్లోకము. దీపము వెలిగిస్తే వెలుగు ప్రసరిస్తుంది. ఈ విషయము తెల్సినవాడికి అదేమి పెద్ద విషయము కాదు. తెలియనివారికి అదొక చమత్కారము. అలాగే ఇక్కడ కూడ. ఒక అతిథి మీ యింటికి వచ్చి ఖాళీ చేతులతో, నిరాహారిగ వెళ్లరాదు. మన పూర్వులు అతిథి దేవో భవ అన్నారు. ఎవరైన మీ యింటికి వస్తే మీకున్న దానిలో యేదో ఒకటి పెట్టండి. దానివలన మీకు లాభమేగాని, నష్టము లేదు.

ఋషులు ఉపనిషత్తులలో నిత్యజీవితములో చెయ్యవల్సిన చిన్నచిన్న పనులను చెప్పారు. అందులో ఒకటి మీ యింటికి యెవరు వచ్చినా అతనికి ఆహారమియ్యకుండా పంపించకు. అలాగే వచ్చిన వ్యక్తి తిని వెళ్లాల్సిందే. రెండు జరుగాలి.

ఏ దేశములో అయితే అతిథిపూజ చెయ్యడానికి సామాన్యుడు ఆర్థికముగా కష్టపడేటటువంటి దుస్థితి వున్నదో, ఆ దేశముయొక్క ప్రభుత్వము, జాతి రెండుకూడ అభద్రమైనటువంటి స్థితిలో వున్నట్లే అని వేదములలో చెబుతారు ఋషులు. ఈ శ్లోకములో అతిథిని ఆదరించకపోతే ఏమి జరుగుతుందో చెబుతున్నాడు.

1. ఆశ – ఇది రెండు రకములు. 1. ఐహికము. 2. ఆయుష్మికము. ఈ రెండు ఆశలు నిరాశగా పరిణమిస్తాయి.

2. ప్రతీక్ష – అనగ ఫలితముకోసము ఎదురుచూసే స్థితి. అతిథికి ఎవరయితే అన్నము, నీళ్లు సమకూర్చడములో నిర్లక్ష్యము చేస్తారో, వారికి ప్రతీక్షకూడ వ్యర్థము అవుతుంది.

3. సంగతం – అనగ సహవాసము అని. పెద్దలయొక్క సహవాసము, సత్సాంగత్యము వలన పొందిన ఫలితముకూడ వ్యర్థమైపోతుంది.

4. సూనృతం – అనగ సత్యము అని. ఇంతవఱకు ఇతను సత్యమే మాట్లాడినందువలన, నిజాయితీగా నిత్యజీవితమును గడుపుటవలన ఇతనికి లభించిన తేజస్సు, శక్తి మొదలైనవి యేవన్నా వుంటే అవీ వ్యర్థమైపోతాయి. అతిథిరూపములో, పెద్దల రూపములో వున్న

పరమాత్మను యింతవఱకు గౌరవించి, వారితో చక్కగ ప్రవర్తించి వుంటే, యీనాడు అతిథిని నిరాదరణ చెయ్యడము వలన ఆ తపశ్శక్తికూడ వ్యర్థమైపోతుంది.

5. ఇష్టము – అనగ యజ్ఞార్థకర్మ అని. దీనివలన లభించిన ఫలితముకూడ వ్యర్థమైపోతుంది.

6. పూర్తము – అనగ తన కర్తవ్యముగ చేసే పనులు అని. వీటి ఫలితముగూడ వ్యర్థమైపోతుంది.

ఇక్కడ అతిథి అభ్యాగతులతో యెలా ప్రవర్తించాలో చెబుతున్నాడు. వారికి కచ్చితముగ యేదో ఒకటి యివ్వాలి. ఒకవేళ నువ్వు ఇవ్వకపోయిన, యిచ్చినా అతిథి దానిని స్వీకరించకపోతే మీ సంపద, పశువులు... అన్నీ నాశనమైపోతాయి. ఇది మిమ్మల్ని భయపెట్టడానికి ఋషులు చెప్పలేదు. మీరు అతిథులను ఆదరించకపోయిన, వారు మీరు యిచ్చిన ఆతిథ్యమును స్వీకరించకపోయిన ఋషులు చెప్పిన వన్నీ జఱుగుతాయి.

అమ్మాయికి పెళ్లి కావడము లేదు, అబ్బాయికి వుద్యోగము రావడము లేదు, రోగములు రావడము ........ ఇవన్నీ జఱుగుతున్నాయి కదా! కారణము యిదే.

✍ *క్యాన్సర్ రావడానికి ముఖ్యమైన కారణ మేమిటంటే – అతిథులకు భోజనము పెట్టకపోవడము.*

పూర్వకాలములో అన్నదానము చెయ్యండి అని చెప్పినది యిందుకే. మీరెవరికైనా ఆహారము పెట్టినప్పుడు మీ కణములయొక్క పెఱుగుదల సరిగ్గా జఱుగుతుంది. లేకపోతే జఱుగదు. కణముల విభజనలో వచ్చే లోపాన్నే క్యాన్సర్ అంటారు.

✍ *శక్తిని సరిగ వుపయోగించకపోతే డయాబెటిస్ వస్తుంది.*

పూర్వకాలములో ఉన్నత పదవులలో వున్నవారికి, ధనవంతులకు డయాబెటిస్ వస్తే వాటిని అలసట మఱియు వత్తిడివలన వచ్చిన రోగాలనేవారు. ఎప్పుడైతే శక్తిని దురుపయోగం చెయ్యడం మొదలెడతావో అప్పుడు డయాబెటిస్ వస్తుంది.

*అనేక గృహములలో జఱిగే తప్పేమి టంటే భోజనము వడ్డించి పిలవగానే రాకపోడము. వడ్డనచేసి భోజనానికి రమ్మని పెద్దవారు పిల్లలను పిలుస్తారు. పిల్లలు యేదో కారణము చెప్పి వెంటనే భోజనానికి రాకుండా ఆలశ్యము చేస్తారు. సాధారణముగా అందఱి యిళ్ళల్లో జరిగేది యిదే. దీనివలన మీ పిల్లలకు కచ్చితముగా క్యాన్సర్ బీజాలను మీరే వేసినట్లు. భోజనానికి పిలవక ముందే వెళ్లి దాన్ని గౌరవించడము నేర్చుకొండి, నేర్పించండి. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని చెబుతూ; కంచములో అన్నము వడ్డించినా వెళ్లకపోవడము తప్పేకదా! పరబ్రహ్మ స్వరూపమైతే నువ్వే భోజనముకోసము యెదురు చూడాలితప్ప వడ్డించాకకూడ వెళ్లక పోవడము కాదు.*

తర్వాత భోజన విషయములో చేసే ఇంకో తప్పేమిటంటే పిల్లలకి బలవంతముగ భోజనము పెడతారు పెద్దలు. అది తప్పు. వారికి యెప్పుడు ఆహారము తీసుకోవాలో మీరు చెప్పనక్కర్లేదు. ఆకలేస్తే వాళ్లే తింటారు. అలా అని వదిలెయ్యకూడదు. అవసరమైనప్పుడు బలవంతముగా నైనా పెట్టాలి. పై రెండు విషయాలను యెవరైతే పద్ధతిగా చేస్తారో దాని గురించి మెహర్‌బాబా ఒక విషయము చెప్పాడు. అతిథులను ఆదరించే వారి యిళ్ళలో పిల్లలకు ఆహార లోటు వుండదు.

కఠోపనిషత్తులో కేవలము భగవంతునిగురించి మాత్రమే చెప్పలేదు. నిత్యజీవితంలో యెలా ప్రవర్తించాలి? ఏ సాధనలు చెయ్యాలి? గృహస్థు యెలా ప్రవర్తించాలి? అతనికున్న నియమా లేంటి? మొదలగు అనేక విషయాలను చెప్పాడు.

## నచికేతుని ఉపవాసము - యముని వరాలు

మంత్రము 9 : తిస్రో రాత్రీ ర్యదవాత్సీర్గృహే మేఽనశ్నన్ బ్రహ్మన్న తిథి ర్న మస్యః ।
సమస్తేఽస్తు బ్రహ్మన్ స్వస్తి మేఽస్తు తస్మాత్ప్రతి త్రీ న్వరా న్వృణీష్వ ॥

భావముః ఓ బ్రాహ్మణా! నీకు నమస్కారము. మాకు నీవు పూజింపతగిన అతిథివి. అటువంటి నీవు భుజింపక మూడురాత్రులు నా గృహమందుంటివి. అందువలన మూడురాత్రులకుగాను మూడు వరములను యిచ్చెదను. కోరుకొనుము.

నచికేతుడు గురువు (తండ్రి)ఆజ్ఞను శిరసావహించి యముని దగ్గరికి వెళ్లాడు. అయితే అక్కడ యముడు లేడు. కనుక నచికేతుడు యమునికోసము యెదురుచూస్తూ మూడురోజులపాటు నిరాహారముగానే వున్నాడు. నచికేతుడు 'యముడ్ని దర్శించకుండ ఆహారము తీసుకో' నని చెబుతాడు యమకింకరులకు. యముడు యమలోకమునకు వచ్చిన తర్వాత అతనికి నచికేతుడు వచ్చిన సంగతి, అతను ఆహారము స్వీకరించ లేదన్న సంగతి తెలుస్తుంది. అప్పుడు యముడు నచికేతుడితో నా యింట వుండికూడ మూడురోజులు ఆహారము తీసుకోలేదు. నేను కొన్ని కారణములవలన అతిథిని ఆదరించలేకపోయాను. వేదోక్తమార్గములో అది తప్పు. కనుక అందుకు ప్రతిగా నేను నీకు మూడు వరాలు యిస్తున్నాను కోరుకో అంటాడు.

ఇక్కడ ఉపనిషత్కారుడు చెప్పిన సాధన యేమిటంటే – సాధన చేస్తున్నప్పుడు మీరు రసాలమీద మూడురోజులు వుండగలిగితే చాలా మంచిది. ఒక్కొక్క ఉపనిషత్తు చదువుతున్నప్పుడు మీరు ఒక్కొక్క రకమైన నియమము పాటిస్తూ వుండాలి. కఠోపనిషత్తు కైతే మూడురోజులపాటు నిరాహారముగా వుండాలి.

✍ - ఆధ్యాత్మికత మొత్తము మీకు యేమి నేర్పుతోందంటే – చావు అనగా యేమిటి? దాన్ని యెలా ఎదిరించాలి? అని.

మనము కూడ ప్రతి రాత్రి మృత్యువుకి ఎదురేగుతున్నాము. ఎందుకంటే నువ్వు నిద్ర పోగానే నీకు యీ ప్రపంచమే మాయమై పోతుంది. మళ్లీ మీరు నిద్ర లేస్తేనే మీకు తిరిగి సృష్టి వుంటుంది. నిద్రలోకి వెడుతున్నప్పుడు ఏయే సంబంధా లున్నాయి? ఎవరెవరు యెక్కడున్నారు? అవేవి నిద్రలోకి వెళ్లేముందు యెలా వున్నాయో, నిద్ర లేచాకకూడ అలానే వుంటాయి. నిద్రపోయేముందున్న సంబంధాలు మఅల నిద్ర లేవగానే కొనసాగుతాయి. నిద్రలో లయమై పోతాయి.

యమలోకములో నచికేతుడుకి యముడికి మధ్య జరిగిన సంవాదములో నచికేతుడికి మూడు వరాలు యివ్వబడతాయి. మీరుకూడ యీ స్థితికి వచ్చినప్పుడు మీకు కూడ యీ మూడు వరాలు యివ్వబడతాయి.

## మొదటి వరము - పూర్వజన్మ స్మృతులు

మంత్రము 10 : శాన్త సఙ్కల్పః సుమనా యథాస్యాత్ వీతమన్యు ర్గౌతమో మాభి మృత్యో ।

త్వత్ప్రసృష్టం మాభివదే త్ప్రతీత ఏతత్త్రయాణాం ప్రథమం వరం వృణే ॥

భావము : నచికేతుడు యిట్లు పలికెను. ఓ మృత్యుదేవ! గౌతమ వంశీయుడగు నా తండ్రి నాయెడల శాంత సంకల్పుడై ప్రసన్నచిత్తుడై కోపములేనివాడు అగుగాక. ఇచ్చట నుండి వెళ్ళిన నన్ను గుర్తించి పూర్వమువలె ప్రేమతో మాట్లాడునట్లు చేయుము. ఇదియే నా మొదటి కోరిక.

మొదటి వరము : నీతో తిరిగి వెనక్కి పంపించబడ్డ నన్ను నా తండ్రి గుర్తించుగాక! అన్నాడు. యముడి దగ్గఱికి వెళ్లి వచ్చిన వ్యక్తి అదే రూపముతో తిరిగి రాడు. నిద్రపోయిన వ్యక్తి అదే రూపముతోకాదుగాని గుర్తించగలిగే రూపముతో నిద్ర లేస్తాడు. ఎందుకంటే క్షణక్షణమునకు చిన్నప్పటినుండి మీలో మార్పు వస్తూనే వుంది గదా! చిన్నప్పటినుండి రూపము మారుతున్నా మనము ఫలానా అని గుర్తించగలుగుతాము. కాని మృత్యువుని వరించిన వ్యక్తిని నువ్వు గుర్తించలేవు. ఎప్పుడైతే తండ్రి నచికేతుడిని మృత్యువు దగ్గఱికి పంపించాడో అప్పుడే బాలుడు చనిపోయాడు. అందుకని నా తండ్రి నన్ను గుర్తించేటట్లు చెయ్యి అని మొదటి వరమును కోరుకుంటాడు. ఈ శ్లోకము చాల గొప్పది. ఇలా గుర్తిస్తే గతజన్మ సంబంధ బాంధవ్యాలు తెలుస్తాయి. ఇక్కడ ఋషులు పునర్జన్మగురించి చెప్పారు. అయితే చాలామందికి దీనిగురించి తెలియదు. తిరిగి నువ్వు జన్మించినప్పుడు నీకు కావల్సిన వారి దగ్గరికు వెళతావు నువ్వు.

రాత్రి నిద్ర పోయేటప్పుడు పైన చెప్పిన సాధన చేస్తే, కచ్చితముగ 12, 15 రోజులలో మీ పూర్వ జన్మ స్మృతులు వస్తాయి. మీరు దానిమీద మనసు పెట్టి సాధన చేస్తే మీ పూర్వజన్మ వృత్తాంతములను తెల్సుకోవడము అంత కష్టము కాదు.

✍ అధికారికముగాకాని, అనధికారికముగాకాని, కుటుంబపరముగాకాని.... మీకు యెవరితోనైనా సంబంధము ఏర్పడితే కచ్చితముగ మీకు పూర్వజన్మ వున్నది అని. అది భారతీయ విజ్ఞానముయొక్క ఒక విలక్షణమైన సిద్ధాంతము.

అంటే అర్థమేంటి? నువ్వు యెప్పుడైనా యెవరితోనైనా కలిస్తే, ఆ కలయికకి కారణము పూర్వజన్మ సంబంధము. ఆ సంబంధమే తెలియకపోతే ఆధ్యాత్మిక సాధనలో పురోగమించలేరు. చెట్టు క్రింద కూర్చున్నంత మాత్రాన మీకు ఆత్మజ్ఞానము రాదు. అలాగే సాధన చేస్తున్నప్పుడు మీకు నిత్యజీవితములో ఆహార నియమాలుకూడ తెలియాలి. ఏ ఇంద్రియానికి సంబంధించిన ఆహారము ఆ యింద్రియానికి యివ్వాలి? అన్నది తెలియాలి. ఆహారమును, ధనమును అందరితో పంచుకోవాలి. పంచుకోకపోతే వంశమే నాశన మౌతుంది అని చెపుతాడు ఋషి. ఈనాడు ఉమ్మడి కుటుంబాలు యెందుకు లేవు? ఉన్నా యెందుకు కల్సి వుండలేకపోతున్నారు? అంటే – ఈనాడు యీ పంచుకునే విధానము లేదు. పంచుకోవడము అనేది అన్ని విషయాలకు సంబంధించినది. ఆహారపరముగా, ఆర్థికపరముగానే కాదు, ఇంద్రియములుకూడ మనస్సుతో కల్సి పని చెయ్యగలగాలి.

తర్వాత నువ్వు యెవరితో కల్సి వున్నా, నువ్వు వారితో యెందుకు కలిశావో నీకు తెలియాలి. అందుకే ఆధ్యాత్మికసంస్థలలో ఒక మాట చెబుతారు. నువ్వు ఫలానా సంస్థలోకి యెందుకు వచ్చా వంటే ఆ సంస్థ యొక్క గురువు యెవరో, ఆయనకి నీకు పూర్వజన్మలో సంబంధము వుండే వుంటుంది. ఆ సంబంధమును అర్థము చేసుకోవడానికి ప్రయత్నిస్తే, అర్థ మౌతుంది. ఇది ఒక విజ్ఞానము.

తర్వాత ఇంకోటి కూడ వున్నది యిక్కడ. వాజశ్రవసుడు తన కుమారుడిని యముని దగ్గఱికి పంపించిన తర్వాత అతడు యముని దగ్గఱ నేర్చుకోవల్సిన జ్ఞానమును నేర్చుకుని రావాలని కోరుకుంటాడుగదా! కనుక నచికేతుడు నేను యిక్కడికి శిష్యుడిగానే వచ్చాను. పరమాత్మ దర్శనము చేసుకుని, బ్రహ్మవేత్తగానే తండ్రి దగ్గరకు వెళ్లాలి అని అనుకుంటాడు.

## మృత్యుభీతి లేని నచికేతుడు

మంత్రము 11 : యథా పురస్తా ద్భవితా ప్రతీత ఔద్దాలకి రారుణి ర్మత్ప్రసృష్టః ।

సుఖం రాత్రీః శయితా వీతమన్యుః త్వాన్దదృశివా న్మృత్యుముఖాత్ప్ర ముక్తమ్ ॥

*భావము : యముడు యిట్లనెను - నా యొక్క ప్రేరణచే అరుణ పుత్రుడగు ఔద్దాలకి (నీ తండ్రి) నిన్ను గుర్తించి పూర్వము వలెనే ప్రేమగా చూచును. మృత్యుముఖమునుండి వచ్చిన నిన్ను చూచి కోపము పోయి సుఖముగ నిద్రించును.*

పూర్వకాలములో సాధారణముగా రాత్రిళ్లు అందఱు యిదే సాధన చేస్తూండేవారేమో!! వాజశ్రవసుడు తన కుమారుడిని యమునికి దాన మిచ్చాడు కనుక ఆ బాధతో రాత్రిపూట సరిగా నిద్ర పోలేకపోతున్నాడు. అందుకని నచికేతునికి యముడు, నీ తండ్రి నిన్ను గుర్తిస్తాడు కనుక నువ్వు భయపడక్కర్లేదు అని వరమిస్తాడు. దానితో తన తండ్రి రాత్రిపూట హాయిగా నిద్రిస్తాడని నచికేతుడు ఆనందిస్తాడు. యముడు నచికేతునికి 'నా దగ్గర్నుంచి వెళ్లినవానిగ, అంటే ఆత్మసాధన ద్వార మృత్యువుని దాటినవాడిగా నిన్ను చూచి నీ తండ్రి సంతోషిస్తాడు' అని మొదటి వరముగా యిస్తాడు. అంటే యింక నేను చనిపోతాను అనే భీతి లేదు నచికేతునికి. నీకు ఆ స్థితి వస్తుంది అని యముడు నచికేతునకు చెప్పినట్లేగ!!

## రెండవ వరము - స్వర్గాన్ని పొందే అగ్నివిద్య(యజ్ఞవిద్య)

మంత్రము 12 : స్వర్గేలోకే న భయం కిఞ్చనాస్తి న తత్ర త్వం న జరయా బిభేతి ।

ఉభేతీర్త్వాశనాయా పిపాసే శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥

భావము : నచికేతుడు ఇట్లు పలికెను - ఓ మృత్యుదేవ! స్వర్గలోకమున రోగాదులవలన భయము స్వల్పముగ నైన వుండదు. అచ్చట నీ వలనను (మృత్యువు), ముదిమివలనను భయములేదు. మానవుడు స్వర్గలోకమున ఆకలి, దప్పికలు లేనివాడై దుఃఖము అనునది లేక సుఖించును.

మీరు యెప్పుడైతే జీవితములో వున్న సంబంధాలను, ఋణానుబంధములను సరిగా వుంచుకోగలుగుతారో అప్పుడు మీరు యెక్కడికి వెళతారు? స్వర్గమునకు. అయితే స్వర్గమునకు వెళ్లడానికి అగ్నివిద్య రావాలి. కనుక నచికేతుడు యముడిని నాకు అగ్నివిద్య నేర్పు అని అడుగుతాడు. 12 ఇటుకలతో, 5 అగరబత్తీలతో, 5 ప్రమిదలను గాయత్రీమంత్రమును వుచ్చరిస్తూ వెలిగించే కర్మకాండ స్వర్గలోకమునకు తీసికెళ్లే విధానము. గీతలో అయితే యేమి చెబుతాడంటే ---

సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।

అనేన ప్రసవిష్యధ్వమేష వో-స్త్విష్టకామధుక్ ॥ (గీత అ॥3, శ్లో॥10)

తాత్పర్యము : ఈ కల్పారంభములో ప్రజాపతి బ్రహ్మ ప్రజలను యజ్ఞసహితముగా సృష్టించి వారలతో ' మీరు యజ్ఞముద్వార పురోభివృద్ధిని పొందండి. ఇది మీరు కోరిన కోరికలు ప్రదానము చేయును ' అని పలికెను.

కోరికలు తీరాలంటే యజ్ఞము చేయాలి. కర్మకాండ కాకుండా జ్ఞానము ద్వారా సాధించవచ్చుగదా అని అంటారు కొంతమంది. వైద్యుడు శస్త్రచికిత్స చెయ్యాలంటే దానికి తగిన ప్రదేశము, కావల్సిన పరికరాలు వుండాలి. అలాగే జ్ఞానము వున్నా దానికి తగిన కర్మకాండ వుంటేనే అది వుపయోగపడుతుంది. లక్ష్యరహితమైన ఆధ్యాత్మికవిద్య నేడు వెఱ్ఱితలలు వేస్తోంది. లక్ష్య ముంటేనే అందులో పురోగమిస్తారుతప్ప లక్ష్యహీనమైన సాధన చేయడమెందుకు? అందుకే శ్రీరామశర్మఆచార్య వైజ్ఞానిక ఆధ్యాత్మికత రావాలి అన్నారు. యజ్ఞము లేకుండా యెవరు ఎదగలేరు. యజ్ఞముతోతప్ప మీరు సత్సంబంధాలను పెంచుకోలేరు. ఎందుకంటే యజ్ఞములో సంగతీకరణము వుంటుందిగనుక అనేకమందితో సాన్నిహిత్యము ఏర్పడుతుంది.

వాల్మీకి రామాయణములో రామరాజ్యమును గురించి చెబుతూ ఏమి చెబుతాడంటే – సూర్యోదయ సమయములో యజ్ఞధూమము రానటువంటి ఇల్లు లేనే లేదు అని.

**రామరాజ్య స్థాపనకు వుండవల్సిన లక్షణ మేమిటంటే –**

**సూర్యోదయ సమయములో ప్రతియింటిలోంచి కూడ యజ్ఞధూమము వెలువడాలి.**

ఆ యజ్ఞవిధానమును యెలా చెయ్యాలి? ఎలా వుపయోగించుకోవాలి? అనేది రెండవ వరముగా అడుగుతాడు నచికేతుడు యముడిని.

యమదేవా! స్వర్గలోకమున్నది అని చెబుతారు పెద్దలు, అక్కడ యముడు వుండడు అని అంటారు. పైగ సర్వసుఖములు పొందుతారని పెద్దలు చెప్పగా విన్నాను. స్వర్గములో ఆకలి, పిపాస వుండవంటారు. దానిగురించి చెప్పమంటాడు నచికేతుడు.

అంటే మీరు ఏద్దైనా సత్కృతువు లేక మంచి పనిచేస్తుంటే ఆ పనిని దాని రుచి తెలిసి చేస్తే దానిలో నిమగ్నమౌతారు.

ఇక్కడ ఉపనిషత్కారుడు "శ్రద్ధాధానస్య" అనే మాటను ప్రయోగించాడు. ఏ పనిని చేసినా రుచి కలిగివుండటమేకాదు; శ్రద్ధకూడ వుండాలి. కనుకనే నచికేతుడు యముడితో నేను శ్రద్ధ వహించి ఆత్మవిద్యను నేర్చుకునేందుకు వచ్చానుతప్ప; ఊరికే ఆషామాషీగా రాలేదు అంటాడు. నాకు బ్రహ్మవిద్య కావాలి అని నిన్ను ఫోన్‌లోనో, లేక ఇ-మెయిల్ ద్వారానో అడుగలేదు. స్వయముగ నేను వచ్చి నాకు బ్రహ్మవిద్య కావాలని అడుగుతున్నానంటాడు నచికేతుడు.

**ॐ బ్రహ్మవిద్య నేర్చుకునేందుకు అర్హత యేమిటంటే – పరిస్థితులు అనేవాటితో సంబంధము లేకుండ, దానికోసమే జీవించగలగడము.**

## 'హృదయాగ్ని'ని బోధించిన యముడు

**మంత్రము 14 : ప్రతే బ్రవీమి తదుమే నిబోధ స్వర్గ్యమగ్నిం నచికేతః ప్రజానన్ ।**

**అనన్తలోకాప్తి మథో ప్రతిష్ఠాం విద్ధి త్వ మేతం నిహితం గుహాయామ్ ॥**

భావము : యముడు ఇట్లు పలికెను. ఓ నచికేతుడ! ఆ స్వర్గ సాధకమైన అగ్ని విజ్ఞానమును బాగుగ తెలిసిన నేను నీకు చెప్పెదను. సావధానుడవై వినుము. స్వర్గలోకప్రాప్తి సాధనము, జగత్తునకు ఆధారభూతము అయిన అగ్ని విజ్ఞానమును విద్వాంసులయొక్క బుద్ధియందు వున్నదానినిగ గ్రహింపుము.

మనము ఒక భవంతి కట్టుకోవాలంటే ముందు ఒక నమూనా తయారుచేసుకుంటాము. అందులో మనము కచ్చితమైన కొలతలు అవీ వేస్తాము. ఏది యెక్కడుండాలో నిర్ణయించుకుంటాము. దాని ప్రకారము ఇల్లు కడతాము. ఇక్కడా అంతే.

ప్రబ్రవీమి – ఈ స్వర్గాగ్నిగురించి నేను నీకు చక్కగా నేను పలుకుతాను అంటాడు యముడు. పలుకుట – అనగ ఉచ్చారణ చేయుట. ఆ ఉచ్చరించిన కంఠస్వరమును వినుట అనబడు ప్రణవోపాసన ఒకటి వున్నది. ఓం అనే అక్షరాన్ని కంఠమెత్తి గానము చెయ్యండి. ఆ చేసిన శబ్దాన్ని వినండి. విన్నప్పుడు మీ మనస్సు, ప్రాణాలు కలిసి మీలోకి మాయమౌతాయి. అప్పుడు ఆనందశబ్దవాచ్యమైన జీవితము మీకు నడుస్తూవుంటుంది. దానితో సుఖము ప్రాప్తిస్తుంది. ఎప్పుడూకూడ సుఖమును కొనుక్కోదలచినవాడు దుఃఖములోకి వెళ్ళిపోతాడు. ఏమి చేసి సుఖపడదామనుకున్నవాడైనా దుఃఖములోకే వెళ్ళిపోతాడు. ఆనందము అనుభవములోకి రాకుండానే ఘోరమైన మరణము అతనికి ఎదురౌతుంది. కనుకనే ఆనంద, సుఖ స్వరూపుడైన భగవంతునికి సమర్పణ చేసుకో! అంటాడు యముడు నచికేతునితో. అలా తెల్సుకున్న మహానుభావులు ' నాయనా! నువ్వు ఇలా జీవించాలి ' అని హెచ్చరికచేస్తూ యిస్తున్న లోకమది. ఎవరైతే ఓం అని ఉచ్చరిస్తూ, దాన్నివింటూ వుంటాడో ఆ వ్యక్తే పరమాత్మ స్వరూపుడుగా వుంటాడు. ఈ స్థితి రావాలి సాధకునికి. ఆనందము అప్పుడు రావల్సిందేగాని, యింకోలాగ రావడానికి వీల్లేదు. ఆత్మవిద్యను తెల్సున్నవాడు, యింకొకరికి దాన్నిగురించి చెబితే వస్తుంది తప్ప లేకపోతే రాదు. ఎలాగంటే – ఒక క్రొవ్వొత్తి వెలిగించాలంటే అంతకుముందే వెలిగించబడివున్న యింకొక క్రొవ్వొత్తి వుండాలి. దానితో దీన్ని వెలిగించాలి. అంతే తప్ప మఱోలాగ వెలగదు. దీన్ని మించిన విద్య ప్రపంచములో యింకొకటి లేదు.

**భారతీయులు ఉద్యోగాలు అడుక్కోవడానికి యితర దేశాలకి వెడుతున్నారు. బ్రహ్మవిద్య నేర్చుకున్నట్లయితే మన ప్రాచీన భారతీయ వైభవము దానికి మఱలా తిరిగి వచ్చి; మళ్ళీ అది యిదివఱకులాగే ప్రపంచములోని అన్ని దేశాలకు ఉద్యోగ మివ్వడమేమిఖర్మ; మార్గదర్శనము చేస్తే రోజు వస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగ యీ విద్యను వదిలేశాము కాబట్టే భారతదేశము యిలా వున్నది. తిరిగి బ్రహ్మవిద్యను నేర్చుకుంటే మన భూమి తిరిగి జగద్గురుపీఠము అధిరోహించి తీరుతుంది.**

దీనికోసమే శిరిడిసాయి, సత్యసాయి, లాహిరీమహాశయ, శ్రీరామకృష్ణపరమహంస, యోగానంద, శ్రీరామశర్మఆచార్య, అరవిందో మొదలగు గురువులు ప్రయత్నించినది. కనుక మనము వారు అందించిన మార్గములో ప్రయాణిస్తే తిరిగి మన ప్రాచీన వేదోక్త మార్గమును పొందగలము.

అయితే ఈ అగ్ని మనలో యేమి చేస్తే వస్తుంది? ఇంద్రియార్థములలోంచి, యింద్రియములలోకి, వాటిలోంచి మనస్సులోకి, దానినుండి బుద్ధిలోకి, బుద్ధినుండి 'నేను' అనే వెలుగులోకి వెడితే అప్పుడు అక్కడ ఈ అగ్ని దొరుకుతుంది. ఆ అగ్ని యేమి చేస్తుంది? నిశ్వాస నీచేత పీల్చిస్తూ, నువ్వు జీవిస్తూ వుండేట్టు చేస్తుంది. ఆ అగ్ని వున్నచోటునే గుహ అన్నాడు ఉపనిషత్కారుడు. ఇదీ యజ్ఞమంటే.

**అగ్నిని మథించుట అనగా, అగ్నిహోత్రాన్ని స్థాపించుట అనగా, యజ్ఞవేదిక నిర్మాణము చేయుట అనగా యివన్నీకూడ శరీరములో వున్న ఆ అగ్నిని పట్టుకునేందుకు చేయవల్సిన యజ్ఞమునకు సంకేతములుగా చెప్పారు ఋషులు.**

అగ్ని అన్నా వాక్కు అన్నా ఒకటే. మనము మాట్లాడితే యెదుటివ్యక్తి వింటున్నాడు. అంటే అక్కడ యేమి జరుగుతోంది? మనలో ఏ అభిప్రాయమున్నదో మన మాటలద్వార ఆ అభిప్రాయమే ఆ ఎదుటివ్యక్తిలోను కలుగుతూ వున్నది. కనుక యితరులలో గ్రహించుకొనుట, అర్థము చేసికొనుట, మనము చెప్పినటువంటి స్థితి ఆ వ్యక్తికి వచ్చుట అనే బ్రహ్మోపదేశము చెయ్యడానికి యీ అగ్నిని యెలా వెలిగించాలి? అనేది యముడు అక్కడ నచికేతునకు చెప్పిన విద్య.

## అగ్నే - 'వాక్కు' అని బోధించాడు

**మంత్రము 15 : లోకాదిమగ్నింతమువాచ తస్మై యా ఇష్టకా యావతీర్వా యథా వా ।**

**స చాపి తత్ప్రత్యవదద్యథోక్తం అథాస్య మృత్యుః పునరేవా హ తుష్టః ॥**

భావము : యముడులోకమునకు ఆదికారణభూతమైన అగ్నిని గురించి నచికేతునకు చెప్పెను. యాగవేదికాది నిర్మాణమున ఎన్ని ఇటుకలు యేవిధముగ ఉండవలెనో, ఏవిధముగ యాగము చేయవలెనో, ఆ విషయమును సంపూర్ణముగ చెప్పెను. అంతట నచికేతుడు యముడు చెప్పిన దానిని ఆ తీరుననే మఱల చెప్పెను. ఆ శిష్యుని యోగ్యతకు యముడు సంతసించి యిట్లు పలికెను.

నచికేతునకు యముడు జగత్తుకు మూలమైన అగ్నిని వివరించాడు. అగ్నికి మూడు రకాల లక్షణా లున్నాయి. మానవ శరీరములో అగ్ని పావక, పవమాన, శుచి అనే మూడు రూపాలలో వుంటుంది.

పావకాగ్ని శరీరములో అఱుగుదలకు వుపయోగపడుతుంది. వంటకుకూడ వుపయోగపడుతుంది.

పవమానాగ్ని జ్ఞానాగ్ని. జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణం- అంటాడు గీతలో శ్రీకృష్ణపరమాత్మ. అనగా పవమానాగ్ని నీ కర్మసంబంధాలను దగ్ధము చేస్తుంది. హనుమంతుడు ' జ్ఞానీనాం అగ్రగణ్యమ్ ' కనుక అయన్ని పవమాన పుత్రుడు అంటాము. జ్ఞానాగ్నియొక్క లక్షణము యజ్ఞవిధానములో వుంటుంది. చాల అద్భుతమైన విషయాలను యజ్ఞము ద్వారా సాధించవచ్చు. పూర్వకాలములో అన్ని కోరికలను యజ్ఞము ద్వారా సాధించేవారు. పిల్లలు కావాలంటే పుత్రకామేష్ఠి యజ్ఞము, నీరు కావాలంటే వరుణయజ్ఞము మొదలగునవి చేసేవారు. రావణాసురుడు యజ్ఞము చేస్తుంటే రాముడే ఖంగారుపడతాడు. ఎందుకంటే రావణుడే కనుక దాన్ని పూర్తి చేస్తే; యింక అతన్ని నేను గెలవలేను అని. అందుకని రావణుడి యజ్ఞము జఱుగకుండ వుండేట్లు చూడమని చెబుతాడు. అంటే రాముడుకూడ యజ్ఞము జఱుగకుండా వుండేట్లు ప్రయత్నించాడు. రావణుడు చేసే ఆ యజ్ఞము అనేక అద్భుతాలను చేస్తుంది కనుక రాముడు దాన్ని ఆపటానికి ప్రయత్నించాడు. అలాగే మీరు కూడా పవమాన అగ్ని ద్వారా యజ్ఞమును పూర్తి చేస్తే చాల చమత్కారాలు జఱుగుతాయి. అలనాడు ఋషులు పొందిన ఫలితములనే మీరుకూడ పొందగలరు. ఇందులో సందేహము లేదు.

తర్వాత శుచి అనే అగ్నితో అనేక మహిమలను చేయవచ్చు. యోగులు యీ శుచి అనే అగ్నిని వరిస్తారు.

తర్వాత ఇక్కడ 'ఉవాచ' అని ఋషి ఒక మాటని ప్రయోగించాడు. ఉవాచ- అనగా పలికెను అని అర్థము. అగ్నిని పలికాడు యముడు. ఎందుకు అగ్నిని యిచ్చాడు అని అనకుండ పలికాడు అని అనే మాటని ప్రయోగించాడు ఋషి? ఎందుకంటే అగ్నే వాక్కు గనుక. లోకాది మగ్నిన్త మువాచ తస్మై - లోకాలకు ఆది యైనటువంటి అగ్నిని పలికాడుట యముడు నచికేతునితో. యఇష్టకా - దానికి ఇటుకలేమిటి? ఏ మట్టితో ఈ ఇటుకలు చెయ్యాలి? ఒక్కొక్క ఇటుక ఘనాకృతి ఎంత వుండాలి? యావతీర్వా - ఎన్ని ఇటుకలు పేర్చాలి?యథావా - ఏవిధముగ పేర్చాలి? సచాపి తత్ప్రత్యవద ద్యథోక్తం - యముడు ఈ విషయములను నచికేతుడుకి చెప్పి; తిరిగి అతనిచేత వాటిని పలికించాడుట.

ॐకారము గురుస్వరూపము. అలాగే యజ్ఞసమయములో వుపయోగించే 12 ఇటుకలుకూడ గురు స్వరూపమే. 12 ఇటుకలు పెట్టుకుంటే గురువుయొక్క పరిపూర్ణస్వరూపమును మీరు మీ యింట్లో పెట్టుకున్నట్లే. ఇటుకల సంఖ్య యజ్ఞములో చాల ప్రముఖపాత్ర వహిస్తుంది. సంఖ్యనిబట్టి ఫలితము వస్తుంది. మీకు కావల్సిన ఫలితమునుబట్టి యిటుకలు పెట్టుకోవాలి. ఎటువంటి హోమవిధి (హోమము అనగా అగ్నిలో వేసే పదార్థము అని) చేయాలి? అనేది తెలియాలి. ఏ పదార్థము వేస్తే యెటువంటి ఫలితము వస్తుంది? అనేది తెలియాలి.

పౌష్టికాహారలోపము వలన వచ్చే రోగములను తొలగించదానికి మీరు కష్టపడనక్కర్లేదు. ప్రతిరోజు ఆవుపిడకతో చేసిన యజ్ఞాగ్నిమీద ఎండిన ఫలములను ఉదయము రెండు, సాయంత్రము రెండు ఆహుతిగ వేస్తు, 60 రోజులు చేస్తే చాలు. ఫలితము వస్తుంది.

ఇక్కడ యింకో విషయముకూడ వున్నది. ప్రతి అవదత్- అనే మాటకు యిక్కడ వివరణ యిచ్చుకోవాలి. వాక్కు రావాలంటే మనిషిలో శ్వాస వుండాలి. శ్వాసవున్న తల్లిదండ్రులే పిల్లలకు జన్మనిస్తారు. దానితో పిల్లవానిలోకూడ శ్వాస వుంటుంది. అనగ తండ్రియొక్క ఉచ్ఛ్వాసనిశ్వాసలు కొడుకుకు ఉచ్ఛ్వాసనిశ్వాసలుగ వచ్చినాయి.

**అందుకనే ఉపనయనములో తండ్రి, కొడుకుకు బ్రహ్మోపదేశము చేస్తాడు. తండ్రే గురువుగా వుంటాడు. పూర్వకాలమునుండి భారతీయ సాంప్రదాయములో యిదే వున్నది.**

అయితే మధ్యకాలములో యోగవిద్య నష్టమై పోవడమువల్లన తండ్రికి ఆ శక్తి లేక ఆ శక్తి వున్న గురువుచేత ఉపనయనములో గాయత్రీ మంత్రమును బ్రహ్మోపదేశము చేయిస్తున్నారు. తండ్రికి ఆ శక్తి లేదుగనుక గురువు తండ్రికి అది చెపితే, తండ్రి కుమారునికి చెబుతాడు. ఇది సిగ్గుపడవల్సిన విషయము. అందుకేనేమో ఉపనయన సమయములో తలమీద గుడ్డ కప్పుతారు!! ద్విజత్వప్రాప్తికి తండ్రే గురువుగా వ్యవహరించేవారు వేదకాలములో. ఉపనయనము తర్వాత గురువుగారు శిష్యునిచేత మంత్రములను వల్లెవేయించేవారు.

గురువు ఒకసారి చెబుతాడు. శిష్యుడు రెండుమాఋులు పలుకుతాడు. తిరిగి గురుశిష్య లిద్దఋు ఆ మంత్రమును కల్సి వల్లెవేస్తారు. ఇది వేదములను నేర్చుకునే సాంప్రదాయము. ఎందుకిలా చేస్తారంటే వేదము శ్రుతివిద్య కనుక. సచాపి తత్ప్రత్యవదత్ – శబ్ద బ్రహ్మ స్వరూపుడైనటువంటి పుత్రుడు పుట్టడము అనే మాటకు అర్థము– వేదము విని నేర్చుకునేదికనుక గురువు చెబితే శిష్యుడు వింటాడు. దాన్ని యిద్దఋు తిరిగితిరిగి వల్లిస్తారు. అంటే వాక్కులోంచి వాక్కు పుట్టింది.

అథాస్య మృత్యుః పునరేవా హ తుష్టః–అప్పుడు నచికేతునకు బ్రహ్మవిద్యను బోధించిన యముడు చాల సంతోషించాడుట. పునరేవాహ – యముడు మళ్లీ యిలా అన్నాడుట.

తర్వాతి శ్లోకమునకు వెళ్లేముందు ఉపనిషత్తు మనకు చెప్పిన విషయములను ఒక్కసారి పునరాలోకనము చేస్తే – 1. సాధనలో ఆహారమును యెలా వుపయోగించుకోవాలి? అన్నది తెల్సికోవాలి. 2. జీవితములో మనకు సంబంధమున్న వ్యక్తులు వారు మనకు యేమివ్వాలి? తెలుసుకోండి. వారి దగ్గఋనుండి అది తీసుకోండి. అలాగే దీనితోపాటు మీరు వారికి యివ్వవల్సినది తెల్సుకోండి, అది యివ్వండి. ఇవి రెండు మనకు ఆచరణీయాలుగా చెప్పబడ్డాయి.

## త్రేతాగ్నులు

పావక, పవమాన, శుచి అనే మూడు అగ్ను లున్నాయి.

పావక – భౌతిక అగ్ని (Fire by Friction)

పవమాన – జ్ఞానాగ్ని (Solar Fire)

శుచి – కారణాగ్ని (Electric Fire)

డబ్బు లేక వనరులు కావాలి అనుకుంటే – శుచి అనే అగ్నితో వస్తాయి.

5జ్ఞానేంద్రియాలు+5కర్మేంద్రియాలు+మనస్సు+బుద్ధి= 12. అవే 12 ఉపనిషత్తులు. అవి నేర్చుకోండి. అవే 12 ఇటుకలు. వాటిని వుపయోగించుకోవాలి. వాటిని మన గురువు యెలా వుపయోగించుకున్నాడో మనమూ అలానే వుపయోగించు కుంటాము. అందుకనే 12 ఇటుకలు పెట్టి, 5 ఆవునేతి దీపాలను 5 అగరబత్తీలతో గాయత్రిమంత్రమును వుచ్చరిస్తూ వెలిగిస్తేనే కఠోపనిషత్తులో చెప్పబడిన ప్రయోగాలు చెయ్యగలము.

## 'నచికేతాగ్ని - రత్నమాల' లను అనుగ్రహించిన యముడు

**మంత్రము 16 : తమబ్రవీత్ప్రీయమాణో మహాత్మా వరం తవే హాద్య దదామి భూయః ।**

**తవైవ నామ్నా భవితాయ మగ్నిః సృఙ్కాం చేమా మనేక రూపాం గృహాణ ॥**

భావము :- మహాత్ముడగు యముడు సంతుష్టుడై నచికేతునితో యిట్లు పలికెను. నేనిపుడు నీకు మఱియొక వరమును యిచ్చెదను. ఈ అగ్ని నీపేరిటనే యీ లోకమున ప్రసిద్ధమగును. చిత్ర వర్ణము గల యీ రత్నమాలను (అనేక రూపములు గల జ్ఞానమును మాల అనియు చెప్పవచ్చును) గ్రహింపుము.

**భారతీయ ఆధ్యాత్మికత ఎలా జీవించాలి? అని చెప్పే అద్భుతమైన విద్య.**

జన్మ, పునర్జన్మగురించి, కర్మసిద్ధాంతముగురించి చెప్పే మనమీద; వాటిగురించి అవగాహన లేని బ్రిటీష్‌వారి సామ్రాజ్యము ఏర్పడింది. దానివలన మనము అనేక జన్మలబట్టీ నేర్చుకోవల్సిన సాధనావిధానమును పూర్తిగ మర్చిపోయాము. ఉపనిషత్తులు జన్మపరంపరలు తెల్సుకునేందుకు చదవాలితప్ప ముక్తికోసము కాదు. మనము అనుకునే ముక్తి, ఋషులు ఉపనిషత్తులలో చెప్పిన ముక్తి ఒకటి కాదు. జీవితమును ఎదుర్కొనలేక పిఱికివారిలాగ వుండి, ఆధ్యాత్మికతలోకి వచ్చి ముక్తి కావాలి అంటేమాత్రము ఆధ్యాత్మికజగత్తులోకి రావడము వృథా. ఎందుకంటే ముక్తి అనేది మీరు యిప్పటికే పొంది వున్నారు అని ఉపనిషత్తులు చెబుతాయి.

ఆధ్యాత్మికవిద్య ఎలా జీవించాలి? అనేది చెబుతుంది. ఋషులు చెప్పినదే అది. దాన్ని మర్చిపోయాము.

ముక్తిగురించి చెబుతూ –నాయమాత్మా బలహీనేన న లభ్యతే– బలహీనులకు ఆధ్మాత్మికవిద్య లభించదు అంటాడు జగద్గురువు.

ఎన్ని తెలివితేటలు వున్నా; ఆధ్యాత్మిక ప్రవచనములు ఎన్ని విన్నానన్నాకూడ మీకు ఆధ్యాత్మికతవిద్య లభించదు. ఆధ్యాత్మికతలోకి ప్రవేశించడానికి మీరు కఠోపనిషత్తులో చెప్పబడిన ఒక సాధన చేసుకోవాలి. ఆ సాధన చేసుకునే శ్రీరమణులు రమణమహర్షిగా మారాడు. అదే మరణము తర్వాత యేమిటి? లేదా నేను యెవరు? అనే సాధన. ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత యెలా వుంటాడు? అది తెలియాలంటే ముందు మీకు అమృతాసనము(శవాసనము) వెయ్యడము రావాలి.

## అమృతాసనము - సువర్ణవిద్య

అమృతాసనము(శవాసనము)వేస్తున్నప్పుడు చనిపోయిన వ్యక్తియొక్క మానసికస్థితి వుంటుంది. అతను ఎలా వుంటాడు? అతను ఏమి ఆలోచించడు. ఏబంధము లేదు. ఏ పని చెయ్యడు. ఆ స్థితినే అమృతాసనస్థితి అంటారు. రాత్రి పడుకునే ముందు ఆలోచనారహిత, ఏ కోరికలు లేని స్థితిలోకి వెళ్లి పడుకోండి. అయితే అమృతాసనము వెయ్యకూడదు. అది వేయబడదు. ఆ స్థితిలోకి వెళ్లాలి. అమృతాసనము సరిగా వేస్తే 22 రకాల రోగములు తగ్గిపోతున్నాయి అని యీనాటి వైద్యులు చెబుతున్నారు. అది వేసినవారు అన్ని చింతలనుండి దూరమౌతారు.

**మనిషి పూర్తి విశ్రాంతి తీసుకుంటే అతని కాలేయవ్యవస్థ, చిన్నప్రేవులు మొదలైన శరీర భాగములలోని కణములు; అవి యెంత అమృతత్త్వమును కలిగిన కణములుగా అభివృద్ధి చెందుతాయో మన ఋషులకు తెల్సినంతగా యీనాటి శాస్త్రవేత్తలకు తెలియదు. ఇది ఆధ్యాత్మికవిజ్ఞానముయొక్క పరాకాష్ఠ. నువ్వు అమృతాసనము సరిగ వేసికో గలిగితే, ఆ విధానము నీకు పరిపూర్ణముగా తెలిస్తే సృష్టిలో నువ్వు ఎదుర్కోలేనిదంటూ యేది వుండదు. నువ్వు సర్వశక్తిమంతుడ వౌతావు.**

అయితే అది అంత తేలికా? తేలిక కాదు. దాన్ని చేసి చూస్తే, నిజము తెలిసి చేస్తే తేలికే. నువ్వు రాత్రి పడుకునే ముందు అమృతాసనము వేస్తే నీకు యిన్ని లాభాలు వస్తాయంటే, అది చెయ్యలేకపోవడము యెంత దురదృష్టమో చూసుకోండి. ఈ సాధన చెయ్యడానికి నిత్యజీవితములో మీరు యే పనులు మార్చుకోవల్సిన పని లేదు. పడుకునేముందు చనిపోయేవ్యక్తి యెంత నిశ్చింతగ, యెంత హాయిగ, బాధ్యతారహితముగా వుంటాడో అలా వుండాలి. ఆ నిశ్చింత కలిగిన స్థితిలో నీకు వచ్చే అనుభూతులన్నీ కఠోపనిషత్తులో చెప్పబడుతున్నాయి. ఈ ఉపనిషత్తు నచికేతునిదే కాదు. మీది కూడ.

### నిద్రాస్థితిని వుపయోగించుకోవడమే కఠోపనిషత్తులో చెప్పబడ్డ విద్య.

నచికేత-యమధర్మరాజ సంవాదము ప్రతిరాత్రి మీరుకూడ చేసుకోగలరు. దీనికి పెద్ద నిరూపణ యేమిటంటే శాస్త్రవేత్తల జీవితచరిత్రయే. వారు చెప్పేదేమిటంటే మేము కనిపెట్టిన ప్రతి వస్తువు, యంత్రము మాకు నిద్రావస్థలో అవతరించినదే అని. అంతేతప్ప అది మా ప్రయోగమువలన వచ్చినది అని మేము అనుకోవటము లేదు అనికూడ స్పష్టముగా చెప్తున్నారు. అంటే నిద్రావస్థలో వారు ఒక విశేషమైన మానసికస్థితిలో నిద్రిస్తూ వుంటే వారి సమస్యకి తగిన పరిష్కారము లభించేది.

ఎడ్గర్‌కేసి అనే అద్భుతమైన వ్యక్తి యీ స్థితిలో వుండే సుమారు 3,000 మంది వ్యక్తుల పూర్వజన్మ వృత్తాంతములను పూర్తిగ పరిశీలించి వారికి వచ్చిన రోగములు, కష్టములు, మానసికస్థితిలో వుండే లోపాలు అన్ని సరిచేశాడు. మెనీమేన్షన్స్ అనే పుస్తకములో ఈ 3000మంటికి జన్మజన్మల పరంపరలో యేమి జరిగిందో; యెలా జరిగిందో చెబుతాడు. హిట్లర్ బ్రతికున్న కాలములో అమెరికా ప్రెసిడెంట్ ఆయన్ని తన దగ్గఱకు పిలిపించుకుని ఆయన జ్ఞానమును వుపయోగించుకుని హిట్లర్‌యొక్క అనేక జన్మల వృత్తాంతమును చెప్పించుకుని, అతను యేమి చెయ్యబోతున్నాడో; దానికి విరుద్ధముగా వీరు యేమి చెయ్యాలో ఆలోచించి యుద్ధవ్యూహమును పన్నారు. ప్రపంచయుద్ధములలో కర్మసిద్ధాంతము ద్వార అనేక చమత్కారములు జరిగాయి. ఇన్ని చమత్కారములు చేసిన ఎడ్గర్‌కేసీకూడ పడుకుని అచేతనస్థితిలోకి వెళ్లేవాడు. నిద్రలో అందరి జీవితాలయొక్క పరంపర, ప్రారబ్ధకర్మలు అతనికి చాల స్పష్టముగ కనిపించేవి. ఆయన చేసింది కఠోపనిషత్తుయొక్క ప్రయోగాత్మక కర్మ. ఈ ఉదాహరణను బట్టి 'నువ్వు పూర్తిగా విశ్రాంతి తీసుకుని పూర్తిగా నీ భౌతిక చేతనత్వమును పోగొట్టుకోగలిగితే నీకు సర్వజ్ఞత్వము వచ్చేస్తుంది' అని తెలియడములేదు! శాస్త్రవేత్తలు కూడ మేము మా లక్ష్యదిశలో పనిచేసి అలసిపోయి పడుకుంటే నిద్రలో యేదో జరిగి, మా సమస్యకు పరిష్కారము లభించేది అని చెప్పారు.

ఒక శాస్త్రవేత్త ఒక కల గన్నాడు. ఆ కలని వెంటనే కాయితము మీద వ్రాశాడు. దాన్ని ఒక వ్యాసముగా వ్రాసి పత్రికలో ప్రచురించాడు. ఆ వ్యాసములో చెప్పబడ్డ విషయమునకే ఆయన తర్వాత నోబుల్ బహుమతిని పొందాడు. అంటే అతను నిద్రలో దర్శించినదానికి అక్షరరూప మిచ్చాడు. దానితో ఒక గొప్ప సత్యమును కనుగొన్న కారణముచేత నోబుల్ బహుమతిని పొందగలిగాడు. నిద్రాస్థితియొక్క చమత్కారములు అలానే వుంటాయి అని దీన్నిబట్టి అర్థమవుతుంది.

## జాగరూకస్థితిలో మృత్యువును పొందిన నచికేతుడు

మెలకువగా వుండే చేతనత్వ స్థితి ధ్యానస్థితి. కానీ మనము మెలకువగా వుండి ధ్యానము చెయ్యలేము. అలా చేస్తే నువ్వు యముని దగ్గఱికి వెళతావు. దానికోసము బాహ్యశరీర స్మృతిని పూర్తిగా కోల్పోవాలి. కానీ జాగరూకత వుండాలి. అప్పుడు ధ్యానస్థితిలో సరైన ఫలితములను పొందగలుగుతాము.

మెలకువగ వుండి పనులన్నీ చేస్తేకూడ విశ్రాంతిగ వుంటాము. ఎంత విశ్రాంతిగ వుంటాము? చనిపోయిన వ్యక్తి ఎంత బాధ్యతారహితముగ, నిర్లక్ష్యముగ, ఆలోచనారహిత స్థితిలో వుంటాడో అంత. అలాంటి ఆలోచనానస్థితికి నచికేతుడు వెళ్లాడు. అలా వెళ్లడానికి ఆయనకి మూడురాత్రులు పట్టింది. ఆ మూడు రాత్రులు యీ భౌతిక చేతనత్వములో లేడు. మృత్యువును పొందిన చేతనత్వస్థితిలోకి నచికేతుడు వెళ్ళాడు? ఎలా వెళ్లాడు? ఏ ఆలోచనలతో వెళ్లాడు?

' మా నాన్న నాకు, తండ్రి మఱియు గురువు. మఱి ఆయన నన్ను యముడికి యెందుకు దానమిచ్చాడు? అని ఆశ్చర్యపోతాడు. నేను చాల విషయములలో ప్రథముడిని, కొన్ని విషయములలో మధ్యముడిని. కనిష్ఠుడినిమాత్రము యెందులోను కాను. మఱి నన్ను యెందుకు యముడికి దాన మిచ్చాడు?' అన్న ఆలోచన వస్తుంది.

ఆ మానసికస్థితి వుంటే అప్పుడు మీరు మెలకువగా వున్నాకూడ ధ్యానస్థితిలోకి వెళ్ళగల్గుతారు.

పైన చాలాచోట్ల చెప్పబడిన గురు–శిష్యుల సంబంధము యీనాటి మానవుడు మర్చిపోయాడు. నిజమైన శిష్యుడు గురువుయొక్క కోరిక గురువు చెప్పకుండానే ఊహించుకుని తెల్సుకోగలగాలి. అది ప్రథమస్థితి శిష్యుని స్థాయి. నచికేతుడు ప్రథమస్థితిలో వున్నవాడు. ఆధ్యాత్మికవిషయములలో ఈ ప్రాథమిక సూత్రములను గుర్తుంచుకోండి. ఇది ఆత్మవిద్య నేర్చుకునేవారు జీవించే విధానము.

ఒకవేళ నేను నా గురువు చెప్పినది ముందే అవగాహన చేసుకోలేకపోతే ఆయన చెప్పింది వెంటనే చేస్తాను. కాబట్టి నేను మధ్యమస్థితిలో వున్నాను. నేను కనిష్ఠుడిని కాదుగదా? మఱి నా తండ్రి యముడికి యెందుకు దాన మిచ్చాడు? ఏ ఉద్దేశ్య పూర్తికోసము నన్ను యముడికి యిచ్చాడో తెలియలేదు అని అనుకుంటాడు నచికేతుడు. అనుకున్న తర్వాత మృత్యువుకు అధీనమౌతాడు. సరే యముడికి దాన మిచ్చాడుకనుక, యమపురికి వెళితే ఆయన అక్కడ లేడు. మూడురోజులపాటు యమపురిలో నిరాహారముగ వున్నాడు.

**1. ప్రశ్న :- సాధకునికి బ్రహ్మవిద్య ప్రాప్తి యెలా సంభవము?**

జవాబు:- ఆత్మవిద్య నేర్చుకోదలచిన విద్యార్థి చనిపోయిన వ్యక్తియొక్క మానసికస్థితిని కలిగివుంటూ; నిరాహారముగ మూడురోజులపాటు ద్రవాహారముతో వుండాలి. అప్పుడు గురువు బ్రహ్మవిద్యను బోధిస్తాడు. సాధకునికి బ్రహ్మవిద్య ప్రాప్తిస్తుంది.

**2. ప్రశ్న :- బ్రహ్మవిద్యా ప్రాప్తికి ఋషు లందించిన సాధనేది?**

జవాబు:- బ్రహ్మవిద్యా ప్రాప్తికేమి కావాలో ఋషులకి తెల్సు. దానినే వారు ఒక సాధనగా అందించారు. ఆ సాధనను వారు చేసి, మనకుకూడ అందించారు. ఆ సాధన యేమిటంటే –

మన ఋషులు రాత్రిపూట పడక ప్రక్కనే రాగిచెంబులో నీరు పెట్టుకుని పడుకుని; చనిపోయిన వ్యక్తియొక్క మానసికస్థితిలో నిద్రావస్థలోకి ప్రవేశించి అలా నిద్రలోకి జాఱిపోయేవారు. అమృతాసనస్థితిలోకి ప్రవేశించేవారు. తర్వాత ఆజ్ఞాచక్రములోకి ప్రవేశించి జ్యోతి దర్శనముకోసము ఉదానవాయువుని అక్కడికి పంపేవారు. దానితో వారికి మెల్లగా జ్యోతి దర్శన మయ్యేది. దానితో అఖండ జ్ఞానమును పొందేవారు. అక్కడ అంత సాధన జఱిగేది. ఆ సాధనా ఫలితముగా రాగిచెంబు బంగారుచెంబుగా

మాఱేది. మఱ్నాడు వుదయము నిద్ర లేస్తూనే ఆ రాగిచెంబులోని నీటిని త్రాగేవారు. అంటే ఋషులు అమృతాసనస్థితిలో పడుకోవడము ఒక సాధనైతే, దాని ప్రభావముచే రాగిచెంబు బంగారుచెంబుగా మాఱడము రెండవ సాధన. అమృతాసనస్థితిని పొందుట, సువర్ణవిద్య సాధించుట అనే రెండు సాధనలు ఏకకాలములో జఱిగేవి.

3. ప్రశ్న :- అమృతాసనస్థితి పొందటానికి గురుదేవులు శ్రీరామశర్మఆచార్యగారు(హరిద్వార్, యు.పి) అందించిన అద్భుత సాధనేది?

**జవాబు:- దీనిని పూజ్యగురుదేవులు శ్రీరామశర్మఆచార్యగారు "ప్రతి రోజు క్రొత్త జన్మ; ప్రతి రాత్రి క్రొత్త మృత్యువు" అనే సాధనగా అందించారు.**

దీనికోసమే నేనుకూడ మిమ్మల్ని రాత్రి రాగిచెంబులో నీరు పెట్టకుని త్రాగమన్నాను. అది సువర్ణవిద్యకు నాంది. ఎప్పుడో అప్పుడు మీ చెమట అందులో పడి ఆ రాగిచెంబు బంగారముగ మారుతుంది. ఇది జరుగుతుందా? జరుగుతుంది. దానికి ఒక ఉదాహరణ రమణమహర్షి, ఆయన శిష్యుడు గణపతిముని.

## రమణమహర్షి - గణపతిముని

రమణమహర్షి శిష్యుడు 'కావ్యకంఠగణపతి ముని'. రమణమహర్షి కార్తికేయుని అవతారమైతే, గణపతిముని గణపతి అవతారమని చాలామంది అభిప్రాయము. కొన్ని విశేష పరిస్థితులలో " ఉమా సహస్రము" వ్రాయడానికి గణపతిముని తిరువణ్ణామలైలో రమణుని సన్నిధిలో కూర్చున్నాడు. అయితే మూడు రోజులలో దాన్ని పూర్తిచేయలేకపోతాడు. అపుడు రమణమహర్షి; ఆయన చెప్పింది వ్రాయడానికి ఐదుమందిని కూర్చోబెట్టి, తన శక్తి ప్రభావముచేత ఆ పుస్తకమును గణపతిముని చేత పూర్తి చేయిస్తాడు. అది అత్యంత శక్తివంతమైన స్తోత్రము. అది పూర్తయిన తర్వాత గణపతిమునికి శిరస్సులో విపరీతమైన వేదన కలిగింది. అయితే అది రమణుని దయవలన తగ్గింది. రమణమహర్షి – గణపతిమునిని 'నాయన!!' అనికూడ అనేవారు. 'నాయన' పేరుమీదనే గణపతిముని ఆత్మకథ విడుదలయ్యింది. ఆయన తెలుగువాడే. ఉమాసహస్రము అనే ఆ పుస్తకము వ్రాయడము పూర్తయిన తర్వాత గణపతిముని మంచినీరు త్రాగిన రాగిచెంబు బంగారముగా మారిపోయింది. ఈ కాలములోనే వ్యక్తియొక్క చెమట రాగిని బంగారముగ మార్చింది. విధానము కఠోపనిషత్తులో చెప్పబడినదే. ఆ సాధన చేస్తుంటే 'చనిపోయేవాడివి నువ్వు కాదు. ఈ శరీరము నువ్వు కాదు, ఇంద్రియములు నువ్వు కాదు. వీటన్నింటికి అతీతముగ –అణోపిసన్నవ్యయాత్మ– నువ్వు ఆత్మవి'. అనేది నీకు నిద్రలో అనుభూతికొస్తుంది. కాని, దాన్ని నిద్రలో అనుభూతి చెందటానికి నువ్వు సిద్ధముగ లేవు. అ సాధనాత్మకమైన కోణములో ఆలోచించడము లేదు. నిద్రాస్థితిని, జాగరూకతలో నిరంతరము అనుభవిస్తున్న వ్యక్తి రమణమహర్షి, గణపతిమునికికూడ శాస్త్రవేత్తలకి నిద్రాస్థితిలో జరిగినదే జరిగినది. రమణమహర్షి వున్న స్థితినే నేటి వైద్యులు రిలాక్సేషన్ రెస్పాన్స్ అన్నారు.

## ఉచ్చారణా స్వరూపాగ్ని 'నచికేతాగ్ని'

**మంత్రము 15 : లోకాదిమగ్నిన్తమువాచ తస్మై యా ఇష్టకా యావతీర్వా యథా వా ।**

**స చాపి తత్ప్రత్యవద ద్యథోక్తం అథాస్య మృత్యుః పునరేవా హ తుష్టః ॥**

భావము :- యముడు లోకమునకు ఆదికారణభూతమైన అగ్నినిగురించి నచికేతునకు చెప్పెను. యాగవేదికాది నిర్మాణమున ఎన్ని ఇటుకలు, ఏవిధముగ వుండవలెనో, ఏవిధముగ యాగము చేయవలెనో ఆ విషయమును సంపూర్ణముగ చెప్పెను. అంతట నచికేతుడు యముడు చెప్పిన దానిని ఆ తీరుననే మఱల చెప్పెను. ఆ శిష్యుని యోగత్యకు యముడు సంతసించి యిట్లు పలికెను.

పూజ్య గురుదేవులు శ్రీరామశర్మఆచార్య 3 సంవత్సరాలపాటు ఒక విశేషమైన సాధన చేశారు. అది పంచవీరభద్ర సాధన. ఈ సాధనలో ఆయన ఐదురకాల చేతనత్వముల మీద ప్రయోగము చేశారు. ఆ చేతనత్వములు ఏవి?

**1. రాజకీయవేత్తలు. 2. వ్యాపారస్తులు. 3. శాస్త్రవేత్తలు. 4. కళాకారులు. 5. ఉపాధ్యాయులు.**

ఆయన చేసిన ప్రయోగమునే ఒక యజ్ఞప్రక్రియగ అందించారు. 12 ఇటుకలు పెట్టి 5 దీపాలను 5 అగరబత్తీలతో గాయత్రిమంత్రమును వుచ్చరిస్తూ వెలిగించి మీరు ప్రపంచమును నియంత్రించవచ్చు. దాన్ని గురుదేవులు దీపయజ్ఞముగ అందించారు. అది కఠోపనిషత్తుయొక్క ప్రయోగాత్మక విధానము. ఈ యజ్ఞప్రక్రియ చేసుకుంటూ వెళితే మీరు మెల్లమెల్లగా రాత్రి నిద్రపోయేటప్పుడు సమాధిస్థితికి చేరుకుంటారు.

మంత్రము 16 : తమబ్రవీత్ప్రీయమాణో మహాత్మా వరం తవే హద్య దదామి భూయః ।

తవైవ నామ్నా భవితాయ మగ్నిః సృజ్కాం చేమా మనేక రూపాం గృహాణ ॥

భావము :- మహాత్ముడగు యముడు సంతుష్టుడై నచికేతునితో యిట్లు పలికెను. నేనిప్పుడు నీకు మతియొక్క వరమును యిచ్చెదను. ఈ అగ్ని నీ పేరిటనే ఈ లోకమున ప్రసిద్ధ మగును. చిత్రవర్ణముగల ఈ రత్నమాలను (అనేక రూపములు గల జ్ఞానమను మాల అనియు చెప్పవచ్చును) గ్రహింపుము.

ఎప్పుడైతే యముడు ఈ యజ్ఞవిద్యగురించి నచికేతునితో చెప్పాడో అతడు దాన్ని తిరిగి యమునికి అప్పజెప్పాడు. యముడు సంతోషించాడు. రెండు వరాలు ఇప్పటికే యిచ్చాను. ఇప్పుడు యింకోటి యిస్తాను అంటాడు. పంచవీరభద్ర సాధన లేక పంచాగ్నివిద్య యీనాటినుండి నచికేతాగ్ని అనే పేరుతో పిలువబడుతుంది అన్నాడు. దానితోపాటు అనేక రంగుల గల మాలను యిచ్చాడు.

ఈ జగత్తులోని రూపాల వునికి అంతయు ఒక హారంగా కూర్చబడి యున్నది. ఇందు అనేక వర్ణాలు కలవు. వర్ణము లనగా అనేక రంగులు; అనేక అక్షరాలు, అనేక ధ్వనులు. ఈ జగత్తంతయు రంగులద్వారాను; ధ్వనులద్వారాను, వాని అర్థముల ద్వారాను తెలియబడును. అర్థాలు ధ్వనులద్వారా తెలియబడును. అంటే యిక్కడ యముడు నచికేతునకు అనుగ్రహించిన శక్తి యేమనగా – ధ్వనులను లేదా శబ్దాలను గ్రహించి, వాని అర్థాన్ని వ్యాఖ్యానించగల శక్తి. అటులనే రంగులను, రూపాలను వ్యాఖ్యానించగల శక్తికూడ యిచ్చాడు. సూక్ష్మంగ చెప్పాలంటే నచికేతునకు యముడు యిచ్చినది 'అ'కారాది'క్ష'కారాంతాలైనటువంటి వాటితో గ్రుచ్చబడిన అక్షమాల లేక జపమాల. జపమాల సరస్వతీ స్వరూప మని చెబుతారు. అంటే మాలరూపములో అక్షరముల మాలనే యంత్రాంగరూపంగా యిస్తున్నాను అని అన్నాడు యముడు. అంటే యికనుండి నచికేతా! నువ్వేది మాట్లాడినా అది మంత్రమే అవుతుంది అన్నాడు యముడు. ఉచ్చారణా స్వరూపమైన అగ్ని యేదైతే వున్నదో అది నీ పేరనే నచికేతాగ్ని అని పిలువబడుతుంది కనుక ఈ చిత్రవర్ణమాలను స్వీకరించు అని అనుగ్రహిస్తాడు యమదేవుడు నచికేతునకు.

మంత్రము 17 : త్రిణాచికేత స్త్రి భిరేత్య సన్ధిం త్రికర్మకృత్తరతి జన్మ మృత్యూ ।

బ్రహ్మజజ్ఞం దేవ మీడ్యం విదిత్వా నిచాయ్యే మాం శాన్తి మత్యన్తమేతి ॥

భావము :- నచికేతాగ్నిని మూడుమాఱులు ఆరాధించు మానవుడు తల్లి తండ్రి గురువుల అనుమతిని పొంది యజ్ఞ, అధ్యయన దాన రూప కర్మలను చేయుచు జనన మరణములను అతిక్రమించును. ఆ మానవుడు బ్రహ్మవలన పుట్టి, జ్ఞానవంతుడు, సర్వజనస్తుత్యుడు అగు అగ్నిదేవుని శాస్త్రజ్ఞానమువలన గ్రహింపవలెను. ఆత్మభావమున చూడవలెను. ఈవిధముగ పరిశ్రమించిన వాని బుద్ధియందే ప్రత్యక్షమగును. అత్యధిక శాంతిని (శాశ్వత సుఖమును) పొందును.

నచికేతాగ్ని హోమమును మూడు స్థాయిలలో చేయాలి. భౌతికముగ మూడు చరణములలో చెయ్యాలి. 12 ఇటుకలు పెట్టి, 5 ఆవునేతి దీపాలను 5 అగరబత్తీలు పెట్టి గాయత్రిమంత్రమును ఉచ్చరిస్తూ వెలిగించాలి. త్రికర్మకృత్ – ఇక్కడ మూడు కర్మలు చేశాము. భౌతికముగ నేర్చుకున్నది మనసులో ధారణ చేయాలి. భౌతికమైన విద్యావిధానములో లాగానే యిదికూడ యిక్కడ చెయ్యాలి. ఎలా ధారణ చేస్తారు?

- **యజ్ఞకుండమునకు అమర్చిన 12 ఇటుకలు మనిషి శరీరములోని 12 రాశులకి లేక 12 భాగాలకి ప్రతీకలు.**

కనుక ఆ 12 ఇటుకలనీ మీ శరీరములో ఆపాదించుకోవాలి. ఎలా?

**హోమకుండమునకు రెండు వరుసలలో ఆఱు, ఆఱు యిటుకలు వుంటాయి. అందులో క్రింద వున్న 5 ఇటుకలు 5 జ్ఞానేంద్రియములకు ప్రతీక. ఇంకో ఇటుక మనుస్సునకు. మొత్తము ఆరు ఇటుకలు.**

జ్ఞానేంద్రియాలతో మనస్సు కల్సి వుండకపోతే జ్ఞానముండదు. రాదు. ఆధ్యాత్మికతలో వున్న చమత్కారాలన్నీ గూడ ఈనాడు సినిమాలలో వస్తున్నాయి. అయితే దురదృష్ట మేమిటంటే – జ్ఞానమున్నవారు సినిమాలు చూడరు; సినిమాలు చూసేవారికి ఈ జ్ఞానము వుండదు. జ్ఞానేంద్రియములు, మనస్సుతో కలవకపోతే యేమి జరుగుతుంది? ఉదాహరణకు మీ యెదురుగ యెవరో మీకు తెల్సిన ఒకాయన వచ్చాడు. మీరు అటే చూస్తున్నారుకాని, ఆయన్ని గుర్తించలేదు. దీనికి కారణము యేమిటంటే మీ కళ్లు మనస్సుతో అనుసంధానము చెయ్యబడలేదు. అలాగే ఒక్కొక్కసారి మీరు యెదుటివారు చెప్పే మాటలను వింటూనే వుంటారు. కాని వారు చెప్పినది మీకు అర్థము కాదు. ఎందుకంటే మీ చెవులు, మనసుతో ఓతప్రోతమవ్వలేదు. అలాగే మిగిలిన యింద్రియములను కూడ అర్థము చేసుకోవచ్చు. కఠోపనిషత్తు అద్భుతమైనది. దాన్ని మూలపదేశాము మనము. దానిలో అనేక విషయములు, సాధనలు చెప్పబడివున్నాయి. ఆ చెప్పబడిన విషయములను, సాధనలను అర్థము చేసుకుంటే సాధనలో అతి వుచ్ఛస్థితికి చేరుకోగలము.

## త్రయీవిద్య - ఓంకార సాధన

ఇంక ఉపనిషత్తులో మూడువిధములుగ అగ్నిని ఉపాసన చేస్తే 'తరతిజన్మమృత్యూ' అప్పుడు జన్మమును, మృత్యువును తరించుచున్నావు అని వున్నది. బాల్యము, కౌమారము, యౌవనము మున్నగువానిచేత నీవు బద్ధుడవుగావు. వయస్సునుబట్టి మనసులో కలిగే వికారములు నిన్నంటుకోవు. ముసలితనము వచ్చినప్పుడుగూడ నువ్వు అదేవిధముగ వుంటావు. క్లుప్తముగ నువ్వు జన్మమృత్యువులకు అతీతముగా వుండి తరిస్తావు అని వరమిచ్చాడు యముడు నచికేతునకు.

అంటే యేమి జరుగుతుంది? బ్రహ్మమునుండి పుట్టినవాడు బ్రహ్మ. బ్రహ్మనుండి జీవుడు జన్మించాడు. ఇక్కడ ఒక త్రయీవిద్య చెప్పబడింది. అలాగే వ్యక్తిగతంగ నువ్వే లోకములో వుంటున్నావో, ఆలోకసమాహార ప్రజ్ఞలోకి నీ ప్రజ్ఞ లీనమైపోవాలి.

కంఠంతో ఉచ్చరించి చెవితో వినడం శ్రుతివిద్య. ఆ శ్రుతివిద్యే నాచికేతాగ్నివిద్యగా యిక్కడ చెప్పబడింది. వేదాలకు ఆదికారణమైనది ఓంకారం. దాన్ని వినడానికి ముందు ఉచ్చరించాలి. ఓంకారాన్ని ఏవిధంగ ఉచ్చరించాలి? 3 స్థాయిల్లో ఉచ్చరించాలి. అందు మొదటగా మీ కంఠంకంటె తక్కువస్థాయిలో వున్న శ్రుతిలోను, తర్వాత కొంచెం పెంచి, తర్వాత మతీకొంచెం హెచ్చుస్థాయిలోను ఉచ్చరించాలి.

### 1. ఓం కార ప్రథమోచ్ఛారణా స్థాయి

**కంఠములోనుండి ఓంకార ధ్వని మంద్రస్థాయిలో వస్తే దాన్ని 'ధుహానాధేనుః' సరస్వతీదేవిగా వర్ణించారు ఋషులు. ఎప్పుడైతే మీ ప్రజ్ఞ, సరస్వతీదేవిలో మేలుకొంటుందో ఆ స్థితినే 'పాడిఆవు' అన్నారు.**

### 2. ఓంకార ద్వితీయోచ్ఛారణా స్థాయి

**తర్వాతది మీకంఠధ్వని యేదైతే వున్నదో దానితో వుచ్చరించే ధ్వని. దీనినే నంది లేక నందిని అన్నారు ఋషులు. అనగా ఈశ్వరుని వాహకమైనటువంటి కంఠధ్వని. దీనినే ఋషభము అని, ఋగ్వేదము అని కూడ పిలుస్తారు. దీనినే నందినీధేనువుగా రఘువంశములో కాళిదాసు వర్ణించారు. నందినీధేనువునే సంతానప్రాప్తికొఱకు దిలీపమహారాజు, ఆయన భార్య సుదక్షిణ సేవించారు. రెండవరకమైన ఓంకారమును మామూలు కంఠధ్వనితో వుచ్చరించాలి.**

### 3. ఓం కార తృతీయోచ్ఛారణా స్థాయి

**మూడవది మామూలు శ్రుతికన్నా పైనున్న శ్రుతితో ఓంకారమును ఉచ్చరించుట.**

ఈవిధముగ ఓంకారమును ముమ్మారు ఉచ్చరించుట అనగ- భౌతికజీవితానికి ఒకటి, శక్తిమయ ప్రపంచానికి రెండవది, ప్రజ్ఞాలోకమునకు సంబంధించినది మూడవది వున్నాయి. మూడవరకమైన ఓంకార వుచ్చారణవలన సాధకుడు 'నేను' అనే ప్రజ్ఞలోకి ప్రవేశిస్తాడు. ఈ ప్రజ్ఞయే ఓంకారముయొక్క వెలుగు.

మూడురకములైన కర్మలగురించి చెబుతూ భౌతికజగత్తులో శరీరముతో చేసే సేవలు, సహాయము మొదలగునవి మొదటి రకము కర్మలు; మనసుతో యితరుల మంచిని కోరడము, ప్రేమపూరిత దృక్పథమును కలిగివుండటము రెండవరకమైన కర్మలు; వాక్కుద్వారా చేసే సత్కర్మ మూడవరకమైనది. ఈమూడు రకములైన కర్మలు యెవరైతే చక్కగ ఆచరిస్తారో వారు 'తరతిజన్మమృత్యూ' జన్మమును, మృత్యువును దాటుతారు.

## నాచికేతాగ్నిహోత్రము

మంత్రము 18 : త్రిణాచికేత స్త్ర యమేత ద్విదిత్వా య ఏవం విద్వాన్ చినుతే నాచికేతమ్ ।

స మృత్యుపాశాన్పురత: ప్రణోద్య శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥

భావము :- ఏ త్రిణాచికేతుడగు విద్వాంసుడు ఈ త్రయమును (ఎన్ని ఇటుకలు ఉండవలెను? ఏ విధముగ వుండవలెను? ఏవిధముగ అగ్నిహోత్రము చేయవలెను?) గ్రహించి నాచికేతాగ్ని హోత్రమును చేయునో, అతడు అధర్మ అజ్ఞానరూప మృత్యు పాశములను మరణమునకు ముందే విడిచిపెట్టి యెటువంటి దు:ఖము లేనివాడై స్వర్గలోకమున శాశ్వత సుఖమును పొందును.

### 1. జ్ఞానేంద్రియములు + మనస్సు కలిసి 6 ఇటుకలు

జ్ఞానేంద్రియములు మనస్సుతో కలిసి ఒక రూపుదాలుస్తాయి. ఇంద్రియములతో మనస్సులో గ్రహించబడిన విషయము భద్రపరచబడి వుంటుంది. జ్ఞానేంద్రియములు5+మనస్సు=6. అవే హోమకుండములోని క్రింది వరుసలోని 6 యిటుకలు.

### 2. కర్మేంద్రియములు+బుద్ధి కలిసి 6 ఇటుకలు

కర్మేంద్రియములు బుద్ధితో కలగలుస్తాయి. అంటే ఫలానా ఇంద్రియముతో యీ పని చేయవచ్చా? చెయ్యకూడదా? అని బుద్ధి నిర్ణయించుకుంటుంది. 5 కర్మేంద్రియాలు+బుద్ధి=6 ఇటుకలు. ఇవి హోకుండములోని పై వరుసలోని 6 యిటుకలు.

మొత్తము 6+6=12. ఈ 12 ఇటుకలతో చేసే యజ్ఞము బ్రహ్మవిద్యను ప్రసాదిస్తుంది.

ఇందులో ఉత్తరాయణమునకు మరియు దక్షిణాయనమునకు మారే రెండు సమయాలుంటాయి. రెండింటిలో ఒకటి మనసును వుపయోగించుకునేందుకు, మరొకటి బుద్ధిని వుపయోగించుకునేందుకు చాల మంచి సమయాలు.

### 3. ఐదు ప్రాణశక్తులకి 5 దీపాలు ప్రతీక

మీలో జీవనీశక్తి వుంటేనే జ్ఞానేంద్రియాలుగాని, కర్మేంద్రియాలుగాని సక్రియమౌతాయి. ఆ జీవనిశక్తి మన శరీరములో ఐదు ప్రాణశక్తులుగా పనిచేస్తుంది. 5 దీపాలు 5 ప్రాణాలకు సంకేతము.

### 4. వాయువుకి - అగరబత్తి ప్రతీక

స్ఫుటాగ్రంధి వున్న ప్రదేశము వాయువుద్వారా నియంత్రించబడుతుంది కనుక అక్కడ సుగంధితమైన వాతావరణము వుంటే మంచిదిగనుక సువాసనను కలిగించే 5 అగరబత్తీలు వెలిగిస్తాము.

### 5. గాయత్రిమంత్రము

వీటన్నింటిని అనుసంధానము చేయడానికి గాయత్రిమంత్రమును వుచ్చరిస్తూ దీపాలను వెలిగించాలి.

## నచికేతు డుపయోగించుకున్న ఉదాయనవాయు సాధన

**కఠోపనిషత్తులో నచికేతుడు వుపయోగించుకునే ప్రాణము పేరు ఉదానవాయువు.**

**అది ఎక్కడ వుంటుంది? కంఠములో వుంటుంది.**

ఉదానవాయువు దగ్గర కంఠములో స్ఫుటాగ్రంధి వున్నది. దాన్ని జాగృతము చేసుకునేందుకే భారతీయులు మెడలో బంగారు ఆభరణములను ధరిస్తారు. భారతదేశములోనే యోగవిద్య వున్నది. కనుక వారికే ఆభరణములను మెడలో ధరించే అలవాటు వున్నది. మిగతా దేశములలో ఆభరణములపై ఇంత వ్యామోహము లేదు. అయిన నేడు మనము బంగారము మీద వ్యామోహము పెంచుకుని అసలు వాటిని యెందుకు ధరించాలి? అనే విషయమును మర్చిపోయాము.

✍ **సనాతన వేదసాంప్రదాయములో ఋషులు యేమి చెప్పినా, చేసినా అది యోగవిద్యను పొందేందుకే చెప్పారుతప్ప ఉత్తినే అలంకారమునకో లేక అందమునుపెంచుకునేందుకో లేక ఆడంబరమును ప్రదర్శించుటకో లేక అధికారమును చూపించుటకో వాటిని చెయ్యమని చెప్పలేదు.**

అనాహతచక్రమునకు, విశుద్ధిచక్రమునకు మధ్య స్ఫుటాగ్రంధి వున్నది. దాన్ని జాగృతము చేసేందుకు, బంగారు ఆభరణములు, నిరంతరము స్ఫుటాగ్రంధిని స్పృశిస్తూ వుండేట్టు ధరించాలి అంటే అసలు మనము వాటినెందుకు పెట్టుకోవాలన్నది మర్చిపోయాము. ఈ రెండు చక్రముల మధ్య వున్న ప్రదేశము వాయువుద్వారా నియంత్రించబడుతుంది కనుక అక్కడ సుగంధితమైన వాతావరణము వుంటే మంచిదిగనుక సువాసనను కలిగించే 5 అగరబత్తీలు వెలిగిస్తాము. బయట చేస్తున్న కర్మకాండలోని 5 దీపాలని మన శరీరములోని 5 ప్రాణములుగా మార్చగలగాలి. ఈ యజ్ఞము చేస్తూ 5 జ్ఞానేంద్రియములు+ 5 కర్మేంద్రియములను మనసుతో కలిపి వుపయోగించుకోవడము నేర్చుకోవాలి. ఈనాడు యింద్రియములను వుపయోగించు కోవడము రావడము లేదు మనకు. 5 జ్ఞాన, 5 కర్మ ఇంద్రియముల సమన్వయము చెబుతున్నాడు. మీరు ఎప్పుడు వాటిని సమన్వయము చేసుకోగలరు అంటే మీ శరీరములో 5 ప్రాణములు సమముగా పనిచేస్తే.

మనము ముక్కు ద్వారా లోనికి పీల్చిన గాలే మన శరీరములో 5 భాగాలుగా విభజింపబడుతుంది. ఊపిరితిత్తులు కుడివైపు 3 భాగములుగ, ఎడమవైపు 2 భాగాలుగ వుంటుంది. లోపలికి పీల్చిన గాలి అక్కడ 5 భాగాలుగ విభజింపబడుతుంది. వాటికి ప్రతీకగానే మనము బాహ్యముగ యజ్ఞకర్మకాండలో 5 ఆవునేతి దీపాలు వెలిగిస్తున్నాము. ఆ ప్రాణశక్తి సుగంధితమైన శ్రేయోమార్గములో వెళ్ళాలి. ప్రేయోమార్గములోకి వెళ్లకూడదు. అందుకని 5 బత్తీలు వెలిగిస్తాము. గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్యగారు చేసిన పంచవీరభద్ర సాధన ఈ చిన్న యజ్ఞీయవిధానములో వచ్చేస్తుంది.

త్రిణాచికేతస్త్రయమేత ద్విదిత్వా య ఏవం విద్వాన్ చినుతే నాచికేతం– ఈవిధముగ నచికేతాగ్నిని రాజబెట్టి రగుల్కొలపాలి. ఇక్కడ త్రయీవిద్యనుగురించి చెప్పాడు. జ్ఞాత, జ్ఞానము, జ్ఞేయము లేక సూర్యచంద్రాగ్నివిద్య లేక భక్తి, జ్ఞాన, కర్మ యోగములు ఇలా యెన్నయినా చెప్పుకోవచ్చు. అవి తెలుస్తాయి. ఈ త్రయీవిద్యను లేక చినుతే నాచికేతం తెల్సుకుంటే; మృత్యుపాశాన్– మృత్యువుయొక్క సంకెళ్ళ నుండి, 'పురతః'– ముందు వైపు వున్న త్రాళ్లను, 'ప్రణోద్య' –తన్నేసి 'శోకాతిగః'– శోకమును దాటినవాడై, 'స్వర్గలోకే మోదతే'– స్వర్గమునందు ఆనందించును.

## మూడురకములైన జీవితాలు

మూడురకములైన జీవితాలనుగురించి చెప్పాడు ఋషి.

ĵ క్రమశిక్షణ లేకుండా ఏది పడితే అది తింటూ, ఎక్కడపడితే అక్కడ వుంటూ, ఏది తోస్తే అది చేస్తూ మానవుడు అనేక జన్మలు గడిపేస్తాడు. నేను క్రమశిక్షణతో జీవించాలి అని తెలియడానికే అనేక జన్మలు పడుతుంది. అసలు క్రమశిక్షణ ఒకళ్లు చెబితే వచ్చేదిగాదు; ఎవరికివారు ఆచరణలో పెట్టుకోవాలి.

k క్రమశిక్షణను ఆచరణలో పెట్టాలి అని తెల్సినప్పుడు యముడి దగ్గరకు పంపబడతాము. అనగా యమములు పాటిస్తాము. అనగా ఆకలి వేసినప్పుడు కావల్సినంతమాత్రమే తినడము, రుచికోసము తినడముకాకుండా, ఆకలి తీర్చుకునేందుకు రుచిని వుపయోగించుకుంటాడు సాధకుడు. ఈ పనిచెయ్యాలి, యీ పనిచెయ్యకూడదు యిలా ఈ విషయములన్నీ తెలుస్తాయి యమములు పాలిస్తే. అదే యమలోకము. నచికేతుడు ఆ యమములను నేర్చుకునేందుకు పంపించబడ్డాడు.

1 ఎప్పుడైతే యమములు వస్తాయో అప్పుడు స్వర్గలోకములోకి ప్రవేశిస్తాము. అక్కడ ఆనందము వుంటుందిగాని, దుఃఖము, శిక్ష వుండవు. ఇది అర్థము కావాలంటే ఒక చిన్న ఉదాహరణ ద్వారా తెల్సుకోవచ్చు.

ఒక వ్యక్తి ఒక కార్ కొన్నాడు. అతనికి దాన్ని నడపడము రాదు. నేర్చుకుంటున్నాడు. నేర్చుకుంటున్నప్పుడు అతడు చాల భయముతోను, ప్రక్కనవాడితో మాట్లాడితే యెక్కడ ప్రమాదము జరుగుతుందో అనే వణుకుతోను, క్రమశిక్షణతోను వుంటాడు. అంటే చేస్తున్న పని అతనికి ఆనందముకన్నా; భయమును, దుఃఖమును కలిగిస్తోంది. ఒక సంవత్సరము తర్వాత అతనికి కార్ నడపడము వచ్చేసింది. ఇప్పుడు కార్ నడుపుతున్నా ప్రక్కవాడితో మాట్లాడుతూ వుంటాడు. వీలైతే టేప్‌రికార్డ్ వుంటే దానిలో పాటలు వింటూ అతి సునాయాసముగ, ఆనందముగ, భయము లేకుండా కార్ నడుపుతాడు. అంటే తేడా యేమిటన్న మాట? కార్ నడిపే మానసికస్థితిలో తేడా వచ్చిందిగాని; కార్‌లో తేడా లేదు.

యమలోకములో చేస్తున్న పనిని క్రమశిక్షణతో చేస్తే, అదే పనిని స్వర్గములో ఆనందముగా చేస్తాడు. యమలోకములోని క్రమశిక్షణే; స్వర్గములో ఆనందముగా మారింది.

## త్రేతాగ్నులు - వివరణ

మంత్రము 18 : త్రిణాచికేత స్త్ర యమేత ద్విదిత్వా య ఏవం విద్వాన్ చినుతే నాచికేతమ్ ।

స మృత్యుపాశాన్పురతః ప్రణోద్య శోకాతిగో మోదతే స్వర్గలోకే ॥

భావము :- ఏ త్రిణాచికేతుడగు విద్వాంసుడు ఈ త్రయమును (ఎన్ని ఇటుకలు ఉండవలెను? ఏ విధముగ వుండవలెను? ఏవిధముగ అగ్నిహోత్రము చేయవలెను?) గ్రహించి నాచికేతాగ్ని హోత్రమును చేయునో, అతడు అధర్మ అజ్ఞానరూప మృత్యు పాశములను మరణమునకు ముందే విడిచిపెట్టి యెటువంటి దుఃఖము లేనివాడై స్వర్గలోకమున శాశ్వత సుఖమును పొందును.

మృత్యువుగురించి నీకు చనిపోకముందే తెలియాలి. తర్వాత తెల్సుకోలేవు. మృత్యువుగురించి తెలియాలంటే అగ్నిగురించి తెలియాలి. ఆ అగ్ని యెన్ని రకాలుగ వుంటుంది? 3 రకములు. అవి పావక, పవమాన, శుచి.

1. పావకాగ్ని :- భౌతిక అగ్ని. మీ శరీరములో అన్నమును అరిగిస్తుంది. దాన్నే జఠరాగ్ని అంటారు.

2. పవమానాగ్ని :- సూక్ష్మాగ్ని. బుద్ధినుపయోగించుకుని పొందు జ్ఞానము, జ్ఞానాగ్ని.

ఉదా॥ హనుమంతుడు. ఆయన్ను జ్ఞానాగ్రసరుడని అంటారు.

శ్లో॥ :- మనోజవం మారుతతుల్యవేగం, జితేన్ద్రియం బుద్ధిమతాం వరిష్ఠం ।

వాతాత్మజం వానరయూథ ముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి ॥

జ్ఞానముయొక్క పరాకాష్ఠ పొందినవాడు హనుమంతుడు. అందుకనే ఆయన పవమానసుతుడు.

3. శుచి :- కారణాగ్ని. వనరులని సమకూరుస్తుంది. శ్రీసూక్తములో చెప్పబడినది శుచి అనే అగ్నే.

యశ్శుచిః ప్రయతో భూత్వా జుహుయాదాజ్య మన్వహమ్ ।

శ్రియః పఞ్చదశర్చంచ శ్రీకామ స్సతతమ్ జపేత్ ॥

లక్ష్మిని కోరేవాడు ఆ శుచి అనే అగ్నిని ఆశ్రయిస్తాడు. ఇది వనరులని సమకూరుస్తుంది. వనరులు సమకూరడము అనేది దేనిమీద ఆధారపడి వుంటుంది. శుచిమీద, వ్యవస్థమీద ఆధారపడి వుంటుంది. శుచి అనే అగ్ని హృదయములో వుంటుంది. దాన్ని వుపయోగించుకోగలిగితే మీకు కావల్సిన వస్తువులు మీ దగ్గఱికి వస్తాయి. మీరు వనరులకోసము ప్రాకులాడనక్కర్లేదు. ఆధ్యాత్మికవిద్య మీకు ఆ ఆశ్వాసన ఇస్తుంది. ఋషుల, మహాత్ముల జీవితాలే దీనికి నిదర్శనము.

గురువులు తమ జీవితాలలో అనేక చమత్కారములు చూపిస్తారు. అవన్నీ శుచిఅగ్నియొక్క చమత్కారములే. ధుని ద్వార శుచి అనే దాన్నే శిరిడిసాయి వుపయోగించుకున్నాడు. కేవలము ధుని పెట్టుకుంటే లాభము లేదు. అది శుచిఅగ్నిగ మీకు ఉపయోగపడాలి.

శ్రీరామశర్మఆచార్యగారు ఆ శుచిఅగ్నినే అఖండదీపముగా పెట్టుకుని వుపయోగించుకున్నారు. నాకు ఏ సమస్య వచ్చినా నేను అఖండదీపము వైపు చూసేవాడిని, నాకు వెంటనే ఆ సమస్యకు పరిష్కారము లభించేది అని చెప్పారు గురుదేవులు. సాయికూడ నిరంతరము ధుని వైపే చూసేవారు.

అగ్నిని చమత్కారములు చెయ్యడముకోసమేకాదు, జ్ఞానమును సంపాదించుకునేందుకుకూడ వుపయోగించుకున్నారు గురువులు, ఋషులు. అగ్నియొక్క ఒక రూపముతో వనరులు సంపాదించుకున్నారు, చమత్కారములు చేశారు. అగ్నియొక్క మఱొక రూపముతో జ్ఞానమునుకూడ సంపాదించుకున్నారు మహాత్ములు.

శ్రద్ధ అనగ - ఒక విశేషమైన పద్ధతిలో, ఒక విశేషమైన కర్మ చేస్తే కచ్చితముగ ఈ ఫలితము వస్తుంది అనే విశ్వాసము.

విశ్వాసము - జ్ఞానమైతే, శ్రద్ధ - ఆచరణ.

నీ శ్రద్ధ దేనిబట్టి వుంటుంది? నీకు దేనిమీద ఆసక్తి వున్నది? అనే దాన్నిబట్టి. అందుచేత శ్రద్ధ అనగ - నీ లక్ష్యమును సాధించడానికి ఏది సరైన విధానమో, దాన్ని నువ్వు ఫలితము వచ్చేవఱకు ఆచరిస్తే అది శ్రద్ధ.

## మూడవ వర మనుగ్రహిస్తానన్న యముడు

మంత్రము 19 :- ఏషతేఽగ్ని ర్నచికేతః స్వర్గ్యో యమవృణీథా ద్వితీయేన వరేణ ।

ఏతమగ్నిం తవైవ ప్రవక్ష్యన్తి జనాస స్తృతీయం వరం నచికేతో వృణీష్వ ॥

భావము :- ఏ నచికేతుడ! నీవు రెండవ వరముచే కోరిన స్వర్గసాధనభూతమగు అగ్నినిగురించి చెప్పితిని. ప్రజలు ఈ అగ్నిని నీ పేరిటనే వ్యవహరించెదరు. మూడవ వరమును కోరుకొనుము.

ఒకటవ వరము - నీ తండ్రి నిన్ను గుర్తించాలన్నావు. గుర్తిస్తాడని వర మిచ్చాను.

రెండవ వరము - నీ కోరికలు తీర్చుకునే అగ్నులనుగురించి అడిగావు. పావక, పమాన, శుచి అనే అగ్నులను యెలా వుపయోగించుకోవాలో చెప్పాను.

దానికే 12 ఇటుకలు పెట్టి 5అగరబత్తీలతో, 5 ఆవునేతి దీపాలు గాయత్రీమంత్రము నుచ్చరిస్తూ వెలిగించే సాధన చెప్పారు పూజ్యగుర్నుదేవులు శ్రీరామశర్మఆచార్య.

పైన యముడు చెప్పినదంతా నచికేతుడు తిరిగి యముడికి చెపితే ఆయన చాల ఆనందించి మూడవ వరమును కోరుకో నచికేతా! అంటాడు. (20నుండి తర్వాతొచ్చే శ్లోకాలు మూడవ వరమును కోరుకునే వ్యక్తియొక్క మనస్తత్వము యెలా వుండాలో చెబుతున్నాయి.)

## మూడవ వరముగా - మరణము తర్వాతేమిటి? అని తెలియగోరిన నచికేతుడు

మంత్రము 20 : యేయం ప్రేతే విచికిత్సా మనుష్యేఽస్తీత్యేకే నాయమస్తీతి చైకే ।

ఏ తద్విద్యా మను శిష్టస్త్వయాహం వరాణా మేష వరస్తృతీయః ॥

భావము :- నచికేతుడు యముని ఇట్లడిగెను. మరణించిన మానవుని విషయమై యీ సందేహము లోకమున కలదు. కొందరు ' ఈ శరీరము, ఇంద్రియములు, మనస్సు, బుద్ధి అనువానికంటె భిన్నముగ ఆత్మ అనునట్టిది కలదు ' అందురు. మఱికొందరు ' ఆత్మ అనునది కనుపించుటలేదు కావున లేదు ' అందురు. నీవు ఈ పరతత్వ విద్యను బోధించిన తెలిసికొందును. నేను కోరు మూడవ వర మిదియే.

పిరమిడ్‌మీద ధ్యానము చేసేవారు 'యు ఫరెవర్' అని లోబ్‌సాంగ్ రంపా వ్రాసిన పుస్తకము చదవండి. అందులో కఠోపనిషత్తులోని విషయములే వస్తాయి. మరణము తర్వాత యేమిటి? అనేది మీరు యెక్కడ విశ్లేషణ చేసినా అది కఠోపనిషత్తులోని మూడవ వరము అనేది గుర్తుంచుకోండి. యముడు నచికేతునితో 'ప్రేతే' అనగ ప్ర-ఈతము= ఈ శరీరమునుండి వెళ్లిపోయిన తర్వాత మనుష్యులు విచికిత్స చేస్తూ వుంటారు. శరీరము వదిలిన తర్వాత యేముంటుందో తెల్సుకోవాలని ప్రతివారికి వుంటుంది. కాని తెల్సికోలేరు. ఎందుకు తెల్సికోలేరు? ఎందుకంటే చెప్పడానికి వాడు వుండడుగదా!!

మంత్రము 21 : దేవై రత్రాపి విచికిత్సి తం పురా నహి సుజ్ఞేయ మణు రేష ధర్మః ।

అన్యం వరం నచికేతో వృణీష్వ మామోపరోత్సీరతి మా సృజైనమ్ ॥

భావము :- ఓ నచికేతుడ! పూర్వకాలమున దేవతలకును ఈ విషయమున సందేహము కలిగినది. అతి సూక్ష్మమగు ఈ ఆత్మ ధర్మమును సులభముగ తెలియునట్టిది కాదు. కావున ఓ నచికేత! నిశ్చితఫలము నిచ్చునట్టి మఱియొక వరమును కోరుకొనుము. అప్పు ఇచ్చినవాడు అప్పు పుచ్చుకొన్న వానిని నిర్బంధించినట్లు నీవు నన్ను నిర్బంధింపకుము. ఈ వరమును నాకు వదిలివేయుము.

మంత్రము 22 : దేవై రత్రాపి విచికిత్సి తం కిల త్వం చ మృత్యో యన్న సుజ్ఞేయ మాత్థ ।

వక్తా చాస్య త్వాదృగన్యో న లభ్యో నాన్యో వరస్తుల్య ఏతస్య కశ్చిత్ ॥

భావము :- నచికేతుడు ఇట్లు పలికెను. ఓ మృత్యుదేవ! ఈ ఆత్మ వున్నదా? లేదా? అను విషయమున దేవతలును సంశయించిరనియు, సులభముగ తెలియునట్టిది కాదనియు నీవే చెప్పితివి. ఈ విషయమును స్పష్టముగ చెప్పగల నీవంటి పండితులు లభింపరు. ఈ వరమునకు సాటియగు మఱియొక వరము యేదియును లేదు.

✍ మనిషి తెలుసుకోవల్సిన చివరి జ్ఞానము మృత్యువుగురించి మాత్రమే.

మృత్యువు అనేదే చివరగ తెల్సుకోవల్సిన జ్ఞానము. జ్వాలాకూల్ మహర్షి 'డెత్ ది గ్రేట్ ఎడ్వంచర్ ' అనే పుస్తకము వ్రాశాడు. అందులో మనము ఎందుకు మరణిస్తాము అంటే చనిపోవడానికి అలవాటుపడిపోయాము కనుక. 84 లక్షల యోనులలో మానవునిది ఒక యోని. మిగతా జన్మలలో నువ్వు చనిపోవడానికి అలవాటుపడిపోయావు కనుక ఈ జన్మలోను చనిపోతున్నావు అని వ్రాస్తాడు.

✍ ఏదైనా ఒక అలవాటు వుంటే ఆ అలవాటును నువ్వే వదలుకోవాలి.

అలాగే మరణించుట అనే అలవాటునుకూడ నువ్వు వదిలెయ్యగలిగితే నీకు మరణము రాదు.

అంటే మనిషి అలవాట్లకి బానిస అన్నది అర్థమౌతోందిగదా! అలవాట్ల (మంచి అలవాట్లవలన మంచే జరుగుతుంది) వలన తప్పులు చెయ్యడము, దానితో పాపాలు రావడము మొదలగునవి జరుగుతాయి. ఆ పాపాలు యెవరిద్గ్గరకు వెళితే క్షాళన అవుతాయో ఆయనే యముడు. మనల్ని వుతికి ఆరేస్తాడు యమలోకములో. మన పాపాలను హరించి మఱుజన్మలో మనలో మంచి సంస్కారములు వుంటే; మనము మంచిగా వుండేందుకు కావల్సిన పరిస్థితులు కల్పించి పంపిస్తాడు. అనగ మనలో వున్న చెడు అలవాట్లను, పరిణామక్రమమునకు వ్యతిరేకముగా వున్న లక్షణములను, పాపాలను కడిగివేసి, మనలో వున్న మురికి వదలగొట్టి మనల్ని మఱుజన్మకు ఆయత్తము చేసే ఉత్తమోత్తముడు యమధర్మరాజు. కానీ మనము ఆయన్ని మనకు మరణమును ప్రసాదించే భూతముగా మాత్రము గుర్తుపెట్టుకుంటున్నాముగాని; ఆయన మనకు ఏ దేవతా చెయ్యని మేలు చేస్తున్నాడు అన్న విషయమును విస్మరిస్తున్నాము.

నచికేతునకు ఈ విషయము తెల్సుగనుక నాకు క్షాళన కార్యక్రమము పూర్తిచేసి నన్ను క్రమశిక్షణలో పెట్టి నాకు కావల్సిన వరములిచ్చావు యమదేవా! నువ్వు. అయితే పునరపి మరణం పునరపి జననం పునరపి జననీ జఠరేశం– నాకు తిరిగితిరిగి అనేక జన్మలు యెత్తే పరిస్థితులు వద్దు. నాకు అమరత్వము నిచ్చే బ్రహ్మవిద్యను బోధించు, యింతకంటే నేను కోరదగిన మంచి వరము మఱొకటి లేదు అని అడుగుతాడు.

## యముడు నచికేతుని ప్రలోభపెట్టుట

మంత్రము 23 : శతాయుషః పుత్రపౌత్రా న్వృణీష్వ బహూన్ పశూన్హస్తి హిరణ్య మశ్వాన్ ।

భూమే ర్మహదాయతనం వృణీష్వ స్వయం చ జీవ శరదో యావదిచ్ఛసి

భావము :- యముడు నచికేతుని పట్టుదలను చూచి ఈవిధముగ ప్రలోభ పెట్టుచున్నాడు. ఓ నచికేత! నీవు నూఱు సంవత్సరములు ఆయుర్దాయము కల పుత్రులను, పౌత్రులను, అనేకములగు పశువులను, గజములను, అశ్వములను, బంగారమును కోరు కొనుము. సువిశాలమగు భూమండలమును కోరుము. నీవెన్ని సంవత్సరములు జీవింపదలచిన అన్ని సంవత్సరములు జీవింపుము.

ఇవన్నీ మనిషికి మనశ్శాంతి నియ్యవు. మనిషికి విలువ యిచ్చేవి కోరుకునేబదులు విలువగల మనిషి ప్రాణాలమీదకు తెస్తాయి యివి. వాటివలన కష్టములేగాని శాంతి రాదు మనిషికి. అందుకని యముడు నచికేతునికి అవన్నీ యిస్తాను, ఆత్మవిద్యను మాత్రము అడుగవద్దు అని దారి మళ్లించడానికి ప్రయత్నిస్తున్నాడు. మనము ఈ పరిస్థితులలో వుంటే బావుండేది. ఆత్మవిద్య సంగతి దేవుడెఱుగు ముందు యముడు యిస్తానన్నవన్నీ తెచ్చుకుని యింట్లో పెట్టుకునేవాళ్లము.

మంత్రము 24 : ఏ తత్తుల్యం యది మన్యసే వరం వృణీష్వ విత్తం చిరజీవికాం చ ।

మహా భూమౌ నచికేత త్వమేధి కామానాం త్వాం కామభాజం కరోమి ॥

భావము :- పైన చెప్పిన దానితో సమానమైన మఱియొక వరమును కోరదలచిన కోరుము. అత్యధికమగు సంపదను, చిరకాల జీవితమును కోరుకొనుము. ఓ నచికేత! వేయేల! ఈ సకల భూమండలమునకు ప్రభు వగుము. దివ్యములు, మానుషములు అగు కోరికలను నీవు యథేచ్ఛగ అనుభవించునట్లు చేయుదును.

మహా భూమౌ–సమస్తాన్ని భరించగలిగే ఒక స్థితి యిది. దీన్నికూడ నీకు యిస్తాను, అయితే నువ్వు ఆ మూడవ వరము కోరుకొనకు నచికేతా! అంటాడు యముడు.

మనిషి ఫలానాది నాకు చెందినది అని దేన్నిగురించి అనుకున్నా అది అతనిది కాదు. ఇతడే దానికి చెందుతాడు. ఈ ఇల్లు నాది అనుకుంటే నువ్వు ఆ యింటి దగ్గఱకు వెళ్లి దానిలో వుండాలి. ఆ యింటికి కావల్సినవన్నీ నువ్వే చేస్తూ వుండాలితప్ప యిల్లు నీకు యేమీ చేయదు. అంటే నువ్వే యింటికి సేవ చేస్తున్నావు. ఇల్లు యజమాని, నువ్వు సేవకుడివి. అందుకే యేది నీది కాదు. శరీరము వదిలేసిన తర్వాత గడ్డిపోచకాదుగద సూదిమొనంత వస్తువుకూడ మనతో రాదు. యముడు యిస్తానన్నవన్నీ తీసికుంటే నచికేతుడు ఆ సుఖభోగాల క్రిందపడి నశిస్తాడుగాని, తిరిగి పైకి లేవడము కష్టము. నచికేతుడు యముడు యిచ్చినవి తీసికుంటే తన గొయ్యి తనే త్రవ్వుకున్నట్లు. పైకి యముడు యెంతో ప్రేమగా నీకు పశువులిస్తాను, భూములిస్తాను, బంగారమిస్తాను అని అంటున్నాడుగాని, వాటినిగనుక నువ్వు తీసుకుంటే నీకు తెలియకుండానే నీ సమాధిని నువ్వే త్రవ్వుకుంటున్నావు అనిమాత్రము చెప్పడు. అంటే గురువైన యముడు శిష్యుడైన నచికేతునకు ఆత్మవిద్యను పొందటానికి ఎంత శ్రద్ధ వున్నది అని పరీక్షిస్తున్నాడు. అతనికి సుఖభోగాల ఎఱ వేస్తున్నాడు.

మంత్రము 25 : యేయే కామా దుర్లభా మర్త్యలోకే సర్వాన్ కామాన్ ఛన్దతః ప్రార్థయస్వ ।

ఇమా రామాః సరథాః సతూర్యా న హీ దృశా లమ్భనీయా మనుష్యైః ॥

ఆభిర్మత్ప్రత్తాభిః పరిచారయస్వ నచికేతో మరణం మానుప్రాక్షీః ॥

భావము :- నచికేత! మానవ లోకమున దుర్లభము లైన సకల భోగములను స్వేచ్ఛగ కోరుము. ఈ దివ్యాంగనలు రథములతోడను మంగళ వాద్యములతోడును సుశోభితులై యున్నారు. ఇటువంటి కాంతలు మానవులకు లభింపరు. నాచే యీయబడిన యీ దివ్యాంగనలచే సేవచేయించుకొనుము. కాని మరణ సంబంధమగు ప్రశ్నను అడుగవలదు.

## యముని వరాలను తిరస్కరించి, బ్రహ్మవిద్యనే కోరిన నచికేతుడు

మంత్రము 26 : శ్వోభావా మర్త్యస్య యదన్తకైత త్సర్వేన్ద్రియాణాం జరయన్తి తేజః ।

అపి సర్వం జీవిత మల్పమేవ తవైవ వాహాస్తవ నృత్యగీతే ॥

భావము :- నచికేతుడు మిగుల నిస్పృహతో నిట్లు చెప్పుచున్నాడు. ఓ యమదేవ! నీచే చెప్పబడిన భోగములు రేపు వుండునో వుండవో చెప్పలేము. పరమ అశాశ్వతములు. ఈ కాన్తాకనకాది భోగములు మానవుని ఇంద్రియశక్తిని నశింపజేయును. విరాగికివలెనే నిర్వీర్యునకును భోగేచ్ఛ వుండదు. ఇక చిరకాల జీవిత విషయము అనంతకాల దృష్టితో చూచిన చతుర్ముఖబ్రహ్మయొక్క ఆయువే అల్పమైనది. అటువంటి సమయమున నావంటివారి చిరకాల జీవనమునుగురించి చెప్పనేల? కనుక ఈ వాహనములు, నృత్య గీతములు సకలము నీవే వుంచుకొనుము. నాకు వానిలో పనిలేదు.

నచికేతుడు సామాన్యుడుగాడు. సమస్త బ్రహ్మవిద్యా రహస్యములు తెల్సి, తనకు తెలియనివి, అసలు యెవరికి తెలియనివి తెల్సికొనేందుకు యముని దగ్గఱకొచ్చాడుగాని సుఖములకోసము, సుఖాలను సమకూర్చు వస్తువులకోసము రాలేదు.

శ్వోభావా మర్త్యస్య యదన్తకైత – ఇలాంటివన్నీ అంతమయ్యేవే! వందేళ్ళు బ్రతకమన్నావుగాని, తర్వాత చావవల్సిందేగా! ఆ చావునికూడ నువ్వే నిర్దేశిస్తావు. నీకు యిష్టమైనప్పుడు నా ఆయువుని దిగలాగేస్తావు. ఆ కాడికి యింక వందేళ్లయితేనేం, వెయ్యేళ్లయితేనేం? నాకు ఈ ఆయువు అవసరము లేదు.

త్స ర్వేన్ద్రియాణాం జరయన్తి తేజః – ఇంద్రియములలోని శక్తి, తేజస్సు వాటిని అనుభవిస్తే పోతుంది. జీవితమును ఖర్చుపెట్టి యింద్రియము లిచ్చే సుఖములను అనుభవిస్తాము. చివరికిమాత్రము మరణము తప్పదుకదా!

అపి సర్వం జీవిత మల్పమేవ – ఈ జీవిత అవధి విశ్వకాలావధితో పోలిస్తే అల్పమేగా! మఱి నేను వందేళ్లు, వెయ్యేళ్లు ఆయుర్దానము కోరుకున్నా ప్రయోజన మేమిటి? ఎప్పుడో అప్పుడు చావవల్సిందే.

తవైవ వాహాస్తవ నృత్యగీతే – ఈ సమస్తమైన గుఱ్ఱాలను, ఏనుగులను, అప్సరసలను, నృత్యకళాకారులను, వాయిద్యగాళ్ళను నువ్వే వుంచుకో యమధర్మరాజ! నన్ను వీటితో ప్రలోభపెట్టాలని చూశావు నీవు. నేనుమాత్రము వాటికి లొంగను.

నచికేతుడు మంచి బుద్ధి సూక్ష్మమున్న శిష్యుడు.

మంత్రము 27 : న విత్తే న తర్పణీయో మనుష్యో లప్స్యామహే విత్తమద్రాక్ష్మ చేత్త్వా ।

జీవిష్యామో యావదీశిష్యసి త్వం వరస్తు మే వరణీయః స ఏవ ॥

భావము :- మానవుడు ధనముచే తృప్తి పొందడు. మాకు ధనముయొక్క ఆవశ్యకత కలిగిన నిన్ను దర్శించి ధనమును పొందగలము. నీవు పరిపాలించినంత కాలము జీవించెదము. (నిన్ను దర్శించి నీ దయకు పాత్రుడైన వానికి ధన జీవితములకు ఏమి కొదువ?) కనుక వరముగ కోరతగినదిమాత్రము ఆత్మజ్ఞాన బోధయే.

న విత్తే న తర్పణీయో మనుష్యో – మనష్యుడెప్పుడూగూడ ధనమువల్ల తృప్తి నొందడు. తృప్తి లేకుండా యెంత సంపాదించిన యింకా సంపాదించాలని వుంటుందేగాని దానికి అంతు వుండదు. అందుకే పెద్దలు ధనవాంఛను అడుగు లేని గిన్నెతో పోలుస్తారు. అది యెప్పటికి నిండదు. అంటే యెంత సంపాదించినా తృప్తి కలుగదు. 'నేను' అనే దానిలో స్థిరముగా వుండాలిగాని, 'నాది' అనే వాటిలోగాదు. నాది– అనేది వదిలేసి 'నేను' అనే దాన్ని ధ్యానిస్తే రావల్సిన స్థితి వస్తుంది. నచికేతాగ్ని అంటే యేమిటో అప్పుడు తెలుస్తుంది.

లప్స్యామహే విత్తమద్రాక్ష్మ చేత్త్వా – ఈ సమస్తముకూడ నీవు యిచ్చినదే. అంటే పైన యముడు యిస్తానన్నవన్నీ. నువ్వే నావాడివైతే అవన్నీ నావిగావా! మఱి యింక నాకు వాటితో పనేముంది? అవసరమైతే వాడుకుంటాను, లేకపోతే అవి నీ దగ్గతే వుంటాయి. కనుక వాటిని నువ్వు నీ దగ్గతే అట్టిపెట్టుకుని నువ్వు వాటిని యెలా నాకు అనుగ్రహిస్తున్నావో, యే శక్తితో యిస్తున్నావో దాన్నిగురించి నాకు చెప్పు అంటాడు నచికేతుడు.

జీవిష్యామో యావదీశిష్యసి త్వం – నేను యెంతవఱకు బ్రతుకుతానంటే నీవు ఆయుర్దానము యిచ్చినంతవఱకు. నీవు మృత్యుదేవతవు. నేనెంతకాలము బ్రతకాలి? అని నిర్ణయించేపని నీదుగాని, నాది గాదు. ఉన్ననాళ్ళు వుండని!

వరస్తు మే వరణీయః స ఏవ – చనిపోవడము అనగా యేమిటి? శరీరము వదిలిన తర్వాత యేమి జరుగుతుంది? శరీరము వదిలిన తర్వాత మేము వుంటామా? వుండమా? ఇవన్నీ నాకు తెలియజెయ్యి. అదే నేను నిన్ను కోరే మూడో వరము ధర్మరాజా! అని అన్నాడు నచికేతుడు.

మంత్రము 28 : అజీర్యతా మమృతానా ముపేత్య జీర్యన్మర్త్యః క్వధఃస్థః ప్రజానన్ ।

అభిధ్యాయ న్వర్ణ రతి ప్రమోదా నతి దీర్ఘే జీవితే కో రమేత ॥

భావము :- జరామరణములు కల భూమియందున్న మానవుడు జరామరణములు లేని దేవతల సమీపమునకు వచ్చి సత్యమును గ్రహించి శారీరిక భోగములు అశాశ్వతము లని స్మరించుచు దీర్ఘజీవనమందు సుఖము కలదని ఎవడు తలచును? వివేకజ్ఞానము కలవాడు యెవ్వడును క్షణిక భోగములను కోరడు.

మంత్రము 29 : యస్మిన్నిదం విచికిత్సన్తి మృత్యో యత్సామ్పరాయే మహతి బ్రూహినస్తత్ ।

యో౽యంవరో గూఢమను ప్రవిష్టో నాన్యం తస్మాన్నచికేతా వృణీతే ॥

భావము :- ఓ మృత్యుదేవ! ఆత్మవిషయమున జనులు ' ఉన్నదా? లేదా? ' అని సంశయింపుచున్నారు. ఆ గొప్ప ప్రయోజనముకల పరలోక విషయమున నిశ్చిత జ్ఞానమును నాకు ప్రసాదింపుము. ఈ వరము పరమగహనమైన విషయము కలది. కావున ఈ నచికేతుడు దానినే కోరును గాని వేఱొక వరమును కోరడు.

ఈనాడు ఎవరు మరణమునుగురించి పట్టించుకోవడము లేదు. దాన్నిగురించి అడగటము లేదు. కఠోపనిషత్తులోని విషయజ్ఞానము పొందటానికి మనుష్యులందరికి అర్హత వున్నది.

## నచికేతాగ్ని - పరమోచ్ఛస్థాయి జ్ఞానము

భౌతికజగత్తులోనే మీకు మార్గదర్శకుడు అవసరమైతే; మఱి అనంతమైన జ్ఞానము అనగా సర్వజ్ఞత్వమును సంపాదించడములో మీకు మార్గదర్శకుని అవసరము లేదు అని అనుకునే మూర్ఖత్వములోనుండి యీ భూమి బయటపడాలి. ఇది కఠోపనిషత్తు యిచ్చే సూచన. నీయంతట నువ్వు యీ మార్గములో వెళ్లకు. మార్గదర్శకుని అనుసరించు. మఱి మాకు గురువు యెలా దొరుకుతాడు? ఆ నచికేతాగ్నే మనకు చెబుతుంది. ఎలా?

యముడు నచికేతుని చూసి ముతిసిపోతాడు. నేను ఈ యమ స్థితి పొందే ముందు దీనిగురించి యిలాగే తెల్సికొన్నాను. అయితే నాకు నచికేతునకున్న భావతీవ్రత లేకపోయిందే అని తనగురించి బాధపడి, నచికేతుని చూసి ముఱుసుకుంటాడు. మీ భావతీవ్రత బట్టి మీకు తగిన గురువు లభిస్తాడు. అయితే జ్ఞానసముపార్జనకోసము మీరు గురువుకోసము వెంపర్లాడాలి. అప్పుడు గురువు మిమ్మల్ని వెతుక్కుంటూ కచ్చితముగా వస్తాడు. అయితే భావతీవ్రత వుంటే తొందరగా వస్తాడు. ఆ వెంపర్లాడే చేతనత్వమే నచికేతాగ్నిగా కఠోపనిషత్తులో చెప్పబడి వున్నది. గురువు కోసము వెదకాలి. అయితే మీరు కనీసము పరిశోధనలు చేసే స్థాయిలోనైనా వుండాలి. ఆ స్థాయికి రావాలి. లేకపోతే గురువు రాడు.

ఆ పరిశోధనలు చేసే స్థాయియొక్క లక్షణము యేమి టంటే; ఋణానుబంధములు తెలియాలి. నచికేతుడ్ని యముడు మొదటి వరమును కోరుకోమనగా 'నా తండ్రి నన్ను గుర్తించుగాక!!' అని కోరుకుంటాడు. గుర్తిస్తాడు అని వరమిస్తాడు యముడు. అంటే అక్కడ యముడు అతనికి జన్మజన్మల ఋణానుబంధములగురించి చెబుతాడు. ఆ ఋణానుబంధములు తెలియాలి. తెలిస్తేనే గురువు మీకు జ్ఞానమును బోధించగలడు.

ఆయువు, కర్మ, విత్తము, విద్య, నిధనము – యీ ఐదు నువ్వు నీ తల్లి గర్భములో వున్నప్పుడే నిర్ణయింపబడతాయి.

### శ్రేయోమార్గము - ఋణానుబంధముల ఖండన; ప్రేయోమార్గము - నిత్యజీవిత సౌఖ్యాలు

ఈ యజ్ఞమును వుపయోగించుకుంటూ పైన చెప్పిన సాధనలు చెయ్యండి. పగలంతా గురువు సూచించిన మార్గమును అవలంబించండి. ఈ మార్గము ఈనాటి దేశకాల పరిస్థితులలో చాలా అవసరము. ఎందుకు? ఋణానుబంధమును త్రెంచు కునేందుకు. ఆ ఋణానుబంధమును దాటితేతప్ప నువ్వు అక్షరపురుషుడియొక్క జ్ఞానమును పొందలేవు. ఈనాడు పుట్టిన జీవాత్మలకి ఒక్క మన భూమిలోనే కాదు; దేశ విదేశాలలో కూడా ఋణానుబంధా లున్నాయి. అందువల్ల ఈ కంప్యూటర్ విజ్ఞానము అందుకు అభివృద్ధి చెందింది. ఏ జ్ఞానమైనా ఋషులు మనకు అందిస్తేనే అది అభివృద్ధి చెందుతుంది. ఋషులు ఆధునిక విజ్ఞానమును, సౌకర్యములను ఋణానుబంధములు తెల్సుకునేందుకు, అవసరమైనవాటిని పెంచుకునేందుకు, అనవసరమైనవాటిని నశింపుజేసుకునేందుకు అందించారు.

ప్రశ్న :- ఋణానుబంధములు యెలా పోతాయి?

జవాబు :- శ్రేయోమార్గమును అనుసరిస్తే.

**ఆ మార్గములో నువ్వు అంతర్ముఖుడ వౌతావు. ఆ యాత్ర చేస్తున్నపుడు బాహ్యజగత్తులో జరిగే కర్మబంధములకు, మీకు సంబంధము వుండదు.**

కాని బాహ్యజగత్తులో వున్న కర్మబంధములు పోతే తప్ప నువ్వు అంతర్యాత్ర చెయ్యలేవు. బాహ్యజగత్తులో నువ్వు యెదుగుతుంటే, అంతర్జగత్తులో కూడ నువ్వు యెదగాలి. ఉదా॥ చెట్టు. చెట్టు వేళ్ళు భూమిలోపలకి యెంత లోతుగా వెళితే చెట్టు పైన అంత యెత్తుకు యెదుగుతుంది. అలాగే అంతర్యాత్రలోను జరుగుతుంది. నువ్వు లోపలికి వెళుతున్నావు అన్న దానికి నిదర్శనము యేమి టంటే – సెల్‌ఫోన్స్, కంప్యూటర్స్ మొదలైనవి. బాహ్యజగత్తులో వున్న ఆ ఆధునిక సౌకర్యములు యెంతగా ప్రపంచమును ఏకీకరణ చేస్తున్నాయో! అంటే వాటితో మనిషి సర్వజ్ఞత్వమును, సర్వవ్యాపకత్వమును పొందుతున్నట్లేగా! ఈ క్షణములో యిక్కడే వుండి ప్రపంచములో యెక్కడో వున్న మనిషితో నువ్వు మాట్లాడవచ్చు. ఇది సర్వవ్యాపకత్వమునకు సంకేతముగాదా! అలాగే కంప్యూటర్‌ద్వార సర్వజ్ఞత్వమును పొందుతున్నాము. బాహ్యజగత్తులో అవి యెంతగా పొందుతున్నామో అంతర్జగత్తులో మనము అంత లోతులలోకి వెళుతున్నామని అర్థము.

ఉపనిషదారంభములో శాంతిపాఠములో 'సహవీర్యం కరవావహై' అంటాడు. వీర్యము అనగా వీరత్వము. వీరుడు అనే బిరుదు యెప్పుడు వస్తుంది? లేచి నిలబడి యుద్ధము చేస్తే. అంతేకాక అందరూ కల్సి వీరత్వమును చూపించాలితప్ప నేను ఆధ్యాత్మికజగత్తులో వున్నాను కనుక నిద్రపోతాను అంటే కుదరదు. విజ్ఞానము అభివృద్ధి చెందుతుంటే సాధనలు మారుతున్నాయి. శ్రేయోమార్గముద్వార ఋణానుబంధములు త్రెంచుకోవాలి. మీకు కావల్సిన పరిస్థితులు ఏర్పరచుకుంటూ ముందుకు సాగాలి. మన పిల్లలే చదువులకోసమని, ఉద్యోగాల కోసమని ఒక్కొక్కసారి ఒకొక్క ప్రదేశములో వుంటున్నారు. అనేక రకాల ఆహారములు తింటారు. అనేక ప్రదేశములకి వెళ్లి వాళ్లు యెందుకు వుంటున్నారు అనే ప్రశ్నే యెవరికి రావడము లేదు. డబ్బు సంపాదిస్తున్నాడు అది వేతే విషయము. కాని ఆధ్యాత్మికజగత్తులో ఇదంతా ఋణానుబంధమేగా!! మరి ఆ విత్తమును (డబ్బు)సంపాదించుకోవడానికి కావలిన ఋణానుబంధము [illegible]

ఇదే యముడిని నచికేతుడు అడిగిన మొదటి వరము.

భవిష్యత్ విధాత ఇప్పటికే తన పని మొదలెట్టేశాడు. ఈనాడు వచ్చే యీ మార్పులు మన భారతీయ ఆధ్యాత్మికవేత్తలు గమనించకుండా పాతకాలపు విధానాలను యింకా కొనసాగిస్తున్నారు. కఠోపనిషత్తు ప్రేయోమార్గమునకు అడ్డుకట్ట వేస్తుంది. కఠోపనిషత్తులో సాధకుడు ప్రేయోమార్గమును వదిలి, శ్రేయోమార్గమును అనుసరించాలి అని చెప్పబడితే; ఈనాడు ఋషులే మీరు శ్రేయోమార్గమును మఱియు ప్రేయోమార్గమును రెండింటిని అనుసరించవచ్చు అని చెబుతున్నారు. రెండు చేసుకోమంటోంది గురుసత్తా. ఈనాడు అది చాల అవసరముకూడ. పగలంతా ప్రేయోమార్గమే. రాత్రి పడుకునేటప్పుడు శ్రేయోమార్గ సాధన చేసుకోండి. ఎందుకు కఠోపనిషత్తులో చెప్పినట్లు ప్రేయోమార్గమును వదిలి, శ్రేయోమార్గమునే అనుసరించాలి అనకుండా యీనాడు రెండు చేసాకోండి అని చెబుతున్నారు? ఈ ప్రశ్నకు భగవద్గీతలో జవాబు దొరుకుతుంది.

చె॥ నువ్వు రోజల్లా యేమి చేసినా లేక యెలా జీవించినా – అంతకాలేచ మా మేవ – రాత్రి పడుకోబోయే చివరిక్షణములలో నువ్వు యే ఆలోచనతో నిద్రపోతావో ఆ ఆలోచనలే మఱునాడు రూపుదాలుస్తాయి కనుక రాత్రి పడుకునేముందు తర్వాతి కార్యక్రమాలకు తగిన బీజాలు వేసుకో! అంటాడు పరమాత్మ శ్రీకృష్ణ భగవానుడు. అలాగే జీవించినన్నాళ్ళు యేమి చేసినా, యెలా జీవించినా – అంతకాలేచ మా మేవ – చివరి సమయములో నన్ను స్మరిస్తే చాలు నీ ఆ చివరి కోరిక తీరుతుంది అన్నాడు గీతాచార్యుడు. చివరి నిమిషములో మీకు వచ్చే ఆలోచనే మఱు జన్మకు బీజముగా ఏర్పడుతుంది. దానికి జడభరతుని కథ మీకు ఉదాహరణ. ఈనాడు మీరు జడభరతునిలాగ జీవించ నవసరము లేదు. ఆ విధానమును యీ ఉపనిషత్తు మీకు అందజేస్తోంది. నిద్రపోయేటప్పుడు నీ చివరి ఆలోచన శ్రేయోమార్గము పైన వుంటే మఱ్నాడు నీ జీవితము అలాగే సాగుతుంది కనుక నువ్వు యింక చింతించవల్సిన పనిలేదు. అయితే ఋణానుబంధములు తొలగితేతప్ప శ్రేయోమార్గములో నువ్వు ముందుకు వెళ్లలేవు. పుట్టింది ఒకచోట. పెరిగింది యింకో చోట. ఉద్యోగము మఱో చోట. ఉద్యోగము చేసే ప్రదేశములో వున్న ఋణానుబంధము లైతే తీఱుతున్నాయికానీ; మిగతావి తీఱుతున్నాయా? లేదు. ఇవన్నీ మనకు యెప్పుడు అర్థ మౌతాయి అంటే నచికేతాగ్నిగురించి మనకు చాల అవగాహన వస్తే.

## ప్రథమః అధ్యాయః - ద్వితీయ వల్లీః

మం॥ 1 : అన్యచ్ఛ్రేయోఽన్యదుతైవ ప్రేయస్తే ఉభే నానార్థే పురుషం సినీతః ।

తయోః శ్రేయః ఆదదానస్య సాధు భవతి హీయతేఽర్థాద్య ఉప్రేయో వృణీతే ॥

..........................................................................(శ్లోకములు ముందు పుటల్లో యిచ్చాము)

నాశాన్తమానసో వాపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్ ॥

మం॥ 25 : యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవతః ఓదనః ।

మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర సః ॥

## 'ఆత్మ' వర్ణన

మంత్రము 19 : హన్తా చేన్మన్యతే హన్తుం హతశ్చే న్మన్యతే హతమ్ ।

ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥

భావము :- చంపువాడు ' నేను ఆత్మను చంపుచున్నాను ' అని తలచినను; చంపబడువాడు ' నేను చంపబడుచున్నాను ' అని తలచినను ఆ యిరువురు ఆత్మనుగురించి యెంతమాత్రము తెలియనివారని గ్రహింపవచ్చును. ఆత్మ దేనిని చంపదు. దేనిచేతను చంపబడదు.

మంత్రము 20 : అణోరణీయా న్మహతో మహీయా నాత్మాస్య జన్తోర్నిహితో గుహాయామ్ ।

తమక్రతుః పశ్యతి వీతశోకో ధాతుప్రసాదా న్మహిమాన మాత్మనః ॥

భావము :- ఈ ఆత్మ అణువుకంటెను సూక్ష్మమైనది. మహత్పరిమాణముగల పృథివ్యాదులకంటెను మహత్తరమైనది. ఆత్మ జీవునియొక్క హృదయరూప గుహయందు వుండును. నిష్కామకర్మ చేయు పురుషుడు మనస్సు మొదలగు ఇంద్రియముల అనుగ్రహమువలన ఆత్మయొక్క మహిమను గ్రహించును. అప్పుడు అతడు శోకరహితుడు అగును.

ఇక్కడ రెండు విషయములగురించి చెబుతాడు. విష్ణుసహస్రనామములో – క్రోధః క్రోధకృత్ – అని రెండూ చెపుతాడు. క్రోధః – కోపము తెప్పించేవాడు. క్రోధకృత్ – కోపము పోగొట్టేవాడు. రెండూ ఆయనే చేస్తాడు.

ఉపాధ్యాయుల జీవితములో ఇదే వస్తుంది. ఉపాధ్యాయుడుగా పాఠశాలలో విద్యార్థికి పాఠము చెప్పినపుడు నాయనా! ఇది చదువుకో! పరీక్షల్లో ఈ ప్రశ్న రావచ్చు. అది చదువుకో! అని ప్రేమగా పాఠము చెబుతాడు. అదే ఉపాధ్యాయుడు పరిక్ష జరుగుతున్నప్పుడు మాత్రమే కఠినముగా వుంటాడు. తను అంతకు ముందు బడిలో పాఠము చెప్పిన విద్యార్థేగా పరీక్ష వ్రాస్తున్నది? మరి అతనికి ఆ ఉపాధ్యాయుడు ఆ సమయములో యేమైనా చెబుతాడా? చెప్పడు. పైగా విద్యార్థి యేదైనా అడిగితే మౌనముగా వుంటాడు, లేదా తిడతాడు.

భగవంతుడుకూడ అలానే చేస్తాడు. ఆయనా రెండూ చేస్తున్నాడు. గురువు ఆ పరమాత్మయొక్క ఆ స్వరూపమును మనము అర్థము చేసుకోవడానికి వుపయోగపడతాడు.

మంత్రము 21 : ఆసీనో దూరం వ్రజతి శయానో యాతి సర్వతః ।
కస్తం మదామదం దేవం మదన్యో జ్ఞాతు మర్హతి ॥

భావము : ఆత్మ అచలమై యుండియే దూరముగ వెళ్లును. శయనించి యుండియే అన్ని వైపులకు వెళ్లును. ఆనందమయము నిరానందము అయిన పరమాత్మను నాకంటె యితరుడెవడు బాగుగ తెలిసికొనగలడు.

ఇక్కడ ఆకాశతత్త్వమును సర్వాంతర్యామిగా పోల్చాడు. ఆకాశము ప్రపంచమంతటా వ్యాపించి వుంటుంది. అన్ని వైపులా విస్తరించి వుంటుంది.

మంత్రము 25 : యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవతః ఓదనః ।
మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర సః ॥

భావము :- ఏ ఆత్మకు సర్వధర్మ రక్షకములగు బ్రహ్మ క్షత్రములు అన్నమువంటివో, సర్వహరమైన మృత్యువు కూరవంటిదో ఆ పరమాత్మ యెక్కడ ఏ విధముగ వుండునో యెవడు తెలిసికొనగలడు?

ఈ భోజనాదికము కనబడుచున్నను, పైన చెప్పబడిన సాధనాలు లేనివాడు పరమాత్మను పొందకపోవుటయేకాక తెలిసికొనుటకు అసాధ్యమని భావము. యముడు ఆత్మగురించి చెబుతూ యీ సాధనా విధానమునకు ఒక విచిత్రమైన వివరణ యిచ్చాడు. బ్రాహ్మణుడు, క్షత్రియుడు యెవరికి అన్నమనో; యెవరికి మృత్యువు కూర అని, యెవరికి అర్థ మైతే వానికి ఈ విద్య అర్థమైనట్లే అంటాడు.

## ప్రథమః అధ్యాయః - తృతీయా వల్లీ

మం॥ 1 : ఋతం పిబన్తౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధే ।
ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యే చ త్రిణాచికేతాః ॥
..........................................................................................(శ్లోకములు ముందు పుటల్లో యిచ్చాము)

మం॥ 17 : య ఇమం పరమం గుహ్యం శ్రావయేత్ బ్రహ్మ సంసది ।
ప్రయతః శ్రాద్ధకాలే వా తదానన్త్యాయ కల్పతే ॥

## యముడు ఆత్మనుగూర్చి బోధించుట

మంత్రము 1 : ఋతం పిబన్తౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధే ।

ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యే చ త్రిణాచికేతాః ॥

భావము :- ప్రతి మానవుని హృదయమున ఛాయాతపముల రెండు భిన్న లక్షణములు గల తత్త్వములు కర్మఫలమును అనుభవించుచు వున్నవని పండితులు చెప్పెదరు. ఇచట రెండు వివరణీయాంశము లున్నవి. మొదటిది ఛాయ-ఆతపము. ఆతపమనగా ప్రకాశము (ఎండ). ఛాయ అనగా నీడ. అంధకారము (చీకటి) కాదు, అంధకారమున ప్రకాశము వుండదు. ఛాయయందు ప్రకాశము వుండునుగాని అసంపూర్ణముగ వుండును. ఛాయ ప్రకాశము వలననే కలుగును, సూర్య ప్రకాశము లేకపోయిన ఛాయ వుండదు. జీవాత్మ-పరమాత్మ రెండూ ఎప్పుడు కలిసే వుంటాయి.

మంత్రము 2 : యః సేతురీజానానామక్షరం బ్రహ్మ యత్పరమ్ ।

అభయన్తి తితీర్షతాం పారం నాచికేతం శకేమహి ॥

భావము :- యాగాది కర్మల నాచరించువారికి సేతువు వంటి నచికేతాగ్నినిగూర్చి తెలిసికొనుటకును ముముక్షువులకు సదాశ్రయమగు పరమాత్మనుగురించి తెలిసికొనుటకును మేము సమర్థులము.

మంత్రము 3 : ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవతు ।

బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ ॥

భావము :- జీవుడు మోక్ష సంసారములను పొందుటకు విద్యావిద్యలను సాధింప సమర్థుడు. ఆ రెండింటిని పొందుటకు సాధనముగ ఇచట రథకల్పన చేయబడుచున్నది. ఓ నచికేత! నీవు ఆత్మను; కర్మఫల భోక్తయగు జీవుని రథికునిగ గ్రహింపుము. శరీరమును రథముగ తలపుము (రథము అశ్వాదులచే లాగబడినట్లే; శరీరము ఇంద్రియములచే ఆకర్షింపబడును) బుద్ధిని సారథిగ భావింపుము. (సారథి అశ్వములను ప్రేరేపించి నడుపునట్లే, బుద్ధి ఇంద్రియములను ప్రేరేపించి శరీరమును ప్రవర్తింపజేయును) మనస్సును కళ్లెముగ గ్రహింపుము. సారథి అశ్వములను కళ్లెముద్వారా నియమించినట్లే సంకల్ప వికల్ప రూపమగు మనస్సు శ్రోత్రాది ఇంద్రియములను నియమించునని భావము.

రాత్రి నిద్దురపోతున్నప్పుడు సాధన చేస్తు ఈ భావన చేసుకోవాలి. హృదయము మీద దృష్టినుంచి పడుకోవాలి. అప్పుడు అక్కడినుండి మన శరీరముయొక్క కళ్లెములు నియంత్రింపబడుచున్నాయి అని భావించాలి. ఇంద్రియములకు ఆ కళ్లెములు వుంటాయి. మనస్సు ఆ కళ్ళెములను నియంత్రిస్తుంది. అయితే నువ్వు ఆత్మవుతప్ప, పైవేమి కాదు.

మంత్రము 4 : ఇన్ద్రియాణి హయానాహు ర్విషయాంస్తేషు గోచరాన్ ।

ఆత్మేన్ద్రియ మనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః ॥

భావము :- వివేకులగు మానవులు ఇంద్రియములను అశ్వములని చెప్పెదరు. ఇంద్రియ విషయములను అశ్వములయొక్క మార్గములని చెప్పుదురు. శరీరేంద్రియ మనోయుక్తమగు ఆత్మను 'భోక్త' అందురు. ఆత్మ మనస్సుతోకూడి నేత్రములద్వారా రూపమును చూచును. ఈవిధముగ ఇంద్రియ సంబంధమువలన విషయములను అనుభవించును. అపుడు ఆత్మను 'భోక్త' అందురు. ఇంద్రియ సంబంధము లేనప్పుడు ఆత్మ సుఖ దుఃఖములను అనుభవింపదు.

మంత్రము 5 : యస్త్వవిజ్ఞాన వాన్భవత్య యుక్తేన మనసా సదా ।

తస్యేన్ద్రియాణ్యవశ్యాని దుష్టాశ్వా ఇవ సారథేః ॥

భావము :- దుష్టాశ్వములు సారథి వశమున వుండనట్లే, వివేకజ్ఞానములేక, మనోనియమములేని బుద్ధియొక్క వశమున ఇంద్రియములు వుండవు. రథమునకు అశిక్షితములు, ఉన్మత్తములు అయిన అశ్వములను కూర్చిన, అవి సారథిమాట వినక రథమును పెడత్రోవ పట్టించును. దానియందు కూర్చున్న రథికుడు గమ్యస్థానమును చేరకపోవుటయేగాక ప్రమాదమునకు లోనగును. ఆవిధముగనే ఆత్మయు బుద్ధియొక్క వశమున లేని ఇంద్రియములవలన ప్రమాదమును పొందును.

మంత్రము 6 : యస్తు విజ్ఞానబాన్భవతి యుక్తేన మనసా సదా ।

తస్యేన్ద్రియాణి వశ్యాని సదశ్వా ఇవ సారథేః ॥

భావము :- ఏ బుద్ధి స్వాధీనమగు మనస్సు కలిగి విజ్ఞానవంతమై యుండునో ఆ బుద్ధికి ఇంద్రియములు సారథివశమున సదశ్వములవలె స్వాధీనములై యుండును.

నీ బుద్ధిని బట్టి నీ ప్రవర్తన వుండాలితప్ప నీకోరికను బట్టి ప్రవర్తన వుండకూడదు. జరిగేది దీనికి వ్యతిరేకము.

ధూమపానము అపాయము, నువ్వు చనిపోతావు అని చెప్పినా త్రాగుతూనే వున్నారు. ఇది బుద్ధి వక్రించిన దనటానికి నిదర్శనము. ఇలాంటి పరిస్థితులలో సద్బుద్ధి నిచ్చే గాయత్రిని కీలితముచేసి యెవరూ చేసుకోకూడదు అంటే ప్రమాదము. అందుచేత ఋషులు గాయత్రిని సార్వజనీనము చేశారు. పైగా టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నప్పుడు దానిని సరైన దిశలో వుపయోగించుకోవడానికి కావల్సి బుద్ధి ఈనాటి మనిషిలో లేదు కనుక ఋషులు గాయత్రిని అందరికీ అందించారు.

మంత్రము 7 : యస్త్వ విజ్ఞాన వాన్భవత్య మనస్కః సదాఽశుచిః ।

న స తత్పద మాప్నోతి సంసారం చాధిగచ్ఛతి ॥

భావము :- ఎవడు విజ్ఞానరహితుడై మనో నియమము లేక ఎల్లప్పుడు అశుచియై యుండునో అటువంటివాడు పూర్వము చెప్పబడిన మోక్షమును పొందలేడు. జనన మరణ రూప సంసారమునే పొందును.

ఇక్కడ మృత్యువు తర్వాత యేమౌతుంది? అని చెప్పబడే దానికి పృష్ఠభూమి వేస్తున్నాడు యముడు.

## శ్రేయోమార్గము - ప్రేయోమార్గము

మంత్రము 1 : అన్యచ్ఛ్రేయోఽన్యదుతైవ ప్రేయస్తే ఉభే నానార్థే పురుషం సినీతః ।

తయోః శ్రేయః ఆదదానస్య సాధు భవతి హీయతేఽర్థాద్య ఉప్రేయో వృణీతే ॥

భావము :- యముడు నచికేతున కిట్లు చెప్పెను. శ్రేయస్సు (విద్య) ప్రేయము (అవిద్య) భిన్నము లైనవి. ఈ రెండును భిన్న మార్గములు, ప్రయోజనములు కల వైనను పురుషుని బంధించును. ఆ రెండు మార్గములలో శ్రేయోమార్గమును ఆశ్రయించువాడు సాధువు అగును. ప్రేయోమార్గమును ఆశ్రయించువాడు యదార్థ లాభమును పొందలేడు. వాడు పతితుడు అగును.

శ్రేయ మనగా - సత్యము శాశ్వతము అగు సుఖము కల్గించే మార్గము. ఇది విద్యవలన కలుగును. మొదట కష్టము కలిగినను చివరకు శాశ్వత సుఖము లభించును. దీనిని శ్రేయోమార్గము అందురు. ధీరులు ఈ మార్గమునే అనుసరించెదరు.

ప్రేయమనగా - తాత్కాలిక సుఖము కలిగించు మార్గము. ఇది అవిద్యవలన కలుగును. మొదట సుఖము కలిగినను చివరకు కష్టము తప్పదు. ఈ ప్రేయోమార్గమును పండితులు ఆశ్రయించరు.

మృత్యువు తర్వాత యేమౌతుంది? అన్న ప్రశ్నకు జవాబుగ రెండు మార్గములలో పరిష్కారమునకు ప్రయత్నించవచ్చు అని జవాబు చెబుతున్నాడు యముడు నచికేతునితో.

**1. శ్రేయోమార్గము - ఇది ఆత్మజ్ఞానమువైపుకు తీసికువెడుతుంది.**

**2. ప్రేయోమార్గము - ఇది ఇంద్రియసుఖాల వైపుకు తీసికువెడుతుంది.**

శ్రేయోమార్గములో యజ్ఞయాగాదులు మొదలగునవి చేయువారు పొందే ఆత్మజ్ఞానమార్గమునే ప్రేయోమార్గమును పాటించేవారు అనుసరిస్తారు. కాని ముముక్షువులాగ కాకుండ ఇంద్రియసుఖముల నాశిస్తే మరణానంతరము యెక్కడికి వెళతాడు? ఇంద్రియ సుఖములను పూర్తిగ అనుభూతి చెందే లోకములకు వెళతాడు. అక్కడ ఆ అనుభవములను పూర్తిగఅనుభూతి చెందాక, క్రొత్తగ అక్కడ కర్మ చెయ్యలేదు కనుక మర్త్యలోకమునకు తిరిగి వస్తాడు. శ్రేయోమార్గములో వెళ్లేవారు మృత్యువునుగురించి తెల్సుకునే దారిలోకి తిన్నగా వెళ్లి దాన్ని అధిగమిస్తారు అని చెబుతున్నాడు.

ఇంకోవిధముగా చెప్పుకోవాలంటే మనము చేయవల్సినది ఒకటుంటుంది, చేయదలచినది ఒకటుంటుంది. ఆ రెండును మానవ

ఇది చేస్తే మంచిది అనేవి రెండు మనిషిని బంధిస్తాయి. ఏది చేయవలెను, యేది ఆచరింపవల్సియున్నది అన్నది పెద్దలవలన, శాస్త్రములవలన, అనేక గ్రంథముల వలన తెలిసికొని, దానినే ఆచరించుటకును కట్టుబడిగనుక వున్నట్లయితే నువ్వు రోజురోజుకు ముందుకు వెళతావు, తిప్పలుండవు, అనుమానాలుండవు. పట్టగలిగిన పరిస్థితిగాని, పట్టగలవాడుగాని రెండూ వుండవు. సాధు– అంటే మంచిది అని. సాధుమార్గము నీకు రాచబాట అవుతుంది. కాలక్రమములో కర్మయందలి క్లిష్టత తొలగిపోయి, మార్గము ఊర్ధ్వముఖమై, సుఖవంతమౌతుంది. ఇదే స్వర్గము. ముందు దీన్ని తెలిసికో! తెల్సికొంటే చనిపోవడమంటే యేమిటో, చనిపోయిన తర్వాత యేముంటుందో, చనిపోయిన తర్వాత జీవుడు వుంటాడా, వుండడా అనేది తెలుస్తుంది!

హీయతే – ర్థాద్య ఉ ప్రేయో వృణీతే – ఎవరైతే ఈ ప్రేయస్సు అనే దానికి ఆశ్రయిస్తాడో, వరిస్తాడో, వాడు అర్థము నుండి జాతి క్రిందికి పడిపోతాడు. అర్థమనగా ప్రయోజనము, పరమప్రయోజనము. ఏదైతే వాడికి కావల్సినటువంటిదో, దానినుండి జాతిపోతాడు. చివరకు పూర్తిగా పతనమౌతాడు.

మంత్రము 2 : శ్రేయశ్చ ప్రేయశ్చ మనుష్యమేత స్తౌ సమ్పరీత్య వివినక్తి ధీరః ।
శ్రేయోహి ధీరోఽభిప్రేయసో వృణీతే ప్రేయో మన్దో యోగక్షేమా ద్వృణీతే ॥

భావము :- శ్రేయస్సు, ప్రేయస్సు - ఈ రెండును కలిసియే మానవుని సమీపించును. ధీరుడగు పురుషుడు ఆ రెంటిని బాగుగ విచారించి హంస నీర క్షీరములను విడగొట్టినట్లే మంచి చెడులను వేఱుపరచును. అల్పబుద్ధి కలవాడు యోగక్షేమముల నాశించి పశుపుత్రాదిరూప ప్రేయోమార్గమునే వరించును. యోగమనగా అప్రాప్తమగు వస్తువును పొందుట(అపూర్వ వస్తుప్రాప్తి) లేక భగవత్స్వరూప ప్రాప్తి. క్షేమ మనగా కలిగిన దానిని సంరక్షించుకొనుట లేక భగవత్ప్రాప్తికి చేయు సాధనముల రక్ష.

మరణము తర్వాత యేమి జరుగుతుంది? అని ప్రశ్నించేవాడు ఏ మార్గమును అనుసరిస్తూ వుండాలి? శ్రేయోమార్గమును.

ఆ ప్రశ్న అడగటము చాల సులభము. కాని దానికి జవాబును అర్థము చేసికోవాలంటే దానికి తగిన పృష్ఠభూమి వుండాలి. శ్రేయోమార్గమును అనుసరిస్తేనే అర్థ మౌతుంది. కుతూహలము వుంటే సరిగాదు దానికి తగిన మార్గమైన శ్రేయోమార్గమును అనుసరిస్తేనే అర్థ మౌతుందితప్ప లేకపోతే అక్కడ కేవలము సిద్ధాంతముమాత్రమే అర్థ మౌతుందితప్ప ఇంకేమి లాభము పొందలేవు.

హీయతేఽర్థాద్య ఉ ప్రేయో వృణీతే– శ్రేయస్సును, ప్రేయస్సును బాగుగా పరిశీలన చేసుకుని 24 గం॥లు పనిచేయాలి. ధీరః–స్థిరముగా వున్నవాడు. అతను చేసే పనిని–తౌ సంపరీత్య– బాగుగా విశ్లేషణ చేసుకుని; –వివినక్తి– వివేచన చేసుకుంటాడు. కర్తవ్యమార్గములో పయనించేవాడు అనగా శ్రేయోమార్గములో పయనించేవాడు గురువుల మార్గములో వున్నవాడు. ప్రియమైన మార్గమును అనగా ప్రేయోమార్గమును అనుసరించేవాడు క్రమముగా పూర్తి పతనము చెందుతాడు అని ఋషులుచెబుతున్నారు.
అయితే ఈనాడు ప్రేయోమార్గము, శ్రేయోమార్గము రెండూ అవసరమే అని ఆ ఋషులే చెప్తున్నారు.

మంత్రము 3 : సత్వం ప్రియాన్ప్రియ రూపాంశ్చ కామా నభిధ్యాయ న్నచికేతోఽత్యస్రాక్షీః ।
నైతాం సృఙ్కాం విత్తమయీ మవాప్తో యస్యాం మజ్జన్తి బహవో మనుష్యాః ॥

భావము :– ఓ నచికేతుడ! నీవు స్త్రీ పుత్ర విత్తాది భోగములను సారహీనములని విచారించి త్యాగము చేసితివి. ఏ కుత్సిత మార్గమున అనేక జనులు ఆకృష్టులై నిమగ్నులగుచున్నారో నీవు ధనరూపమగు ఆ కుత్సిత మార్గమును ఆశ్రయింపలేదు.

మరణము తర్వాత యేమిటి? అనే దానికి శ్రేయోమార్గమును అనుసరించాలి. అయితే నేను చెప్పేదేమిటంటే మీరు మీ నిత్యజీవితమును మీకు నచ్చినట్లుగా జీవించండి. నేను శ్రేయోమార్గములో వున్నానా? ప్రేయోమార్గములో వున్నానా? అని చూసుకోవద్దు. రాత్రి నిద్రపోయేటప్పుడు శ్రేయోమార్గములోకి వెళ్ళండి. ఇంక నాకు జీవించే ఇచ్ఛ లేదు. నేను మరణిస్తున్నాను – అని అనుకుని పడుకో. అప్పుడు శ్రేయోమార్గమును అనుసరించట్లే!!

✍ పడుకునేటప్పుడు నువ్వేమి ఆలోచిస్తూ పడుకుంటావో నువ్వు అదే అవుతావు.

శ్రీరామశర్మ ఆచార్యగారు ఆత్మబోధ – తత్త్వబోధ చేసుకోమన్నది ఈ స్థితిని పొందటానికే.

పగలంతా ప్రేయోమార్గములో జీవించినా; రాత్రి నిద్రపోయేటప్పుడు శ్రేయోమార్గములోకి మరలండి. చాలు. విధానము అర్థమైతే ఈ సాధన యెంత సులభమో చూడండి.

మంత్రము 4 : దూరమేతే విపరీతే విషూచీ అవిద్యా యా చ విద్యేతి జ్ఞాతా ।
విద్యాభీప్సినం నచికేతసం మన్యే న త్వా కామా బహవోఽలోలుపన్త ॥

భావము :- విద్యావిద్యలు చీకటి వెలుగులవలె భిన్న స్వభావములు కలవియేగాక భిన్నఫలముల నిచ్చునట్టివిగకూడ ప్రసిద్ధములు. ఆ రెండింటిలో నిన్ను విద్యను కోరుచున్న వానినిగ తలచుచున్నాను. ఎందువలన అనగా కామోపభోగములు నిన్ను ఆకర్షింప లేకపోయినవి.

ఈనాటి దేశకాల పరిస్థితులలో వున్న విచిత్రతను గమనించండి.

ప్రేయోమార్గము – ద్వంద్వములలోకి తీసికెళుతుంది.

శ్రేయోమార్గము – జ్ఞానము వైపు తీసుకువెడుతుంది.

రెండింటిలోను అంతు లేదు. అలా వెళుతూనే వుంటారు. ఈ మంత్రమును వేటేవిధముగ విశ్లేషణ చేసికోవాలి.

మంత్రము 5 : అవిద్యాయామన్తరే వర్తమానాః స్వయం ధీరాః పణ్డితం మన్యమానాః ।
దన్ద్రవ్యమాణాః పరియన్తి మూఢా అన్ధ నైవ నీయమానా యథాన్ధా ॥

భావము :- అవిద్యారతులైన జనులు తామే ధీరుల మనియు, శాస్త్రజ్ఞానము కలవార మనియు తలచెదరు. అట్టి మూఢులు గ్రుడ్డివానిచే తీసికొని వెళ్ళబడు గ్రుడ్డివారివలె జననమరణ వ్యాధి దుఃఖములతో కూడిన దుష్టమార్గముననే ప్రవర్తించెదరు.

## నేడు 'శ్రేయో - ప్రేయో' మార్గములు రెండు ఆచరణీయములే

పూర్వకాలములో ప్రేయోమార్గములో వెళ్ళడం అనేది గ్రుడ్డివానికి, గ్రుడ్డివాడు దారి చూపడము. కానీ ఈనాడు శ్రేయోమార్గము మఱియు ప్రేయోమార్గము రెండూ ఆచరించాలి. రమణమహర్షి, జిల్లెళ్ళమూడి అమ్మ, అరవిందో జీవితములు యీ రెండు మార్గములను అనుసరించాలి అని చెప్పాయి. అరవిందో ఆ విషయమును తను పుస్తకములలో వ్రాశాడుకూడ. యోగవిద్యను రెండు రకాలుగ వుపయోగించుకోవచ్చు. నచికేతాగ్నితో కోరికలు తీర్చుకోవచ్చు. లేకపోతే యముడి యొక్క యోగవిద్యతో సమాధిస్థితిని దాటిపోయి మృత్యువు తర్వాతేమౌతుందో తెల్సికోవచ్చు. ఈనాడు 2 మార్గాలు వుండాలి.

తూర్పుదేశాల వారికి శ్రేయోమార్గం, ఆధ్యాత్మిక విషయంలోను; పడమరదేశములు ప్రేయోమార్గము, భౌతికసుఖముల విషయంలోను ప్రవర్తిస్తున్నాయి. ఇవి రెండూ కలవాలి. తూర్పు, పడమర దేశాల కలయికను ఇ.కె.గారు ప్రాక్పశ్చిమాల కలయికగా వర్ణించారు.

మంత్రము 6 : న సామ్పరాయః ప్రతిభాతి బాలం ప్రమాద్యన్తం విత్తమోహేన మూఢమ్ ।
అయం లోకోనాస్తి పర ఇతి మానీ పునః పునర్వశ మాపద్యతే మే ॥

భావము :- ధన వ్యామోహముచే అకృత్యములు చేయు మూఢునకు పరలోకసాధనము కనుపించదు. వానికి ఈ లోకమే కానీ పరలోక మనునది లేదు. ఈ విధముగ తలచువాడు జననమరణములు కలవాడై మృత్యువునగు నాకు వశుడగుచుండును.

ప్రేయోమార్గములో వున్నవారికి మరణము తర్వాత యేమౌతుందో తెలియదు. దాన్నిగురించి వారు పట్టించుకోరు. వారు మఱల మఱల నా వద్దకు వచ్చి తిరిగితిరిగి పుడుతువుంటారు.

మంత్రము 7 : శ్రవణాయాపి బహుభిర్యో న లభ్యః శృణ్వన్తోఽపి బహవో యం న విద్యుః ।
ఆశ్చర్యో వక్తా కుశలోఽస్య లబ్ధాఽఽశ్చర్యో జ్ఞాతా కుశలాను శిష్టః ॥

భావము :- అనేక జనులకు ఆత్మవిద్య వినుటకును అవకాశము లభింపదు. (సామాన్యముగ అధికజనులు సుఖసాధనములను సమీకరించుకొనుట యందును, ధన సంపాదన యందును లగ్నమై యుందురు) వినిన వారిలో అనేక జనులు ఆత్మతత్త్వమును గ్రహింపలేరు. ఆత్మవిద్యను చెప్పగల వాడు అనేక జనులలో యే ఒకడో వుండును. అందును నిపుణుల సంఖ్య మఱియు అల్పము. తత్త్వజ్ఞానియగు గురువుచే బోధింపబడిన ఆత్మజ్ఞానియు దుర్లభుడే.

శ్రీరామకృష్ణపరమహంస దగ్గరకు ప్రేయోమార్గములో వున్నవారు అనేకమంది రావడము మొదలెట్టారు. ఆయన 'నేను యేదో ఆధ్యాత్మికవిద్యను చెప్పాలని వస్తే అది తప్ప అన్నీ అడుగుతున్నారు. మఱి నేనేమి చెయ్యాలి?' అని ఆలోచించుకుంటున్నాడు. అప్పుడే మూడురాత్రులపాటు శిరిడిసాయి తన శరీరమును వదిలేశాడు. అప్పుడు జరిగిన ఒక విచిత్రమైన సంఘటనలో శ్రీరామకృష్ణపరమహంసయొక్క ఆవేదనను అనగా ప్రేయోమార్గములో వెళ్లేవారు అధికముగా వస్తున్నారు; నేనేమో ప్రేయో మఱియు శ్రేయో మార్గములు రెండింటిలోను వుండే వారిని తయారుచెయ్యాలనుకుంటున్నాను. అది సంభవ మవ్వడము లేదు అని చింతిస్తుంటే అప్పుడు శిరిడిసాయి ' సామాన్యులను నేను ప్రేయోమార్గము వైపు ఆకర్షించి శ్రేయోమార్గము వైపు నేను వారిని మళ్ళిస్తాను. నా శరీరము వున్నా లేకపోయిన నేను ఆ పని చేస్తాను ' అన్నాడు. ఎందుకంటే మృత్యువును అర్థము చేసుకున్న వారికి శరీరము వున్నా లేకపోయిన ఒకటే. అందుచేత ఆధ్యాత్మికజగత్తులో ఒక విప్లవము వచ్చింది. అందుకే గురుదేవులు శ్రీరామశర్మఆచార్యగారు ' విచారక్రాంతి 'అనగా ఆలోచనలలో విప్లవము రావాలి' అనంటారు. ఏంటా విప్లవము? కోరికలు కోరుకోండి. కానీ ఆ కోరికలు కోరుకున్న తర్వాత మీరెలా జీవించాలంటే శ్రేయోమార్గములో. ప్రతిరోజు నాకు క్రొత్త జన్మే, ప్రతిరాత్రి నాకు క్రొత్త మృత్యువే అన్న స్థితిలో జీవించాలి. ఈ ఒక్క భావముగనుక హృదయాలలోకి ఎక్కించుకుంటే సరైన దారిలో పడినట్లే. ఆధ్యాత్మికవిద్య వైపు అడుగులు వేస్తున్నట్లే.

## 'ఆత్మ' అనే దాని వివరణ

మంత్రము 8 : న నరేణావరేణ ప్రోక్త ఏష సు విజ్ఞేయో బహుధా చిన్త్యమానః ।

అనన్యప్రోక్తే గతిరత్ర నాస్తి అణీయా న్హ్య తర్క్య మణుప్రమాణాత్ ॥

భావము :- కలదని, లేదని, శుద్ధస్వరూపమని, కాదని అనేక విధములుగ చింతింపబడు ఈ ఆత్మనుగురించి అల్పజ్ఞుడగు మానవుడు బోధించిన బాగుగ అర్థము కాదు. అభేద దర్శియగు ఉత్తమ గురువు దీనిని బోధించిన ఎటువంటి సందేహము వుండదు. ఈ ఆత్మ సూక్ష్మమైన అణువుకంటె మిక్కిలి సూక్ష్మమైనది. ఆత్మయొక్కస్థితి ఊహకును అందనటువంటిది.

శ్రీరామకృష్ణపరమహంస యెవరు? ఈనాడు శ్రీరామశర్మఆచార్యగా వచ్చి గాయత్రీమంత్రమును, యజ్ఞవిద్యను సర్వులకు అందుబాటులోకి తెచ్చి విచారక్రాంతి ద్వార నవప్రపంచమును నిర్మించి పృథ్వినే స్వర్గముగా మారుస్తాను అన్న అతి ఉచ్చస్థాయి చేతనత్వము. వివేకానంద తన జ్ఞానమును యెవరికి యిచ్చాడు అంటే అరవిందోకి. కనుక గురువు లందఱు కలగలిసి వున్నారు. వారిలో వారికి యేవిధమైన తేడాలు లేవు. వారివారి శిష్యులు ఆ గురువులు చెప్పిన మార్గములో పయనిస్తే తప్పక లక్ష్యమును పొందితీరుతారు.

ఉపనిషత్తులలో ఈ జ్ఞానము అనగా ప్రేయోమార్గము మఱియు శ్రేయోమార్గములు రెండు ఆచరించమని చెప్పబడలేదు. శ్రేయోమార్గంలో వెళితేనే ఆత్మజ్ఞానం లభిస్తుంది అని చెప్పబడి వున్నది. ఇది వేల సంవత్సరాల క్రిందట చెప్పబడినది. ఈనాడు ఈ దేశకాల పరిస్థితుల్లో ప్రేయోమార్గాన్ని వదలవల్సిన అవసరము లేదు. కానీ ఆ మార్గములోనే వుంటే గంగలో దిగుతావు. శ్రేయోమార్గములోకి వెళ్ళాలి. నిత్యజీవితములో ప్రేయోమార్గములో జీవించు. రాత్రిపూట ఒంటరిగ నిద్రపోయేటప్పుడు శ్రేయోమార్గములోకి వెళ్లిపో.

మంత్రము 9 : నైషా తర్కేణ మతిరాపనేయా ప్రోక్తాన్యేనైవ సుజ్ఞానాయ ప్రేష్ఠ ।

యాం త్వమాపః సత్యధృతిర్బతాసి త్వాదృజ్ నో భూయాన్నచికేతః ప్రష్టా ॥

భావము :- ఓ ప్రియమైన నచికేతుడ! నీవు పొందిన ఈ ఆత్మజ్ఞానము తర్కముచే గ్రహింప తగినది కాదు. బ్రహ్మజ్ఞానియగు గురువు బోధించిననే అర్థమగును. నీవు సత్యవిషయకమైన పట్టుదల కలవాడవు. నచికేత! నీవలె మంచి విషయములను తెలియకోరు విద్యార్థి మాకు మఱల లభించుగాక!

బాగ ఆత్మజ్ఞానము తెలిసున్న వ్యక్తి తన నోటితో ఈ విషయములను చెబితేనే అర్థ మౌతుంది. లేకపోతే అది చెప్పడమువఱకే పరిమితమౌతుందిగానీ అర్థముకాదు, ఆచరణలోకి రాదు.

మంత్రము 10 : జానామ్యహం శేవధి రిత్యనిత్యం నహ్యధ్రువైః ప్రాప్యతే హి ధ్రువం తత్ ।

తతో మయా నాచికేత శ్చితో౽గ్ని రనిత్యైర్ద్రవ్యైః ప్రాప్తవానస్మి నిత్యమ్ ॥

భావము :- నేను కర్మఫల రూప నిధి అనిత్యమని యెరుగుదును. అనిత్యములగు కర్మరూప సాధనములచే నిత్యమగు పరమాత్మ రూప పదార్థము సాధ్యముకాదు. (అనిత్య ద్రవ్యములచే అశాశ్వతమగు స్వర్గాది సుఖమే లభించును) నేను ఇపుడు యే అగ్నికి నీ పేరు పెట్టితినో ఆ నాచికేతాగ్నిహోత్రమును చేసితిని. ఆ అనిత్య కర్మలచేత ఈ యమపదవిని పొందితిని.

పైన చెప్పిన శ్లోకమునకు వివరణ యివ్వడము కొంచెము కష్టమే. చిన్మయానందస్వామి దీనికొక చక్కని వివరణిచ్చాడు.

పై మాటలు యముడు తనలో తాను అనుకుంటున్నాడు. నచికేతుడికున్న లాంటి బుద్ధి నాకు లేకపోయింది. నచికేతాగ్నిహోత్రమును నేనుకూడ చేశాను. అయితే దానితో ఆత్మజ్ఞానమును  పొందకుండ యమపదవిని పొందాను.

నచికేతునికి నచికేతాగ్నినిగురించి అప్పుడు చెబుతున్నాడు. అంటే నచికేతుడు దాన్ని నిర్వర్తించి వుండడు. మరి యెవరు నిర్వర్తించి వుంటారు? యముడు దాన్ని నేర్చాడు కనుక దానిలో ఆయన నిపుణుడు. అయితే నచికేతాగ్ని యేమిస్తుంది? పావక, పవమాన, శుచి అనే అగ్నుల నిస్తుంది. ఇవి అశాశ్వతములగు సంపదలనిస్తాయి. నేను వాటిని కోరుకున్నాను అని అనుకుంటాడు యముడు.  ఈ తొమ్మిదేళ్ళ బాలుని విశేష ఆలోచనాశక్తి నాకు లేకపోయిందే అనికూడ అనుకుంటాడు. ఇక్కడ గురువు తన చిన్నతనములో చేసిన తప్పిదాలను గుర్తుచేసుకుంటున్నాడు అని చిన్మయానంద వివరణ యిచ్చారు.

మంత్రము 11 : కామస్యాప్తిం జగతః ప్రతిష్ఠాం క్రతోరానన్త్యమభయస్య పారమ్ ।
స్తోమం మహదురుగాయం ప్రతిష్ఠాం దృష్ట్వా ధృత్వా ధీరో నచికేతోఽత్యస్రాక్షీః ॥

భావము :- ఓ నచికేత! నీవు ఈ లోకస్థితిని చక్కగ గ్రహించితివి. ఈ ఐశ్వర్యములు భోగ, భాగ్యములు, కోరికలు, స్వర్గ ఫలము నిచ్చు యాగములు అన్నియు అసారములు అని గ్రహించి వానిని కడు ధైర్యముతో విసర్జించితివి. నీవు సర్వశ్రేష్ఠుడవగు ధీరుడవు.

యముడు తన చిన్నతనములో చెయ్యలేని దానిని బాలుడైన నచికేతుడు సాధించగలిగాడు. ఏమిటి సాధించాడు? కోరికలన్నింటిని ప్రక్కనపెట్టి శ్రేయోమార్గము వైపు వెళ్లగలిగాడు.

మంత్రము 12 : తం దుర్దర్శం గూఢ మనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్ ।
అధ్యాత్మ యోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి ॥

భావము :- ఆత్మ అతి సూక్ష్మమగుటవలన ఈ నేత్రములతో చూచుట సాధ్యపడదు. అది అతి ప్రాచీనమైనది, బుద్ధియను గుహయందు వుండును. అటువంటి విశిష్ట గుణములు గల ఆత్మను గ్రహింపవలెనన్న, మనస్సును ఇతర విషయములనుండిమరల్చవలెను. ఆత్మయందే స్థిరముగ వుండునట్లు దృఢ ప్రయత్నము చేయవలెను. ఈ అధ్యాత్మ యోగబలముచేత ధీరుడగు పురుషుడు ఆత్మతత్త్వమును గ్రహించి సుఖదుఃఖములను వదిలిపెట్టును.

రాత్రి పడుకునేముందు మీరు యేమి ఆలోచించుకోవాలి? ఈ శరీరములోనే హృత్పద్మములో ఆత్మ  ఆసీనమై వున్నది అని, దాని మీద దృష్టినుంచి నిద్రించాలి.

మంత్రము 13 : ఏతచ్ఛ్రుత్వా సమ్పరిగృహ్య మర్త్యః ప్రవృహ్య ధర్మ్యమణుమేత మాప్య ।
సమోదతే  మోదనీయం హి లబ్ధ్వా వివృతం సద్మ నచికేతసం మన్యే ॥

భావము :- మానవుడు ఈ ఆత్మతత్త్వమును విని చక్కగ గ్రహించి ధర్మ విశిష్టమైన ఆత్మను దేహమునుండి వేఱుచేసి సూక్ష్మమగు ఆత్మను పొందును. విద్వాంసుడగు మానవుడు హర్షింపతగిన ఆత్మను పొంది మిక్కిలి ఆనందించును. ఓ నచికేత! నీకు బ్రహ్మ భవన ద్వారము తెఱువబడి యున్నట్లు తలచుచున్నాను.

నువ్వు యెప్పుడైతే రాత్రి శ్రేయోమార్గములో ప్రవేశించి ఆజ్ఞాచక్రము వద్ద జ్యోతి దర్శనము చేస్తావో అప్పుడు నీకు కచ్చితముగ ఆత్మజ్ఞానము లభిస్తుంది.

## ధర్మసూక్ష్మము నడిగిన నచికేతుడు

మంత్రము 14 : అన్యత్ర ధర్మాదన్యత్రా ధర్మా దన్యత్రాస్మా త్కృతాకృతాత్ ।

భావము :- నచికేతుడు ఇట్లడుగుచున్నాడు. ఓ యమదేవ! నేను యోగ్యుడనని నీవు తలచిన, ధర్మా ధర్మముల కంటెను, ఈ కార్యకారణ రూప ప్రపంచము కంటెను, భూత భవిష్యద్వర్తమాన కాలముల కంటెను భిన్నముగ నీవు దేనిని చూచుచున్నావో దానిని నాకు చెప్పుము.

నచికేతుడు నాకు ధర్మసూక్ష్మముగురించి చెప్పు అంటాడు యముడితో. యముడు నచికేతునికి ధర్మ సూక్ష్మముగురించి చెప్పేశాడు. నచికేతునికి అది అర్థము కాలేదు. మనకు అసలు అర్థము కాలేదు. ప్రతిరోజు రాత్రి మీరు శ్రేయోమార్గములోకి వెళితేతప్ప ఆ ధర్మసూక్ష్మము అర్థము కాదు. అందుచేతనే నచికేతుని ద్వారా ఉపనిషత్కారుదు తిరిగితిరిగి ఆ ప్రశ్ననే అడిగిస్తాడు. ఎందుకంటే మనుష్యులకి ఒకసారి చెబితే అర్థము కాదు అని ఋషులకి బాగ తెలుసు. నచికేత స్థితిలో వున్న వ్యక్తి చేత మరలమరల ఆ ప్రశ్ననే అడిగిస్తున్నాడు.

## ఓంకారమే సర్వోన్నతము అనిన యముడు

మంత్రము 15 : సర్వే వేదా యత్పద మామనన్తి తపాంసి సర్వాణి చ యద్వదన్తి ।
యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తేపదం సఙ్గ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్ ॥

భావము :- యమదేవుడు ఇట్లు పలికెను. సకల వేదములు ఏ పదమును గమ్యముగ వర్ణించుచున్నవో, సకల తపస్సులు దేనిని పొందుటకు సాధనములని చెప్పెదరో, విజ్ఞులు దేనిని పొందకోరి బ్రహ్మచర్య వ్రతమును ఆచరించెదరో ఆ పదమును సంగ్రహముగ చెప్పెదను. సర్వ కర్మ ఫల స్వరూపము, సర్వజన ధ్యేయము అయినది ఓంకారమే.

రాత్రి పడుకునేటప్పుడు శ్రేయోమార్గములోకి వెళ్లేందుకు మీరు ఆ ఓంకారమును వుచ్చరించగలిగితే ఆత్మజ్ఞానమును పొందగలరు. దీనిని నిరంతరము జపిస్తే అనగా శ్రేయోమార్గములోకి వెళ్లినపుడు మాత్రమే వుచ్చరిస్తే అద్భుత ఫలితమును పొందుతారు. ప్రేయోమార్గములో వున్నప్పుడు అంటే అది మహా నటన అవుతుంది. యముడు ఆత్మ అనగ ' ఓం ' అన్నాడు.

మంత్రము 16 : ఏ తద్ధ్యే వాక్షరం బ్రహ్మ ఏ తద్ధ్యే వాక్షరం పరమ్ ।
ఏ తద్ధ్యే వాక్షరం జ్ఞాత్వా యో యదిచ్ఛతి తస్య తత్ ॥

భావము :- ఈ ఓంకారమే బ్రహ్మ స్వరూపము. ఓంకారమే పరబ్రహ్మ స్వరూపము. ఈ నాశనములేని ఓంకారమును తెలిసికొని ఎవడు దేనిని కోరిన, వానికది లభిచును. (పరబ్రహ్మను సేవించిన 'తెలిసికొనదగినది' అపరబ్రహ్మను సేవించిన 'పొంద తగినది' లభించును.)

మహాత్ముల జీవితాలే దీనికి ఉదాహరణ. వారు యీ ఓంకారమును వుపయోగించే అనేక చమత్కారములు చేస్తారు.

మంత్రము 17 : ఏత దాలమ్బనం శ్రేష్ఠ మేత దాలమ్బనం పరమ్ ।
ఏత దాలమ్బనం జ్ఞాత్వా బ్రహ్మలోకే మహీయతే ॥

భావము :- ఈ ఓంకారరూప ఆలంబనము బ్రహ్మ ప్రాప్తికి సర్వశ్రేష్ఠమైనది. ఈ ఆలంబనము పరాపరబ్రహ్మ విషయకమైనది. ఆ ఆలంబనమును గ్రహించి సాధకుడు బ్రహ్మలోకమున బ్రహ్మవలె ప్రకాశించును. అందరికి ఉపాసింపతగినవాడై యుండును.

బ్రహ్మలోకము అనగా యేమిటి? ఈ సృష్టి అంత ఎక్కడినుండి సృజించబడినదో ఆ లోకము. దాన్ని పట్టుకుంటే భూలోకములోనే కాదు అన్ని లోకములలోకూడ నువ్వు పూజించబడతావు.

మాతాభగవతీదేవి(శాంతికుంజ్ ఆశ్రమము, హరిద్వార్) తన జీవితచరిత్రలో యిలా అంటుంది. 'గురుదేవులు శ్రీరామశర్మఆచార్యని మీరు యేదో గాయత్రిపరివార్‌ను స్థాపించిన వ్యక్తిగానే చూస్తున్నారు. హిమాలయాలలో యితర గ్రహాలనుండి వచ్చిన మహాత్ములు ఆయనకి సాష్టాంగదండప్రణామములు ఆచరించుట నేను స్వయముగా చూశాను'.

ॐ అనే దాని వివరణే గాయత్రి మంత్రము. గాయత్రిమంత్రము నిజానికి ఒక మంత్రము కాదు. ఓం అనేది భూర్, భువః , స్వః గా వ్యాపనము చెందినది. పావక, పవమాన, శుచి అగ్నులలో గాయత్రి యెలా వివరింపబడుతుందో అని తెలిపేదే ఓంకారము. గాయత్రిమంత్రము అనగా యేమిటి? ఓంకారముయొక్క వివేచన.

అది యెలా జరుగుతుందో క్రింది శ్లోకములో చెప్పాడు.

## 'ఆత్మ' మహాత్మ్యము - భగవద్గీతలోని వివరణ

మంత్రము 18 : నజాయతే మ్రియతే వా విపశ్చి న్నాయం కుతశ్చిన్న బభూవ కుతశ్చిత్ ।

అజోనిత్యః శాశ్వతో౽యం పురాణో న హన్యతే హన్యమానే శరీరే ॥

భావము :-చైతన్య స్వరూపమగు ఆత్మ పుట్టదు, మరణించదు. ఈ ఆత్మ యే ఇతర కారణము చేతను ఏర్పడదు. అందువలన ఆత్మ పుట్టుకలేనిదనియు, శాశ్వతమైన దనియు, అతి ప్రాచీనమైన దనియు పెద్దలు చెప్పుదురు. శరీరము నశించినను ఆత్మ నశింపదు.

మంత్రము 19 : హన్తా చేన్మన్యతే హన్తుం హతశ్చే న్మన్యతే హతమ్ ।

ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే ॥

భావము :- చంపువాడు 'నేను ఆత్మను చంపుతున్నాను' అని తలచినను; చంపబడువాడు 'నేను చంపబడుచున్నాను' అని తలచినను ఆ ఇరువురు ఆత్మనుగురించి యెంతమాత్రము తెలియనివారని గ్రహించవచ్చును. ఆత్మ దేనిని చంపదు. దేనిచేత చంపబడదు.

మీరు కఠోపనిషత్తుయొక్క సాధనావిధానము లోతులలోకి వెళ్లాలి. నచికేతుడికి యము డిచ్చిన మూడు వరముల ప్రాముఖ్యము మీకు తెలియాలి. ఆ మూడువరాలు మీకు మీ నిత్యజీవితములో వుపయోగపడకపోతే కఠోపనిషత్తు చదవడము అనవసరము.

ఉపనిషత్తులలో చెప్పబడిన ప్రతి కథ, మనయొక్క చరిత్రే. మన కది వుపయోగపడాలి. శాస్త్రవేత్త తీవ్రమైన సాధన చేసి ఒక క్రొత్త విషయమును కనుగొన్న తర్వాత మీరు తీవ్రమైన సాధన చెయ్యవల్సిన అవసరము లేదు. ఆ సిద్ధాంతమును అవగాహన చేస్కుని, ఆచరిస్తే చాలు. అతడు కనిపెట్టిన వస్తువును మీరు వుపయోగించుకుంటే చాలు. అతను కష్టపడి కనిపెట్టి వుండవచ్చు, కానీ మీరు దాన్ని వుపయోగించుకుంటే చాలు. ఆధ్యాత్మికజగత్తులో కూడ సిద్ధాంతమును జాగ్రత్తగ అవగాహన చేసికోవాలి.

సాధనలో తీవ్రత అక్కర్లేదు, శ్రమ అక్కర్లేదు. కావల్సినది యేమిటంటే - ఆ సాధనయొక్క లక్ష్య యేమిటి అనేది తెలియాలి.

మొత్తము అధ్యాత్మికత సూర్య, చంద్ర, అగ్నుల మీదే ఆధారపడి వుంటుంది. లలితాసహస్రనామములో కూడ 'సూర్యచంద్రాగ్నిలోచన' అని వస్తుంది. వీటిని వశిష్ఠులవారు తన వశిష్ఠ రామాయణములో 'పావక, పవమాన, శుచి' అని వర్ణిస్తాడు. కఠోపనిషత్తులోని మూడు వరాలు పొందటానికి మూడు స్థితులు చెబుతాడు గీతాచార్యుడు.

క్షరపురుషుడు, అక్షరపురుషుడు, పురుషోత్తముడు. క్షరపురుషుడు-నాశనమయ్యేవాడు. మనుష్యులలో వున్న క్షరపురుషులని మనము గుర్తించలేము. అందుకే నచికేతుడు ' నా తండ్రి మఱల నన్ను గుర్తించుగాక! ' అని యముడిని అడుగుతాడు. ఆ వరమే అంత. నచికేతుడుని ఆయన తండ్రి గుర్తిస్తే మన కేంటి లాభము? ఎందుకంటే మిమ్మల్నిగూడ మీ తండ్రులు గుర్తిస్తారు. ఆ సంబంధములు మర్చిపోకండి. క్షరపురుషుడి జీవితవిధానములో మనము వేదోక్తమార్గమును మర్చిపోయాము. ఎన్నిసార్లు చెప్పినా మనము ఆత్మలమని మర్చిపోతాము.

మీకు కమలా ఫలములు కావాలంటే మామిడి మొక్కలను నాటరుగదా! కాని ఆధ్యాత్మికజగత్తులో జరుగుతున్న తప్పేమి టంటే ఇంగితజ్ఞానమును వుపయోగించము. ఇక్కడకూడ ఏ సాధనచేస్తే; దాని ఫలితమే వస్తుంది. అది నచికేతుడు యముడిని అడిగిన మొదటి వరము. కనుక మొదటి వరములోని సూత్రము యేమిటంటే నాటుకున్నదే కోసుకుంటారు. మీకు చాల బాధలు వున్నాయి అంటే కారణము అవి మీరు నాటుకున్నవేతప్ప యింకేమి కారణము కాదు. 'అవి నేను నాటుకున్నవే' అనే దమ్ము వుండాలి మీకు. అప్పుడు చెప్పినది అర్థమైనట్లు. ప్రక్కవాడిని మీ కష్టములక్కారణమని నిందిస్తారు. ఎవరూ, యెవరినీ, యేమీ చెయ్యలేరు.

రెండవవాడు అక్షరపురుషుడు. దాన్ని మనలో వున్న జీవాత్మ అంటాము. ఈ జీవాత్మ మనము జంతుయోనిలోంచి బయటపడ్డాక మళ్ళీ మనమే మానవజీవితముయొక్క సాఫల్యము పొందిన తర్వాత మాత్రమే జీవాత్మ మనలను వదిలిపెడుతుంది. ఈ మధ్య వున్నదంతాకూడ జీవాత్మమీద క్షరపురుషుడు -సూత్రే మణిగణా ఇవ-లాగ వర్తిస్తాడు. అందుకే యముడు చెప్పినది నచికేతుడు తిరిగి అంతా అప్పజెప్పగానే యముడు సంతోషించి నేను నీకు క్రొత్త వరము ఇస్తున్నాను అంటాడు. అదేమిటి? ఈ అగ్నివిద్య నీ పేరుమీద నచికేతాగ్ని అని ప్రసిద్ధి చెందుతుంది అంటాడు. ఎందుకు? క్షరపురుషుడికి భౌతిక జీవితముతప్ప యింక యేమి గుర్తుండదు. ఈ శరీరముద్వారా మీరు మిగతా విషయములను గుర్తుతెచ్చుకోలేరు.

అక్షరపురుషుడి దానిలో ఆ చిన్న చేతనత్వమునుండి, ముసలితనమువఱకు నేను ఒకే స్థితిని కాపాడుకోగలిగాను కనుక మీకు ' ఇది నేనే ' అనే ఒక భావన కలుగుతుంది. చిన్నప్పుడున్న శరీరము కచ్చితముగ నువ్వు కాదు. వైద్యవిధానములోకూడ ప్రతి 7 సంవత్సరములకొకసారి శరీరములోని అన్ని కణములు, కోశములు మారిపోతాయని చెప్పబడి వున్నది.

కఠోపనిషత్తులో యీ విషయములన్నీ క్లుప్తముగానే చెప్పబడి వుంటాయి. ఎందుకు? మన ఋషులయొక్క ఒక మాట యేమిటంటే 'ఆత్మవిద్యను నీయంతట నువ్వు నేర్చుకోలేవు. అది అసంభవము' అని. రమణమహర్షి మొదలైనవారు తెల్సికొన్నారుగదా! అలా తెల్సికొన్నవారి జీవాత్మ కొన్ని విశేషమైన పరిస్థితులలో క్రియాత్మకమైనది. ఎందుకు అయ్యింది? దాన్ని యెలా క్రియాన్వితము చేసుకోవాలి? అనే దానికి ఒక పెద్ద శాస్త్రమున్నది. అలా జరగటానికి ఒక బాహ్యకారణము వుండితీరాలి. ఒక సంఘటనో, బాహ్యకారణమో లేకండ, నీ అజ్ఞానమును తీసివేసే ఒక సంఘటన జరుగకుండ, గురువు లేకుండ నువ్వు యీ ఆత్మవిద్య వైపు వెళ్ళలేవు. ఆత్మవిద్యలో జ్ఞానమును అగ్నితో పోలుస్తారు.

జ్ఞానాగ్ని దగ్ధకర్మాణి-అంటాడు గీతలోకూడ.

యస్య సర్వే సమారమ్భాః కామసంకల్పవర్జితాః ।
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పణ్డితం బుధాః ॥ (అ॥4, శ్లో19)

తాత్పర్యము :- ఓ అర్జునా! ఎవనియొక్క శాస్త్ర విహితము లయిన కర్మలన్నియు యెట్టి కోరిక, సంకల్పము లేక జరుగునో మఱియు యెవని సమస్తకర్మలు జ్ఞానరూపమైన అగ్నిలో భస్మమైపోయినవో, అట్టి మహాపురుషుని జ్ఞానులు సైతము పండితుడని యందురు.

అగ్ని అనేమాట వేదాలలో వాటిలో యెక్కడ వాడినా అది జ్ఞానము అని అర్థము చేసుకోవాలితప్ప, దీపాలుగా అర్థము చేసుకోకండి. దీపాలు క్షరపురుషుడికి సంకేతము. అవి అశాశ్వతము. నూనె వున్నంతసేపు వుంటాయి. తర్వాత నశించిపోతాయి. జ్ఞానాగ్ని – శాశ్వతము; అదే అక్షరపురుషుడు.

యముడు కఠోపనిషత్తులో చెప్పబడిన అగ్నికి 'నచికేతాగ్ని' అనే పేరు యెందుకు పెట్టాడు? అంతవఱకు వేదాలలో, ఉపనిషత్తులలో చెప్పబడిన అగ్ని; ఈ నచికేతాగ్ని రెండు వేఱు. కనుక యీ అగ్నిని నచికేతాగ్ని అన్నాడు. అది మీకు అర్థమవ్వాలి. మీరు నచికేతాగ్నిని వుపయోగించుకుంటున్నారా; పవమానాగ్నిని వుపయోగించుకుంటున్నారా; శుచిఅగ్నిని వుపయోగించుకుంటున్నారా? అనేది మీకు చాల స్పష్టముగ తెలియాలి. అది పుస్తకాలలో చెప్పలేరు. అసంభవ మది. జ్ఞానమును నువ్వు పుస్తకముద్వారా గ్రహించగలగాలి అంటే ముందు ఆ జ్ఞానమును తెల్సికోగలిగిన శబ్దవిజ్ఞానము వుండాలి. దాన్ని శ్రుతి అంటారు. శబ్దవిజ్ఞానము అనగా యేమిటి? వినటముద్వారా గ్రహించడము.

## 'శాంతిపాఠము' అర్థమును గ్రహించండి

అందుచేత ఉపనిషత్తు చదువుతున్నప్పుడు –నచికేతాగ్ని– అనేమాట మనకు అర్థమైపోయింది అనుకుంటే మనకేమి అర్థము కాలేదు అని అర్థము. కాని ప్రస్తుతము చెప్పినది సాధన చేసుకుంటే చాలు. ముఖ్యముగ ఉపనిషదారంభములో యిచ్చిన శాంతిమంత్రమును బాగ అర్థము చేసికోండి. శాంతిమంత్రములో ఆ సాధనా ఫలితములను యెలా పొందగలరో చెప్పబడివున్నది. వేదాలలో ఐదే ఐదు శాంతిమంత్రములు చెప్పబడి వున్నాయి. కఠోపనిషత్తులో యిచ్చిన శాంతిపాఠము–

ఓం సహనావవతు । సహనౌభునక్తు । సహవీర్యంకరవావహై । తేజస్వినావధీతమస్తు । మావిద్విషావహై ।
ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥

భావము : ఓ సర్వరక్షక! మా గురుశిష్యులను రక్షింపుము. మమ్ములను పరిపాలింపుము. మేము ఉభయులము విద్యా సంబంధమగు సామర్థ్యమును పొందుదుముగాక! మా ఉభయుల అధ్యయనము శక్తివంతమగుగాక! మేము ద్వేషింపము (మాలో మేము ద్వేషించుకొనము. ఇతరులను ద్వేషింపము). మూడు విధములగు దుఃఖము శాంతించుగాక !!!

ఈ శాంతిమంత్రము మీ జీవితముయొక్క ఆధారమవ్వాలి. అప్పుడుగాని కఠోపనిషత్తులో చెప్పబడిన ఆ జీవితవిధానము మీకు అర్థము కాదు. దీన్ని యెవరు చెయ్యవచ్చు? అందఱు చెయ్యవచ్చు. ఎలా చెయ్యాలి? అందరు కల్సి చెయ్యాలి. ఎందుకంటే ప్రపంచమంతా

## బుద్ధి వశీకరణకు గాయత్రిమహామంత్ర జపము

బుద్ధి వశములోకి రావాలంటే దాన్ని నియంత్రించే శక్తి మీలో వుండాలి. మనస్సు, ఇంద్రియాలు బుద్ధిని క్రిందికి లాగుతున్నాయి. అపుడు నువ్వేమి చెయ్యాలి? ఏ మంత్రము సద్బుద్ధి నిస్తుందో దాన్ని నిరంతరము చేసికొంటూ వుండాలి. గాయత్రీ సద్బుద్ధి నిస్తుంది గనుక ప్రతిరోజు తప్పక గాయత్రీమంత్రమును జపించాలి. అయితే అలా చేసేటప్పుడు

" నా మనోవాక్కాయకర్మలలో ఆ శ్రేష్ఠమైన సవితా తేజస్సును అజ్ఞానాంధకారమును తొలగించే ఆ దివ్యశక్తిని ధారణ చేయుచున్నాను. అది మా బుద్ధులను సన్మార్గము వైపు ప్రేరేపించుచున్నది "

అన్న భావ తీవ్రతతో చేస్తే అద్భుతమైన ఫలితములను పొందగలము. అయితే యిక్కడ ఒక విశేషమున్నది. గాయత్రీమంత్రము యొక్క అర్థములో గాయత్రీని సామూహికముగా చేసికొండి అని 'నః' అనే అక్షరము సూచిస్తున్నది. కాబట్టి గాయత్రీమంత్రమును వ్యక్తిగతముగా ఫలితములను పొందటానికి మాత్రమేగాక, గాయత్రిని సమాజహితముకొఱకు చెయ్యండి. దాన్నికూడా సామూహికముగా చేస్తే చెప్పనలవికాని చమత్కారములను పొందగలరు. గాయత్రీ జపము చేయడమువలన అనేక ప్రమాదములు, కష్టములు పోతాయి. నువ్వు వ్యక్తిగతముగా చేసికొన్నా ఫలితము సమాజమంతటి మీద పడుతుంది. నువ్వు నీకు సద్బుద్ధి రావాలి అని ప్రార్థిస్తే ప్రజలందఱికి సద్బుద్ధి వస్తుంది దానితో. ఆ మంత్రముయొక్క గొప్పదనమే అది. **సమాజమును ఆమూలాగ్రముగా మార్చడానికి గాయత్రీ మంత్రమును ఒక ఆయుధముగా గురువులు వాడుకుంటున్నారు.** కనుక మీరు గాయత్రిమంత్రజపము చేసినప్పుడు ప్రపంచానికి మంచి చేసినవారౌతారు. గాయత్రీజపము చెయ్యడము సమాజ సేవే. గురుదేవులు శ్రీరామశర్మఆచార్య లాంటివారు గాయత్రీ మంత్రమును సార్వజనీనము చేసి దాన్ని అందఱు చెయ్యండి అని అందించినా; మీరు చెయ్యడము లేదు. కారణము యేమిటంటే బుద్ధి వక్రించడమే.

### ప్రథమః అధ్యాయః - తృతీయా వల్లీ

మం॥ 1 : ఋతం పిబన్తౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధే ।

ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యే చ త్రిణాచికేతాః ॥

.............................................................................(శ్లోకములు ముందు పుటల్లో యిచ్చాము)

మం॥ 17 : య ఇమం పరమం గుహ్యం శ్రావయేత్ బ్రహ్మ సంసది ।

ప్రయతః శ్రాద్ధకాలే వా తదానన్త్యాయ కల్పతే ॥

మంత్రము 8 : యస్తు విజ్ఞానవాన్ భవతి సమనస్కః సదా శుచిః ।

స తు తత్పదమాప్నోతి యస్మాద్ భూయో న జాయతే ॥

భావము :- ఎవడు విజ్ఞానవంతుడై మనో నియమము కలిగి ఎల్లప్పుడు పవిత్రముగ వుండునో అతడు పునర్జన్మ లేని మోక్షమును పొందును.

పైన చెప్పిన రెండు సాధనలు చేసుకోండి. దానితో శ్రేయోమార్గము మఱియు ప్రేయోమార్గము రెండు లభిస్తాయి. అంతేగాకుండ గాయత్రి చెయ్యడము వలన సద్బుద్ధికి సంబంధించిన తరంగాలను ప్రపంచానికి అందించిన వారౌతారు.

మంత్రము 9 : విజ్ఞానసారథిర్యస్తు మనఃప్రగ్రహవాన్ నరః ।

సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ॥

భావము :- ఏ మానవుడు విజ్ఞానమును సారథితో కూడి మనస్సును కళ్లెము కలవాడై యుండునో అతడు సంసార సాగరమును దాటి పరమాత్మయొక్క సర్వోత్తమ పదమును పొందును.

మంత్రము 10 : ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః ।

మనసను పరా బుద్ధిర్బుద్ధేరాత్మా మహాన్ పరః ॥

భావము :- ఇంద్రియములకంటె ఇంద్రియ విషయములు శ్రేష్ఠములు. ఆ ఇంద్రియ విషయములకంటె మనస్సు ఉత్తమమైనది. మనస్సుకంటెను బుద్ధి గొప్పది. ఆ బుద్ధి కంటెను ఆత్మ ఉత్తమము.

మంత్రము 12 : ఏషసర్వేషు భూతేషు గూఢోऽఽత్మా న ప్రకాశతే ।

దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః ॥

భావము :- ఆత్మ సకల ప్రాణులయందును వుండును. అది యీ కంటికి కనిపించదు. అది జ్ఞానవంతుల జ్ఞాన నేత్రమునకు కనిపించును.

## పాపపరిహార, రోగనివారణ సాధన

సువర్ణవిద్య రావాలంటే రాగిపాత్రలోని నీటిని త్రాగాలి. ఆ నీటిని త్రాగమని అన్నా మీరు త్రాగలేకపోతున్నారు. మీలో వున్న ఆధ్యాత్మిక తరంగములు సువర్ణముగా లేక సత్యయుగము వైపు ప్రయాణించాలంటే రాగిపాత్రలోని నీటిని త్రాగాలి. ఇనుమును వుపయోగిస్తున్నాము అంటే అది కలియుగమే. ఇనుముతో అనగా కలియుగమునుండి తిన్నగా సత్యయుగము లేక బంగారము వైపు వెళ్ళే సామర్థ్యము మనిషికి లేదు. కనుక రాగిని వుపయోగించుకోమన్నారు ఋషులు. అందుకు రాగిపాత్రలోని నీటిని త్రాగమనేది.

ప్రశ్న :- పాపప్రక్షాళనకు ఋషులిచ్చిన మార్గమేది?

**జవాబు :– మనిషి తను చేసే పాపాలు, రోగాలు పోగొట్టుకోవడానికి ఋషులు మార్గమేమని చెప్పారంటే – యజ్ఞము చేసేటప్పుడు యజ్ఞకుండము దగ్గఱ రాగిపాత్రలో నీరు పెట్టుకుని, దానిలో కొంచెం తులసి, కర్పూరము వేసి కలశస్థాపన చెయ్యమన్నారు.**

**యజ్ఞప్రక్రియలో సకాలములో మంత్రములను పఠిస్తూ ఆ నీటిని త్రాగి, శిరస్సున జల్లుకోమన్నారు.**

దేవాలయములో తీర్థములో తులసి, కర్పూరము కలుపుతారు. తీర్థము త్రాగేటప్పుడు మంత్రము యేమని చెబుతాము?

అకాల మృత్యుహరణమ్ సర్వవ్యాధి నివారణమ్ సమస్త పాపహరణమ్ శ్రీమహాగణపతి (ఇక్కడ యే దేవతకి పూజ చేస్తే ఆ దేవత పేరు చెప్పుకోవాలి) పాదోదకమ్ పావనమ్ శుభమ్ ॥

✍ రాగిపాత్రలో 'తులసీదళములు, కర్పూరము' అనేవి కలిసి రోగనివారణకు, అకాల మృత్యువుకు నివారణగా ఋషులు మనకు అందిస్తు, దాన్ని దేవాలయములో తీర్థముగా పెట్టారు.

మనము దేవాలయమునకు వెళ్లి తీర్థమే తీసుకోము. తీర్థము తీసికొనేందుకుకూడ చేతులు విశేషమైన భంగిమలో పెట్టాలి.

ప్రశ్న - తీర్థము సేవించేందుకు చేతులను ఏ ముద్రలో పెట్టాలి?

జవాబు :- శంఖ, చక్ర ముద్రల భంగిమలో పెట్టాలి.

అలా పెట్టినప్పుడు ఆ తీర్థము అకాలమృత్యువును నివారిస్తుంది, సర్వవ్యాధులను శమింపజేస్తుంది. ఎప్పుడైనా సరే నిత్యపూజ పూర్తిచేసి, తర్వాత ఇష్టదేవతా జపము చేసి ఆ తర్వాత తీర్థము తీసుకోవాలి.

## ఆత్మజ్ఞానాభిముఖులవ్వండి

మంత్రము 13 : యచ్ఛేద్ వాఙ్ మనసీ ప్రాజ్ఞస్తద్యచ్ఛేద్ జ్ఞాన ఆత్మని ।

జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్ తద్యచ్ఛేచ్ఛాన్త ఆత్మని ॥

భావము :- ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, మహత్తత్త్వము అహంకారము లేక జీవాత్మ, పరమాత్మ ఈ క్రమమున ఒకదాని కంటె మఱియొకటి గొప్పది. కనుక ఇంద్రియములను మనస్సు చేతను, మనస్సును బుద్ధి చేతను, బుద్ధిని మహత్తత్త్వము చేతను, మహత్తత్త్వమును ఆత్మ చేతను సాధకుడు నియమింపవలెను. ఇది సాధన మార్గము.

ఇక్కడ లయయోగము గురించి చెబుతున్నాడు. మీరు రాత్రి పడుకున్నప్పుడు మీ మనస్సును బుద్ధిలో లయము చెయ్యాలి. ఎందుచేత? మనస్సువల్లనే అనేక సమస్యలు, అనిద్రా రోగము వస్తాయి కనుక. దాన్ని బుద్ధిలో లయము చేస్తే మహఃలోకమునకు

మంత్రము 14 : ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరాన్ నిబోధత ।

క్షురస్యధారా నిశితా దురత్యయా దుర్గం పథస్తత్ కవయో వదన్తి ॥

భావము :- మాయా మోహితులైన మానవులారా! లేవండి! ఆత్మజ్ఞానాభిముఖులు అవండి. మేల్కొనండి. తమోరూపమగు నిద్రనుండి మేల్కొనండి. ఉత్తములగు గురువులను సేవించి జ్ఞానమును గ్రహింపుము. వాడియగు కత్తి అంచుపై నడచుట యెంత కష్టమో జ్ఞానమార్గమున ప్రవర్తించుట అంత కష్టమైనది అని తత్త్వవేత్తలు చెప్పుచున్నారు.

ఈ మంత్రము వివేకానందునికి చాల ఇష్టము. నువ్వు నిద్ర నుండి మేల్కొను! గురువు చెప్పినది చెయ్యి! అని వివేకానంద ప్రజలలో నవ జాగృతిని తీసుకొచ్చాడు.

భౌతిక జగత్తులో మీకు సద్గురువు లభించనంతవఱకు మీకు వుపయోగపడే యేకైక గురువు అగ్నిమాత్రమే. అందుకని వేదాలు మొత్తము అగ్నితో మొదలౌతాయి.

మంత్రము 15 : అశబ్ద మస్పర్శ మరూపమవ్యయం తథారసం నిత్యమగన్ధ వచ్చయత్ ।

అనాద్యనన్తం మహత: పరంధ్రువం నిచాయ్య తన్మృత్యు ముఖాత్ ప్రముచ్యతే ॥

భావము:- పరమాత్మయొక్క యథార్థ స్థితిని గ్రహించిన మానవులకు జనన మరణములు కలుగవు. మోక్షమును పొందుదురు. పరమాత్మకు శబ్ద స్పర్శ రూప రస గంధములు లేవు. ఆద్యంతములు లేవు. నామము లేదు. సర్వోత్తమమైనది.

తన్మాత్రలను వదిలేసి అంతర్యాత్ర చెయ్యాలి. యోగశాస్త్రములో వీటిని వదిలేసేందుకు వాడే మాట యేమి టంటే - ప్రత్యాహారము.

మంత్రము 16 : నాచికేత ముపాఖ్యానం మృత్యుప్రోక్తం సనాతనమ్ ।

ఉక్త్వా శ్రుత్వా చ మేధావీ బ్రహ్మలోకే మహీయతే ॥

భావము:- యమదేవునిచే చెప్పబడిన సనాతనమగు ఈ నాచికేతోపాఖ్యానమును, గురువులవలన విని, సజ్జనులకు బోధించు బుద్ధిమంతుడగు మానవుడు బ్రహ్మలోకమున శాశ్వతముగ సుఖించును.

మంత్రము 17: య ఇమం పరమం గుహ్యం శ్రావయేత్ బ్రహ్మ సంసది ।

ప్రయత: శ్రాద్ధకాలే వా తదానన్త్యాయ కల్పతే ॥

భావము :- పరమ పవిత్రమగు ఈ గ్రంథమును సదాచార సంపన్నులుకల సభలో వినిపించినను, శ్రాద్ధకాలమున వినిపించినను అనన్తమగు ఫలము లభించును. భక్తి శ్రద్ధలతో వినిపించిన వారికిని, విన్నవారికిని అధికమగు ఫలము లభించును.

## ద్వితీయః అధ్యాయః - ప్రథమా వల్లీ

మం॥ 1 : పరాఞ్చి ఖాని వ్యతృణ త్స్వయమ్భూ స్తస్మా త్పరా ఙ్పశ్యతి నాన్తరాత్మన్ ।

కశ్చిద్ధీర: ప్రత్యగాత్మాన మైక్ష దావృత్త చక్షు రమృతత్వ మిచ్ఛన్ ॥

..........................................................................(శ్లోకములు ముందు పుటల్లో యిచ్చాము)

మం॥ 15 : యథోదకం శుద్ధే శుద్ధమాసిక్తం తాదృగేవ భవతి ।

ఏవం మునేర్విజానత ఆత్మాభవతి గౌతమ ॥

మంత్రము 1 : పరాఞ్చి ఖాని వ్యతృణ త్స్వయమ్భూ స్తస్మా త్పరా ఙ్పశ్యతి నాన్తరాత్మన్ ।

కశ్చిద్ధీర: ప్రత్యగాత్మాన మైక్ష దావృత్త చక్షు రమృతత్వ మిచ్ఛన్ ॥

భావము :- పరమాత్మ ఇంద్రియములకు బాహ్యదృష్టినే ప్రసాదించెను. అందువలననే జీవుడు బాహ్య విషయములనే చూడగలుగుచున్నాడుగాని అంతరాత్మను చూడలేకున్నాడు. అమరత్వమును పొందగోరువాడు తన ఇంద్రియములను బాహ్య విషయములనుండి మరలించిన, పరమాత్మను చూడకల్గును.

సాధకుడు ప్రత్యాహారమును యెలా చెయ్యాలో చెబుతున్నాడు. అది యెప్పుడు, యెలా చెయ్యాలి? రాత్రి పడుకునే ముందు చెయ్యాలి. ఆ శ్రేయోమార్గములోకి వెళ్లేటప్పుడు యీ మంత్రమును ఆచరణలో పెట్టుకోవాలి. కళ్లు బాహ్యముగానే చూస్తావు. లోపలికి చూడలేవు. అలాగే చెవులు బాహ్యశబ్దములనే వినగలవు. అంతర్‌శబ్దములను వినలేవు. అయితే పది యింద్రియములకు శాశ్వతమైన పది శబ్దము లున్నవని యోగశాస్త్రము చెబుతున్నది. ఆ దశవిధ నాదములు, మీ యింద్రియములు పనిచేసేటప్పుడు చేసే చప్పుళ్ళు. వాసనలు అంతే. అయితే మీ శరీరములో వున్న సువాసనలు మీకు తెలియవు.

గుహాయాం -అనేది మీ కంఠము అనుకోండి. మీరు హృదయములోకి వెళ్ళలేరు కనుక కంఠకూపమువఱకు వెళ్లాలి. అక్కడ బయట వున్న శబ్దములను వినకుండ అక్కడినుండి వచ్చే శబ్దములను వినాలి. బయట వున్న రూపము, శబ్దము, స్పర్శ, గంధము, రసములు కాకుండ అంతర్గత్తులో వున్న వాటిని వినాలి. అవి దివ్యవిభూతులను ప్రసాదిస్తాయి. అవి రావడానికి రాత్రిపూట చెయ్యమని చెప్పబడిన సాధన చెయ్యండి. అది శ్రేయోమార్గములోకి తీసికెడుతుంది.

మంత్రము 2 : పరాచః కామానను యన్తి బాలా స్తే మృత్యోర్యన్తి వితతస్య పాశమ్ ।
అథ ధీరా అమృతత్వం విదిత్వా ధ్రువ మధ్రువేష్విహ న ప్రార్థయన్తే ॥

భావము :- అల్ప ప్రజ్ఞ గల పురుషులు లౌకిక భోగములను అనుభవింప కోరుచు జననమరణ రోగాది కష్ట పరంపరను పొందుదురు. జ్ఞానవంతులు శాశ్వతమగు అమరత్వమును పొందగోరి ప్రాపంచిక సుఖములను కోరరు.

మంత్రము 3 : యేన రూపం రసం గన్ధం శబ్దాన్స్పర్శాంశ్చ మైథునాన్ ।
ఏతేనైవ విజానాతి కిమత్ర పరిశిష్యతే ఏతద్వై తత్ ॥

భావము :- మానవుడు జ్ఞానస్వరూపముకల పరమాత్మవలననే పంచేంద్రియ విషయానుభవములను, మైథున సుఖమును గ్రహింపుచున్నాడు. ఆత్మకు తెలియనిది యేదియు లేదు. పరమాత్మ సర్వజ్ఞము. నచికేతునిచే అడుగబడినదియు, దేవాదులచే సంశయింపబడినదియు అగు పరమాత్మ ఇదియే.

ప్రత్యాహారము మూడు రకములుగ జరుగును. అవియే ధారణ, ధ్యాన, సమాధులు. తిన్నగా ధ్యానమునకు వెళ్లకూడదు. ప్రత్యాహారము, ధారణ చేయాలి ముందు. అప్పుడు ధ్యానములో వున్న విధానము మీకు అర్థమౌతుంది. అది అర్థమైన తర్వాత ధ్యానము చేస్తే అద్భుత ఫలితములను పొందుతారు. ధ్యానమును యెక్కువ సమయము చేయరాదు. జపము యెక్కువ చెయ్యాలి. శ్రీరామకృష్ణపరమహంస లాంటి చేతనత్వము గల వ్యక్తిత్వము, తన తరువాతి జన్మలో శ్రీరామశర్మఆచార్యగా వచ్చినప్పుడు రోజుకు 7 గంటలపాటు గాయత్రి మంత్ర జపము చేసేవారు. శ్రీరామశర్మఆచార్యగారు తాము దేవర్షి స్థితికి వెళ్లడానికి కావల్సిన గాయత్రి జపము చేసికొన్నారు. దాన్నే మనకుకూడ అందించారు. అందుకని యీ ఉపనిషత్తు చదివిన తర్వాత ఇంటింట గాయత్రిమంత్ర జపము చేయాలి, యజ్ఞము చేయాలి. ఆ దీక్ష తీసుకోవాలి మీరు.

మంత్రము 4: స్వప్నాన్తం జాగరితాన్తం చో భౌ యేనానుపశ్యతి ।
మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి ॥

భావము :- ఏ మానవుడు ఆత్మ ప్రభావముచే స్వప్న జాగ్ర దవస్థలయందు కనుపించు పదార్థముల తత్త్వమును బాగుగ గ్రహించునో అట్టి ధీరుడు అంతట వ్యాపించి యుండు పరమాత్మను గ్రహించి శోకింపడు.

మంత్రము 5 : య ఇమం మధ్వదం వేద ఆత్మానం జీవమన్తికాత్ ।
ఈశానం భూత భవ్యస్య న తతో విజుగుప్సతే ఏతద్వై తత్ ॥

భావము :- ఏ మానవుడు కర్మఫలభోక్తయగు జీవుని ప్రాణాదులను ధరించు ఆత్మగను, తత్సమీపమున నుండి భూత భవిష్య ద్వర్తమానములను శాసించువానిగను తెలిసికొనునో అతడు అట్టి జ్ఞానము కలిగిన తరువాత ఆత్మను రక్షించుకొనవలెనని తలంచడు. ఈ పరమార్థజ్ఞానమే పరతత్త్వము.

ఆత్మనుగురించి ఇంతగా చెప్పుకుంటున్నాము, అయితే దాన్ని నీ లోపలే వెతుక్కోవాలి. దానిగురించి తెలిసికొన్నవారు పరమాత్మనుగురించి తెలిసికోగలుగుతారు.

మంత్రము 6 : యః పూర్వం తపసో జాత మద్భ్యః పూర్వ మజాయత ।

గుహాం ప్రవిశ్య తిష్ఠన్తం యోభూతేభిర్వ్యపశ్యత ఏతద్వై తత్ ॥

భావము :- ఏ ముముక్షువు పంచభూతముల కంటె మొదట పరమాత్మవలన కలిగిన హిరణ్యగర్భుని, సకల భూతములతోకూడ బుద్ధిరూప గుహ యందు వున్న దానిని చూచి తత్త్వమును గ్రహించునో అతడే పరమాత్మను చూడగలడు. ఈ పరమాత్మజ్ఞానమే పరతత్త్వము.

మంత్రము 7 : యా ప్రాణేన సమ్భవత్యదితిర్దేవతా మయీ ।

గుహాం ప్రవిశ్య తిష్ఠన్తీం యా భూతే భిర్వ్యజాయత ఏతద్వై తత్ ॥

భావము :- ఏ సర్వదేవ స్వరూపమగు అదితి పరమేశ్వరునివలన ప్రాణరూపమున అభివ్యక్త మగుచున్నదో, ఏది బుద్ధిరూప గుహయందు ప్రవేశించి యున్నదో, ఏది కార్యకారణరూప భూతములతోకూడ పుట్టియున్నదో దానినే గ్రహింపవలెను.

మీరు ఏ సాధన చేసినా దాన్ని సామూహికముగా చెయ్యండి. కఠోపనిషత్తులో యివ్వబడిన సాధనని వాల్మీకి మహర్షి రామాయణములో సాధనాత్మకముగా అందజేశాడు. ఆ సాధన పుత్రకామేష్టి యజ్ఞముతో మొదలై, లవకుశులయొక్క జననముతో అంతమౌతుంది.

## ద్వితీయః అధ్యాయః - ద్వితీయా వల్లీ

మం॥ 1 : పుర మేకాదశ ద్వారమజస్యావక్ర చేతసః ।

అనుష్ఠాయ న శోచతి విముక్తశ్చ విముచ్యతే ఏతద్వై తత్ ॥

...........................................................................................(శ్లోకములు ముందు పుటల్లో యిచ్చాము)

మం॥ 15 : న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం నేమా విద్యుతో భాన్తి కుతోఽయమగ్నిః ।

తమేవ భాన్త మనుభాతి సర్వం తస్య భాసా సర్వ మిదం విభాతి ॥

## జీవితాన్ని మార్చే ఆత్మవిద్య - నవరాత్రి సాధన

మంత్రము 6 : హన్త త ఇదం ప్రవక్ష్యామి గుహ్యం బ్రహ్మ సనాతనమ్ ।

యథా చ మరణం ప్రాప్య ఆత్మా భవతి గౌతమ ॥

భావము :- ఓనచికేత! నేను నీకు మఱల సనాతనమగు పరమాత్మనుగురించి చెప్పెదను. బ్రహ్మనుగురించి తెలిసికొనక పోవుటచే మరణించిన తరువాత ఆత్మ యేమగునో దానినికూడ చెప్పెదను.

యముడు మొదటిసారి కఠోపనిషత్తులో చెప్పబడిన విషయాన్ని అంటే మరణం తర్వాత ఏమౌతుందో చెబుతాను అంటాడు.

మంత్రము 14 : ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరాన్ నిబోధత ।

క్షురస్యధారా నిశితా దురత్యయా దుర్గం పథస్తత్ కవయో వదన్తి ॥

భావము :- మాయా మోహితులైన మానవులార! లేవండి! ఆత్మజ్ఞానాభిముఖులు అవండి. మేల్కొనండి. తమోరూపమగు నిద్రనుండి మేల్కొనండి. ఉత్తములగు గురువులను సేవించి జ్ఞానమును గ్రహింపుము. వాడియగు కత్తి అంచుపై నడచుట యెంత కష్టమో జ్ఞానమార్గమున ప్రవర్తించుట అంత కష్టమైనది అని తత్త్వవేత్తలు చెప్పుచున్నారు.

సత్సంగములో చెపుతున్నది ఆత్మవిద్యా లేక పురాణకాలక్షేపమా? అనేది చూసుకోండి. చెప్పేవారు దాన్ని ఆత్మవిద్యగ చెప్పడము లేదు, వినేవారు ఆ ఆత్మవిద్యని జీవితాన్ని మార్చే విద్యగా నేర్చుకోవడము లేదు. కేవలము కబుర్లు చెప్పుకోవడానికి చర్చించుకుంటున్నారు.

జీవితాన్ని మార్చే ఆత్మవిద్యను యెలా పొందాలి? సాధన యెలా చెయ్యాలి? అనే నచికేతుని ప్రశ్నకు జవాబుగా యముడు – క్షురస్య ధారా నిశితా దురత్యయా దుర్గం పథస్తత్కవయో వదన్తి ॥ – వాడియగు కత్తి అంచుపై నడచుట యెంత కష్టమో జ్ఞానమార్గమున ప్రవరించుట అంత కష్టమైనది అని తత్త్వవేత్తలు చెప్పుచున్నారు అన్నాడు.

సాధన కత్తిమీద సాములాగ జరుగుతున్నదా? లేక నిద్రపోతూ చేస్తున్నారా? అన్నది గమనించుకోండి. ఋషులు చెప్పిన విద్యను తీవ్రముగా పరిగణించి ఆచరించకపోతే మీకు కావల్సిన ఫలితములు రావు.

మంత్రము 8 : అరణ్యోర్నిహితో జాతవేదా గర్భ ఇవ సుభృతో గర్భిణీభిః ।
దివే దివ ఈడ్యో జాగృవద్భిర్హ విష్మద్భిర్మనుష్యేభిరగ్నిః ఏతద్వై తత్ ॥

భావము :- గర్భవతులగు స్త్రీలచే చక్కగా పోషింపబడు గర్భమువలె అరణుల మధ్యయందు యే అగ్ని వుండునో ఆ అగ్ని ఆజ్యాది హోమద్రవ్యముల ద్వారా ఋత్విక్కులచేతను, ధ్యాన భావనల ద్వారా యోగులచేతను, ప్రతిదినము కడుజాగరూకతతో ఆరాధింపబడునో ఆ అగ్నియే పరతత్త్వము.

తల్లిగర్భములో మొదటి నెలలో పిండము యెలా వుంటుంది? రెండవ, మూడవ.....తొమ్మిదవ నెలల్లో ఏయే మార్పులొస్తాయో తెలియాలి. గర్భిణీస్త్రీ చేత ఆ గర్భమెంత జాగ్రత్తగా పోషింపబడుతుందో అలాగ అగ్ని పోషింపబడుతుంది.

మన భారతీయ సంస్కృతి యెలా దిగజారిపోయిందో చూసుకొండి. గర్భిణీస్త్రీ చాల జాగ్రత్తగా రాబోయే ఆ జీవాత్మను కాపాడాలి. ఆ జీవాత్మకు గృహములోని వారందఱు మంచి వాతావరణమును నిర్మిస్తారు. తల్లి యితరులయొక్క సహాయముతో అలాంటి చక్కని వాతావరణమును నిర్మిస్తుంది. అసలు ఈనాడు నిర్మించడము తెలిస్తేగా? వెంకయ్యస్వామి, శిరిడిసాయి మొదలైన ఆధ్యాత్మికవేత్తలు, చాలా నిపుణులైన వైద్యులుకూడ. ఈనాటి వైద్యులు నయము చేయలేని అనేక రోగములను యోగులు నయము చేయగలగుతారు. వెంకయ్యస్వామి మొదలగువారు అలానే నయము చేశారు. దానికి వారి చరిత్రలలో మనకు అనేక ఉదాహరణలు లభిస్తాయి. కానీ మీకు ఒక్కసారికూడ ఇంత అద్భుతమైన విజ్ఞానమును దగ్గఱుంచుకుని యెందుకూ పనికిరాని విద్యలకోసము యెందుకు వెంపర్లాడుతున్నాము అన్న ఆలోచన రాదు. ఈ ఆత్మవిద్య అనేక జన్మలలో నేర్చుకోవల్సింది. ఈ జన్మలో సాధన చేస్తూ మరణిస్తే తర్వాతి జన్మలో, మీరు జరిగిపోయిన జన్మలో మీ సాధనని ఎక్కడ ఆపారో తెలియాలి. తెల్సిన తర్వాత ఆ సాధనను ముందుకు తీసికెళ్లే గురువు మీకు దొరకాలి. గురువు దొరికినప్పుడు మీకు ఆ సాధన నేర్చుకునే సంస్కారము వుండాలి. సాధన చెయ్యాలంటే యిన్ని పరిస్థితులుండాలి.

తల్లి గర్భములోనే పిండము, మనము యేదైనా బయటనుండి చెపితే విని దానిని నేర్చుకుంటుంది. దీనికి ఉదాహరణ మహాభారతములోని అభిమన్యుడు. అభిమన్యుడు కడుపులో వుండగానే అర్జునుడు సుభద్రకు పద్మవ్యూహముగురించి చెబుతుంటే, అభిమన్యుడు దాన్ని విని నేర్చుకున్నాడు. అయితే దాన్ని ఛేదించడము మాత్రము చెప్పనివ్వలేదు శ్రీకృష్ణుడు. ఎందుకంటే కంసుడే మఱల అభిమన్యుడుగా పుట్టాడు. భారతములో అభిమన్యుడే కనుక చనిపోకపోతే శ్రీకృష్ణుడు ఆయన్ని సంహరించడానికి ఇంకో జన్మ ఎత్తాల్సివచ్చేది.

## కాంతి - ప్రాణము- కుండలిని

జీవితములో మూడే మూడు నాటుకునే విధానా లున్నాయి. పావక, పవమాన, శుచి. ఇవి యజ్ఞవిద్యలో చెప్పబడిన పేర్లు. అయితే వీటినే యోగవిద్యలో యింకో పేరుతో పిలుస్తారు. కాంతి, ప్రాణము, కుండలిని అని పిలుస్తారు. రెండుచోట్లా వుపయోగించేది దాన్నే అయినా పేర్లు మాఱాయి. ఈనాడు మనము కాంతిని చాల బాగ వుపయోగించుకుంటున్నాము. ఈనాటి విజ్ఞానము దానిమీదే ఆధారపడి వున్నది. ఈనాడు మనము కాంతి-అయస్కాంత విజ్ఞానమును వుపయోగించుకుంటే ఋషులు వీటికి ఆధారమైన కాంతిని వుపయోగించుకున్నారు. దీనితోనే ఋషులు అనేక అద్భుతాలు చేశారు. కాంతిని వుపయోగించుకుని చేయబడిన భవనమే మయసభ. సూర్యకిరణములను తిన్నగా ఘనీభవింపజేసి తయారుచేశాడు మయసభని. 19వ శతాబ్దికి చెందిన విశుద్ధానందసరస్వతికూడ (కాశీలో నివశించాడు) సూర్యకిరణ విజ్ఞానములో నిష్ణాతుడే. ఆయన సూర్యకిరణములను వుపయోగించుకుని అనేక అద్భుతములు చేస్తాడని తెల్సి పాల్‌బ్రంటన్ అనే విదేశీయుడు ఆయన గూర్చి తన పుస్తకాలలో వ్రాశాడు.

రాత్రి పడుకునే ముందు ఉపనిషత్తులో చెప్పడిన సాధన కాంతిమీద ఆధారపడి చేయమంటున్నాడు. కాంతి ఒక్కటే సూర్యుడినుండి రాదు. ప్రాణముకూడ సూర్యుడినుండే వస్తుంది. అలాగే కుండలినిశక్తికూడ వస్తుంది. అయితే ఈ మూడింటిని ఒకదానిగ యింకొకటి మార్చలేము. కాంతిని కుండలిని శక్తిగా మార్చలేము. కుండలినిశక్తిని కాంతిగా మార్చలేవు. అలాగే మిగతావి. అవి మూడు విడివిడి శక్తులు. నచికేతుడు మూడుసార్లు యజ్ఞము చేస్తాడు. ఆ మూడు యివే. మొదటిది కాంతిని వుపయోగించి, రెండవది ప్రాణశక్తిని వుపయోగించి, మూడవది కుండలినిశక్తిని వుపయోగించి. మీరుకూడ యివి మూడు చెయ్యాలి.

కాంతి ఆధారముగా ప్రాణశక్తిని పట్టుకునే విద్య నచికేతాగ్ని. మిగతా అగ్నులకి, నచికేతాగ్నికి తేడా అది. మీరు ప్రాణశక్తిని దర్శించడానికి కాంతి వుపయోగపడుతుంది.

## అమృతత్త్వమును ప్రసాదించే హృదయజ్వాల

మంత్రము 18 : మృత్యుప్రోక్తాం నచికేతో౽థలబ్ధ్వా విద్యామేతాం యోగవిధిం చ కృత్స్నమ్ ।
బ్రహ్మ ప్రాప్తో విరజో౽భూద్వి మృత్యు రన్యో౽ప్యేవం యో విదధ్యాత్మ మేవ ॥

భావము :- ఆ తరువాత నచికేతుడు మృత్యువుచే చెప్పబడిన ఈ ఆత్మవిద్యను సంపూర్ణముగ గ్రహించి బ్రహ్మభావమును పొందెను. ఈ విధముగ ఎవరైనను ఈ అధ్యాత్మతత్త్వమును సంపూర్ణముగ గ్రహించిన నిస్సంశయముగ జీవన్ముక్తుడగును.

రన్యోప్యేవం యో విదధ్యాత్మ మేవ – నచికేతుడులాగ ఎవరైనా ఇతరులుకూడ దీన్ని చేస్తేకనచికేతుడులాగ మృత్యువుని దాటిపోతారు.

మంత్రము 17 : అఙ్గుష్ఠమాత్రః పురుషో౽న్తరాత్మా సదా జనానాం హృదయే సన్నివిష్టః ।
త్వం స్వాచ్ఛరీరా త్ప్రవృహేన్ముంజాది వేషీకాం ధైర్యేణ
తం విద్యాత్ శుక్ర మమృతం తం విద్యాత్ శుక్రమమృత మితి ॥

భావము :- సర్వాన్తరాత్మయగు అంగుష్ఠమాత్ర పురుషుడు ఎల్లప్పుడు జీవులయొక్క హృదయ దేశమున వుండును. ఆ పురుషుని తన శరీరమునుండి ధైర్యముగ ముంజిగడ్డినుండి లోపలి ఈచను(ఈనె) వెలికి తీయునట్లు వెలువరించవలెను.

సాధన చేస్తున్నప్పుడు మీ మొత్తము దృష్టిని యెక్కడ కేంద్రీకరించాలో చెప్పాడు యీ శ్లోకములో. ఎక్కడ దృష్టి నుంచాలి? హృదయములో అంగుష్ఠమాత్రముగ వున్న పురుషునిమీద. ఆధునిక విజ్ఞానముకూడ గుండెలో ఆ ప్రదేశములో ఒక బిందువుని పట్టుకున్నది. అది సక్రియముగా వుంటేనే మనిషి జీవించి వుంటాడు, లేకపోతే చనిపోయినట్లే. దాన్ని పేస్‌మేకర్ అన్నారు శాస్త్రవేత్తలు.

మంత్రము 16 : శతం చైకా చ హృదయస్య నాడ్య స్తాసాం మూర్ధాన మభినిః సృతైకా ।
తయోర్ధ్వ మాయ న్న మృతత్వ మేతి విష్వఙ్ఙనా ఉత్క్రమణే భవన్తి ॥

భావము :- ఈ హృదయమున 101 నాడులు వున్నవి. అందులో ఒకటి శిరమును భేదించి బయటకు వచ్చును. ఇదే సుషుమ్నానాడి. ఆ నాడిద్వార పైకి వెళ్లగల మానవుడు అమృతత్త్వమును పొందును. విభిన్నమైన గమనముకల మిగిలిన నాడులు ప్రాణము పోవుటకు కారణము లగును.

ఇదే మొత్తము ఆధ్యాత్మికవిద్యకు ఆధారము. ఏ దేశములోనైన, ఏ గురువు చెప్పినా, ఏ మతములో చెప్పినా మొత్తము సాధన దీనిమీద ఆధారపడే చెబుతాడు. విద్యుచ్ఛక్తి ఓమ్స్‌లామీద ఆధారపడి వున్నట్లు; ఆధ్యాత్మికవిద్య ఈ శ్లోకములో చెప్పబడిన భావమ్మీదే ఆధారపడున్నది. భూర్, భువః, స్వః–అనే మూడు అనుకున్నా పర్వాలేదు. కాంతి–ప్రాణము– కుండలిని; పావక–పవమాన–శుచి అనే మూడు అనుకున్నా పర్వాలేదు.

ఇవి మీ శరీరములో ఎలా ప్రవేశిస్తున్నాయో చెబుతున్నాడు 16వ శ్లోకములో. పైన చెప్పబడిన 101 నాడులు రక్తప్రసరణ చేసే నాడులనిగాని, నరములనిగాని అనుకోవద్దు. వీటి వెనకాతల మన కంటికి కనిపించని అతి సూక్ష్మనాడులు వుంటాయి. అవి సుమారు 72,000 నాడులు, అందులో 101 చాల ముఖ్యము అని కఠోపనిషత్తు చెబుతోంది. వీటిలో శిరస్సు వైపుకు ఒకటే నాడి వెడుతుంది. దాన్ని పట్టుకోగలిగితే అమృతత్త్వము వస్తుంది. అందుకనే నిద్రపోయేటప్పుడు ఆలోచనారహిత, కోరిక రహిత స్థితిలో వుండమని చెప్పేది. మీకు కోరికలు వుంటే మీరు ఇంద్రియాల ద్వారా క్రింది వైపుకు వెడతారు. గుండెనే గమనిస్తూ, కోరికలేని స్థితిలో వుంటే పైకి వెళతారు.

మంత్రము 9 : న సందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చనైనమ్ ।
హృదా మనీషా మనసాభిక్లుప్తో య ఏ తద్విదు రమృతాస్తే భవన్తి ॥

## ప్రత్యాహారము - ఖేచరీముద్ర

మంత్రము 10 : యదా పఞ్చావ తిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ ।

బుద్ధిశ్చ న విచేష్టతి తామాహుః పరమాం గతిమ్ ॥

భావము :- ఎపుడు పంచ జ్ఞానేంద్రియములు తమ తమ పనులను మాని మనస్సుతో కూడి ఆత్మయందు వుండునో, ఎచట బుద్ధియు ప్రవర్తింపదో ఆ అవస్థనే 'పరమగతి' అందురు.

మనము నిద్రపోతున్నప్పుడు మన 5 ఇంద్రియములు నిలిచిపోతాయి. కాని మనస్సు నిలువదు. మనస్సు ఇంద్రియములతో కలవడము లేదు.

✍ **మీరు అమృతాసనము వేస్తుంటే మెల్లమెల్లగా ఇంద్రియములు మనస్సుతోకూడ నిలిచిపోతాయి. ఆ స్థితినే యోగసాధనలో ప్రత్యాహారము అని అంటారు.**

అష్టాంగయోగములో యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహారములు వరుసగా వస్తాయి. ఈ ప్రత్యాహారమును మీరు ప్రతి క్షణము చేసుకోవచ్చు.

ఆ ఖేచరీముద్రయొక్క అతి వ్యాపకమైన వివరణే రామాయణములో హనుమంతుడు ఆకాశములో ఎగురుట. ఖే అనగ 'ఆకాశము' అని అర్థము. ఆ ఖేచరీముద్రని సాధన చేస్తున్నప్పుడు మీకు ఏయే అవరోధాలు వస్తాయి? ఆ సాధన సరిగ్గా చేస్తున్నప్పుడు మీకు ఏవిధమైన ఫలితములు, స్పందనలు వస్తాయి? ఏ నాడులలో స్పందనలు వస్తాయి? అనేవి సుందరకాండలో చెప్పబడ్డాయి. సింహిక అనే నాడి వున్నది శరీరములో. మైనాకుడికి సంబంధించిన ఒక నాడి వున్నది శరీరములో. అలాగే సురసకి సంబంధించిన ఒక నాడి మీ శరీరములో వున్నది. అక్కడ సాధన చేస్తున్నప్పుడు సాధకుడికి ఆ నాడులలో వచ్చే స్పందనలు యెలా అద్భుతగులుతాయో చెప్పాడు వాల్మీకి. ఈ శ్లోకముయొక్క వివరణ అంతాకూడ రామాయణములో వున్నది. కనుక ఖేచరీముద్రని సాధన చెయ్యండి. ఋషులు వేసినది అదే ఖేచరీముద్ర, మనము అభ్యాసము చేస్తున్నదికూడా అదే. అయితే నాణ్యతలో తేడా వున్నది. దానితో ఫలితములో తేడా వస్తుంది. ఆ ముద్రాసాధనతో ఋషులు అద్భుత ఫలితములను పొందారు. మనము పొందలేకపోతున్నాము.

మీకు కార్ తోలడము రాదు. నేర్చుకోవాలి. నేర్చుకోవడానికి యెక్కడ కూర్చుంటారు మీరు? కార్ నడిపే వ్యక్తి స్థానములో. మరి మీకు తోలడము రాదుగా! అక్కడెందుకు కూర్చున్నారు? నేర్చుకునేందుకు. నేర్చుకుంటున్నప్పుడు మీరు యేమి చేస్తారు? కార్ నడిపే వ్యక్తి యేమి చేస్తాడో అది చెయ్యడానికి ప్రయత్నిస్తారు. సరే కార్ తోలడము వచ్చేసింది. మరి అప్పుడు యెక్కడ కూర్చుంటారు?అక్కడే కూర్చుంటారు. నేర్చుకునేటప్పుడూ అక్కడే కూర్చుంటారు. నేర్చుకున్నాకకూడ అక్కడే కూర్చుంటారు. అందుకని మీరు సాధనని ఖేచరీముద్రతోనే మొదలెడతారు. దానితోనే సాధన పూర్తవుతుంది.

కాని తేడా యెక్కడున్నది? సాధనా దశలో ఖేచరీముద్ర యెలా వెయ్యాలో నేర్చుకుంటూ, పడుతూ లేస్తూ వుంటారు. ఖేచరీముద్రలో నిపుణులైన తర్వాత కుండలినిశక్తికి ఆధారము తెలుస్తుంది. దానినే రామాయణములో సీత యెక్కడున్నదో రాముడికి హనుమంతుడు చెప్పాడు అని వర్ణిస్తాడు వాల్మీకి.

ప్రశ్న:- ప్రత్యాహారమును ఎలా చేసికోవచ్చు?

**జవాబు :- ఖేచరిముద్ర అభ్యాసముతో.**

ప్రశ్న:- ఖేచరీముద్ర వేయడమువలన యేమౌతుంది?

**జవాబు :- కుండలినిశక్తికి ఆధారము తెలుస్తుంది.**

రామాయణములో యీ ప్రక్రియనే హనుమంతుడు సీతను కనుక్కున్నాడు, సీత ఎక్కడున్నదో ఆయనకు తెలిసింది అని చెప్తాడు వాల్మీకి. కనుక ఖేచరీముద్రని అభ్యాసము చెయ్యండి.

## విశ్వరూప దర్శనము

ఖేచరీముద్ర వేస్తున్నప్పుడు మౌన సాధనకూడ జరిగిపోతుంది. మౌన సాధనని విడిగా చెయ్యనక్కర్లేదు. ఖేచరీముద్ర సాధన చేస్తున్నప్పుడు మౌనసాధనకూడా జరుగుతుంది. అయితే సాధన చేస్తున్నప్పుడు మీ అంతర్దృష్టి యెక్కడుండాలంటే; మీ నాలుక కొన ఎక్కడ తగులుతుందో అక్కడ మీ దృష్టి వుండాలి. అందుచేత ఈ సాధన చేస్తున్నప్పుడు మొదటగా మీ దృష్టి అంతర్ముఖమౌతుంది. తర్వాత నాలుక కొన ఎక్కడైతే అంగిలిలో తగిలిందో అక్కడ ఏయే ధ్వనులు వస్తున్నాయో వాటిని వినడానికి ప్రయత్నించాలి. మొదట దృష్టి అంతర్ముఖమైతే, యిప్పుడు చెవులు అంతుర్ముఖమైనాయి. తర్వాత అక్కడినుండి యేమైనా సువాసనలు వస్తున్నాయా? రుచులు వస్తున్నాయా? అన్నవి గమనించినప్పుడు ముక్కు, నాలుక అంతర్ముఖమౌతాయి. ఈ సాధనే భగవద్గీతలో 11వ అధ్యాయములో చెప్పబడిన ఖేచరీముద్ర సాధన.

కఠోపనిషత్తులో చెప్పబడిన విధానమును వుపయోగించి మీరు మౌనములోకి వెడతారు. మీ పనులు మీరు చేసుకుంటూనే వుంటారు. ఈ సాధనకూడ చేస్తారు. అప్పుడు మీకు దివ్యగంథము, దివ్యరూపము మొదలగునవి వస్తాయి. ఈ సాధన చేస్తున్నప్పుడు మీ అంతట మీరే మౌనములోకి వెళ్లిపోతారు. మామూలు మౌనములోకి కాదు. విశ్వరూపము దర్శనము చేసే మౌనములోకి వెళతారు.

## బుద్ధి వశముతో ధారణలోకి ప్రవేశము

**మంత్రము 11 : తాం యోగ మితి మన్యన్తే స్థిరా మిన్ద్రియ ధారణామ్ ।**

**అప్రమత్త స్తదా భవతి యోగోహి ప్రభవాప్యయౌ ॥**

భావము :- స్థిరమైన ఇంద్రియ నిగ్రహమును 'యోగము' అందురు. యోగము సృష్టినాశ రూపమైనది. అందువలన యోగస్థితియందు సాధకుడు ప్రమాదరహితుడు అగును.

సాధకుడు రాత్రి పడుకునే ముందు శిథిలీకరణముద్ర లేక అమృతాసనమును వేస్తాడు. ఋషులు ఈ సాధనని నిరంతరము చేసేవారుకనుకనే ఆ సాధన చేసిన ఋషులు, సిద్ధపురుషులు మొదలగువారు మేము మౌనముగా వున్నా మని చెబుతారు. మీరుకూడ దాన్ని అభ్యాసము చెయ్యండి. నేను మౌనముగా వున్నాను అని చెప్పి అనేక ఆలోచనలు చేస్తే యింక లాభ మేముంది? ఋషులు యెప్పుడైతే మౌనముగా వున్నారో దాని అర్థ మేమిటి? వారు తమ ఇంద్రియములను వెనక్కు త్రిప్పుచున్నారు అని. నాలుక యెప్పుడైతే వెనక్కు మడుస్తారో, అప్పుడు యింద్రియములను కూడ అంతర్ముఖము చేస్తారుగదా! ఈ ముద్రలు యివన్నీ సాధనలో చెప్పబడిన విధానములే తప్ప వేఱేమి కాదు. మీ మనస్సును యెప్పుడైతే వెనక్కు మరల్చారో, అప్పుడు బుద్ధికూడ స్థిరపడిపోతుంది.

ప్రశ్న:- ప్రత్యాహారము అనగా యేమి?

**మనస్సు స్థిరపడితే ప్రత్యాహారము అని అంటారు.**

ప్రశ్న:- ధారణస్థితి అనగా నేమి?

**బుద్ధి ఎప్పుడైతే స్థిరపడుతుందో ఆ స్థితిని ధారణ అని అంటారు.**

కనుక ధారణలోకి సాధకుడు యెప్పుడు ప్రవేశిస్తాడు అనేది యీ శ్లోకములో చెప్పబడినది. ఎప్పుడైతే స్థిరముగా వుంటాడో అప్పుడు అన్నిరకముల జ్ఞానములు అతనికి వచ్చేస్తాయి.

## ద్వితీయః అధ్యాయః - తృతీయా వల్లీ

మం॥ 1 : ఊర్ధ్వమూలోఽవాక్శాఖ ఏషోఽశ్వత్థః సనాతనః ।

తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృత ముచ్యతే ।

తస్మింల్లోకాః శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన ఏతద్వై తత్ ॥

మం॥ 18 ॥ మృత్యుప్రోక్తాం నచికేతో౽థలబ్ధ్వా విద్యామేతాం యోగవిధిం చ కృత్స్నమ్ ।
బ్రహ్మ ప్రాప్తో విరజో౽భూద్వి మృత్యు రన్యో౽ప్యేవం యో విదధ్యాత్మ మేవ ॥

## పురుషోత్తమప్రాప్తి - అశ్వత్థవృక్షము

మంత్రము 1 : ఊర్ధ్వమూలో౽వాక్శాఖ ఏషో౽శ్వత్థః సనాతనః ।
తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృత ముచ్యతే ।
తస్మింల్లోకాః శ్రితాః సర్వే తదు నాత్యేతి కశ్చన ఏతద్వై తత్ ॥

భావము :- అతి ప్రాచీనమగు అశ్వత్థవృక్షముయొక్క మూలము పై భాగమునకును, శాఖలు అధోభాగమునకు ప్రసరించి యుండును. అదే విశుద్ధ జ్యోతి స్వరూపము. అదే బ్రహ్మ. అదే అమృతమని చెప్పబడుచున్నది. దానినే సకలలోకములు ఆశ్రయించి యుండును. ఎవడును దీనిని అతిక్రమించలేడు. ఇదే ఆ పరతత్త్వము.

అశ్వత్థ అనేది ఒక వృక్షము. ఆ వృక్షాని కొక స్థితి వుంటుంది ప్రకృతిలో. మీరు ఖేచరీముద్ర వేసినప్పుడు ఆ అశ్వత్థవృక్ష స్థితిలోకి వెడతారు. ఎలా వెడతారు? ఇంద్రియాలన్నీ అంతర్ముఖమైనాయి. బుద్ధి స్థిరపడింది. బుద్ధి, మనస్సు లేకపోతే భూతకాలమూ లేదు, భవిష్యత్తు లేదు. వర్తమానంలోమాత్రమే వుంటారు. దాన్నే అశ్వత్థస్థితి అని అంటారు. సంస్కృతములో 'శ్వ' అనే పదమునకు రెండు అర్థము లున్నవి. అవి - నిన్న, రేపు. అశ్వ-అనగా నిన్నాలేదు, రేపు వుండదు. నిన్న, రేపు లేకపోతే ఏమున్నట్లు? వర్తమానము వున్నట్లు.

✍ అందుచేత ఖేచరీముద్రలో అశ్వత్థ అనే స్థితి వస్తే నిన్నటిగురించి ఆలోచించరు. రేపటిగురించి ఆలోచించరు. మీరు యే స్థితిలోకి వెడతారు? వర్తమానకాలస్థితిలోకి లేక అశ్వత్థస్థితిలోకి వెళతారు.

ప్రశ్న :- అశ్వత్థ అనే స్థితి దేనివలన వస్తుంది?

జవాబు:- ఖేచరీముద్ర సాధనవలన వస్తుంది.

ఎప్పుడైతే మీరు అశ్వత్థస్థితిలోకి వెడతారో అప్పుడు మీరు భగవంతుని బాహువుల స్పర్శను పొందుతారు. హనుమంతుడు యీ స్థితిని పొంది రాముడియొక్క బాహువులలో యిరుక్కుపోతాడు. రామాయణములో హనుమంతుడు, రాముడితో 'నేను సీతను కనుగొన్నాను' అని చెప్పినప్పుడు; రాముడు యేమి చేశాడు? నువ్వు సీత యెక్కడుందో నాకు చెప్పావు, అందుకు ప్రతిగా నేను నీకు యేమివ్వగలను? అని హనుమంతుని తన బాహువులలో బంధించాడు. అంతకన్న గొప్ప కానుక యింకేముంటుంది భక్తునికి?

## ఏకాదశస్థితిని సాధించిన హనుమంతుడు

మంత్రము 1 : పుర మేకాదశ ద్వారమజస్యావక్ర చేతసః ।
అనుష్ఠాయ న శోచతి విముక్తశ్చ విముచ్యతే ఏతద్వై తత్ ॥

భావము :- ఆ నిత్య విజ్ఞాన స్వరూపమగు ఆత్మయొక్క శరీర రూప పురము ఏకాదశద్వారములు కలది. ఏకాదశ ద్వారములనగా - బ్రహ్మరంధ్రము, రెండు కన్నులు, రెండు చెవులు, రెండు నాసికారంధ్రములు, ముఖద్వారము, నాభి, మూత్రద్వారము, మలద్వారము. అట్టి ఆత్మను ధ్యానించు మానవుడు శోకింపడు. అతడు యీ శరీరము వుండగనే కర్మబంధముల నుండి విముక్తుడగును.

హనుమంతుని మనము యెవరి అవతారముగా చెబుతాము? రుద్రుని అవతారముగా చెప్తాము. ఏకాదశ అనేది హనుమంతునియొక్క ఆ ఏకాదశ యోగసాధనగురించి చెబుతుంది. ఏంటా సాధన? ఏకాదశద్వారముల సాధన. హనుమంతుడు వాయుపుత్రుడు. మరి మనము యెవరి పుత్రులము? భౌతికజగత్తులో మనము యెవరికి పుత్రులమైనా శ్వాస లేకపోతే మనము లేము. కనుక మనముకూడ వాయుపుత్రుడువే. ఈ వాయువు మన శరీరాలలో ఏకాదశద్వారములలో తిరుగుతుంది. మనకు 5 జ్ఞానేంద్రియములు, 5 కర్మేంద్రియములు వున్నాయి. 5+5=10. ఒక్కొక్క గ్రహమునుండి పదిపది నాడులు శరీరములో వీటికి వెడుతూ వుంటాయి. 10×10=100. 100+1(బ్రహ్మనాడి)=101. ఈ మొత్తము విజ్ఞానమంతాకూడ మనకు హనుమంతుని జన్మరహస్యములో చెప్పబడినది.

## ' హంసః '

మంత్రము 2 : హంసః శుచిషద్వసురన్తరిక్ష సద్ధోతా వేదిష దతిథిర్దు రోణసత్ ।

నృషద్వ రసదృ తసద్వ్యోమ సదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ ॥

భావము :- పరమాత్మ సకల ప్రాణులయందును సకల పదార్థము లందును సర్వాంతర్యామిగ వుండును. సత్య స్వరూపమగు పరమాత్మ సర్వకారణమగుటచే మహత్తరమైనది. అంతట వ్యాపించియున్న ఆత్మ ఒక్కటే. అందు భేదము లేదు.

హంసః -- హంస అనగ హంస అని ఒక అర్థము; నిత్యానిత్య వివేకజ్ఞానము అని వేఱొక అర్థము వున్నది. అంతేగాక హంస పాలు-నీరు కలిసి వుంటే అందులోని పాలనుమాత్రమే త్రాగి, నీటిని విడిచిపెడుతుంది.

శుచిషత్=సూర్యరూపమున వుండునట్టిది. వసుః=అన్నిటిని వ్యాపింపజేయునట్టిది, వాయువు. అన్తరిక్షసత్= అనగ ఆకాశమున వాయురూపమున వుండును. హోతా=అగ్నిరూపమున వుండును. వేదిషత్=భూమి రూపమున వుండును. అతిథిః=సోమరూపమున, దరోణసత్= కలశమున వుండునట్టిది; లేక బ్రాహ్మణుడు. అతిథిః=అతిథి రూపమున, దురోణసత్= గృహమం దుండునట్టిది. నృషత్= మానవులయందుండునది. వరసత్= దేవతలలో వుండునది. ఋతసత్= సత్య రూపమున లేక యాగరూపమున వుండునది. వ్యోమసత్=ఆకాశమున తిరుగునది. అబ్జాః=నీటియందు శంఖాది రూపమున పుట్టునది. గోజాః= భూమియం దనేకరూపముల పుట్టునది. ఋతజాః= సత్కర్మల యందు అభివ్యక్తమగువాడు. అద్రిజాః=పర్వతములనుండి నద్యాది రూపమున పుట్టునది. ఋతం=సత్యస్వభావము కలది. బృహత్=సర్వకారణమైన మహత్తమ శక్తి కలది పరమాత్మ.

సాధనలో మీరు బాగ అభ్యసించవల్సినది శరీరమును నిశ్చలముగా వుంచుకొనుట. సాధనలో మీరు శరీరమును అసలు వుపయోగించుకోరు.

## 'యుక్తాహారవిహారస్య' అనేది సాధనలో యెందుకు పాటించాలి?

మంత్రము 3 : ఊర్ధ్వం ప్రాణమున్న యత్యపానం ప్రత్యగస్యతి ।

మధ్యే వామన మాసీనం విశ్వేదేవా ఉపాసతే ॥

భావము :- ఏది ప్రాణమును పై భాగమునకు తీసికొని వెళ్ళునో, అపానమును దిగువ భాగమునకు పంపునో, హృదయ మధ్యయందుండు ఆ పరమాత్మను సకల దేవతలు సేవించెదరు.

రాత్రి నిద్దురపోతున్నప్పుడు మీ దృష్టిని హృదయముమీద పెట్టుకోమన్నాడు సాధనలో. అలా పెట్టుకుంటే యేమౌతుందో యీ శ్లోకములో చెబుతున్నాడు. అన్నము లోపలికి వెళ్ళాక అరగాలికదా! అరగాలంటే సమానవాయువు పనిచేయాలి. సమానవాయువు పనిచెయ్యకుండా మీరు తీసికొన్న ఆహారములో మిగిలిపోయిన చెత్తాచెదారము క్రిందికి పోవాలిగా! అది క్రిందికి పోవాలంటే అపానవాయువు పనిచేయాలి. అందుచేత మీరు సూర్యాస్తమయానికి ముందే ఆహారము తీసికొని, రాత్రి 9-10గంటల మధ్య గనుక నిద్రపోతే అపానవాయువు తన పని పూర్తిచేస్తుంది. మీ దృష్టి హృదయముమీద వున్నది. అప్పుడు ప్రాణవాయువు యెటు వెళుతుంది? పైకి వెడుతుంది. అప్పుడు మీరు యోగసాధనలో విజయమును సాధిస్తారు. యోగసాధనలో ఆహారనియమాలు పాటించడము చాల అవసరము. అందుకనే కఠోపనిషత్తు చదువుకున్న తర్వాత పై సాధన చేసుకోండి కచ్చితముగ!

సాధన చేస్తున్నప్పుడు మీయొక్క 5 ప్రాణముల సంచారము యే దిశలో జరుగుతోంది అనేది రాగిచెంబు వున్న ప్రదేశము చెబుతుంది. ఒక కాగితము గాలికి కొట్టుకుపోయినట్లు, శరీరములో ప్రాణముల సంచారమును బట్టి రాగిచెంబుకూడ కదిలే అవకాశము వున్నది. అది మీ సాధనా తీవ్రత మీద ఆధారపడి వున్నది. అయితే సాధన చేస్తున్నప్పుడు దాని అంతు తేల్చుకోవాలి లేదా మరణించాలి. అంతేతప్ప ఫలితము రాలేదని సాధనని వదలరు. మీరు జీవితములో యేది సాధించాలన్నా యీ నియమమే వర్తిస్తుంది.

అపానం ప్రత్యగస్యతి అనే దానిలో అస్యతి= విసిరివేయడము అనే అర్థమున్నది. అందుకని సాధన చేస్తున్నప్పుడు ముఖ్యముగా రాత్రిపూట ఆహార నియమాలు కచ్చితముగా పాటించాలి. రాత్రిపూట కొంతమంది అల్పాహారము తీసికొంటారు. అయితే అది తీసుకునే ఆహారముకన్నా తక్కువ వుండాలిగాని, యెక్కువ వుండకూడదు. ఆ విధముగా తీసికొంటేనే సాధనలో ముందుకు సాగగలరు. సాధనలో మీనమేషాలు తెలుసుకుని చేస్తేనే ఫలితములు పొందగలరుగాని, వేళాకోళముగ చేస్తే ఫలితములు రావు.

'యుక్తము' అనే పదాన్ని ప్రయోగించాడు శ్రీకృష్ణుడు. యుక్తము అనగ యుక్తమైనది అని. సాధనలో యేది యెంతవరకు యుక్తమైనది అనేది మీరు నిర్ణయించుకోవాలి. రాత్రి మీరు నిద్రపోయేటప్పటికే మీరు తిన్న ఆహారము అరిగిపోవాలి. అప్పుడు లాభము యేమౌతుందంటే మీరు మీ దృష్టిని హృదయముమీద కేంద్రీకరించినప్పుడు అపానవాయువు ప్రకోపించదు. అపానము ప్రకోపించదుగనుక ప్రాణవాయువు క్రియాన్వితమౌతుంది. దానితో మీరు ఊర్ధ్వముఖముగా ప్రయాణిస్తారు.

1. నిరంతరము ఖేచరీముద్ర వేయాలి.

2. సాధనకు తగిన ఆహారము తీసికోవాలి. ముఖ్యముగా రాత్రిపూట తక్కువ ఆహారము తీసుకోవాలి.

ఈ నియమాలు పాటించలేకపోతే పోనీ, సాధనని తర్వాతి జన్మలో చేసికోండి, యేమీ అభ్యంతరము లేదు. మనము ఆహారమును, ఆహారము కోసము తీసికోవడము లేదు. రుచికోసము తీసికొంటున్నాము. అందువల్ల యోగసాధనలో ఆహారనియమాలను చాల జాగ్రత్తగా పాటించాలి. పైన చెప్పిన రెండు విషయములను పాటించడమువలన ఏమౌతుంది?

మంత్రము 6 : హన్త త ఇదం ప్రవక్ష్యామి గుహ్యం బ్రహ్మ సనాతనమ్ ।
యథా చ మరణం ప్రాప్య ఆత్మా భవతి గౌతమ ॥

భావమ్ము :- ఓనచికేత! నేను నీకు మఱల సనాతనమగు పరమాత్మనుగురించి వివరించి చెప్పెదను. బ్రహ్మనుగురించి తెలిసికొనక పోవుటచే మరణించిన తరువాత ఆత్మ యేమగునో దానినిగూడ చెప్పెదను.

రాత్రి నిద్రపోతున్నప్పుడు మీరు పైన చెప్పబడిన సాధనని చేస్తే, దానివలన మీకు యముని సాక్షాత్కారము లభిస్తుంది. అప్పుడు యముడు నచికేతునకు యెలాగైతే మార్గదర్శనము చేశాడొ; కచ్చితముగ ఆ యముడే మీకుగూడ మార్గదర్శనము చేస్తాడు. అయితే అందుకు తగిన సాధన చెయ్యడము చాలా అవసరము.

మంత్రము 9 : అగ్ని ర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ ।
ఏకస్తథా సర్వ భూతాన్తరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ ॥

భావము :- అనేక తార్కికుల కుబుద్ధిచే చలించు మనస్సు కలవారికి దృఢముగ ఆత్మస్థితిని బోధించుటకై మఱల ఆ విషయమే చెప్పబడుచున్నది.

అగ్ని అన్నా, యజ్ఞవిద్య అన్నా ఒక్కటే. కనుక కచ్చితముగ మీరందఱు మీ యిళ్ళల్లో 12 ఇటుకలతో యజ్ఞకుండము నిర్మించి 5 ఆవునేతి దీపాలను, 5 అగరబత్తీలతో వెలిగించండి. మీరు యే సాధన చేసిన, చెయ్యకపోయినా యిది మాత్రము చేయ్యండి. ఏ విధముగ అయితే ఫ్రిజ్‌లో పెట్టిన వస్తువును మీరు పెట్టి మర్చిపోయిన అది చల్లబడి వుంటుందో; అదే విధముగ ప్రతిరోజు పైన చెప్పిన యజ్ఞమును చేసి ఒక మాల గాయత్రిమంత్రమును ఉచ్చరించి, తర్వాత మీ యిష్ట దైవ నామమును స్మరించినట్లయితే యోగసాధనలో మీరు ముందుకు వెళతారుఅన్న దానిలో యెటువంటి సందేహము లేదు.

వీలైతే మహాలక్ష్మి మంత్రమును ఒక మాల చెయ్యండి. మహాలక్ష్మి ధనము, వనరులను మాత్రమే యివ్వదు. ఇంకా చాల యిస్తుంది. ఆవిడ విష్ణుమూర్తియొక్క శక్తి. విష్ణువు యెవరు? పరిపాలకుడు. యావద్విశ్వమును పాలిస్తాడు. ఈనాడు పరిపాలనా వ్యవస్థ యెంత గొప్పగా వున్నదో!! మనకు తెలుసుకనుక ఆ మహాలక్ష్మి సాధన వలన పరిపాలనా వ్యవస్థ సక్రియ మౌతుందని భావిస్తున్నాము. అందుకనే మహాలక్ష్మిమంత్రము ఒక మాల చెయ్యండి. అలాగే అవతార పురుషునికి మహాలక్ష్మి శక్తి అవసరము. కనుక ఒక మాల గాయత్రితోపాటు, ఒక మాల మహాలక్ష్మి మంత్రమునుకూడ చెయ్యండి.

10వ శ్లోకములో వాయువునుగురించి చెప్పాడు.

మంత్రము 10 : వాయుర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ ।
ఏకస్తథా సర్వ భూతాన్తరాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ ॥

భావము :- ఒకే ఒక వాయువు ప్రాణరూపమున సకల దేహములను ప్రవేశించి, తాను ప్రవేశించిన ఉపాధికను రూపమగు రూపమును అవిధముగ సకల అణువులయందు వుండు ఒకే ఒక ఆత్మ తనకు ఆధారమగు ప్రాణియొక్క రూపస్వభావాదులను పొందియుండును. ఆ ఉపాధులకు వెలుపల వుండును.

9వ శ్లోకములో అగ్నిని వుపయోగించి ప్రపంచములో వున్న అనేక రూపములను మనము యెలా వుపయోగించుకోవచ్చు అనేది చెప్పాడు. 10వ శ్లోకములో వాయువును యెలా వుపయోగించుకోవాలి? అనేది చెప్పాడు. వాయువుని వుపయోగించుకునేందుకు మీరు రెండురకములైన ప్రాణాయామములను కచ్చితముగ చేసికొండి. వాటిని రోజుకు కనీసము 20 నిమిషములపాటు చేసుకోండి. 1. లోమ-విలోమ ప్రాణాయామము. 2. ఓంకార సాధన. (లోతుగా శ్వాసను పీల్చుకోవడము. పూర్తిగ గాలి వదలడము. )

ఓంకార సాధన కచ్చితముగ జెనెటిక్ కోడ్‌ని మార్చేస్తుంది అని చాలామంది తమ పరిశోధనలు పూర్తి చేసి ఆ విషయమును చెప్పారు. అంతర్జాతీయ ఆరోగ్య సమాఖ్య సెక్రెటరీనే ఈ విషయమును సభాముఖముగ చెప్పాడు. పిల్లలు పుట్టరు అని వైద్యులు నిర్ణయించిన వారిని 800 మందిని యెన్నుకున్నాడు. వారిచేత ఓంకార సాధన 3 నెలలు సాధన చేయించాడు. కొద్ది నెలలలోనే వారిలో 80%మందికి పిల్లలు పుట్టారు. తర్వాత యెక్కడైతే ఆయన ఈ 800మందిచేత ఓంకార సాధన చేయించాడో అక్కడ మెడికల్ బిల్స్ తగ్గాయి.

అలాగే ఏ దేవాలయము చుట్టూనైన 112 ప్రదక్షిణలు చేసినా పిల్లలు పుడతారు. (గ్రహములలో చంద్రుడు సంతానకారకుడు. జీవశక్తికి సూర్యుడు ముఖ్యము. సూర్యుడికి 7 కిరణములు వుంటాయి. చంద్రుడుకి 16 కిరణములు వుంటాయి. 16×7=112. కాబట్టి పిల్లలు కావాలనుకునేవారు ఏదైనా దేవాలయములో112 ప్రదక్షిణలు చేస్తూ, ఓంకార సాధన చేస్తే వారికి కచ్చితముగ పిల్లలు పుడతారు. పై రెండింటిని బాగ అభ్యాసము చేసినవారితో కల్సి మీరుకూడ సాధన చేస్తే మీకుకూడ ఫలితములు తొందరగా వస్తాయి.

మంత్రము 11 : సూర్యో యథా సర్వలోకస్య చక్షు ర్న లిప్యతే చాక్షుషైర్బాహ్య దోషైః ।
ఏకస్తథా సర్వభూతాన్తరాత్మా న లిప్యతే లోకదుఃఖేన బాహ్యః ॥

భావము :- ఏవిధముగ సూర్యుడు లోకమునకంతటికిని నేత్రమై యుండియు నేత్రములకు సంబంధించు బాహ్య దోషములచే అవలిప్తుడుకాడో (సూర్యుడు తన కిరణములచే అశుచి పదార్థములను స్పృశించినను ఆ మాలిన్యము అతనికి అంటదు) అవిధముగనే సకల ప్రాణులయందు వున్నటువంటి ఒకే ఆత్మ పుణ్య పాపములను పొందదు.

భారతీయ ఆధ్యాత్మికతకు ఒక కొలబద్దగా వున్న రామాయణములో చెప్పబడిన సాధనలను మనము కఠోపనిషత్తు ద్వారా చేసికొనగలము. ముఖ్యముగ సుందరాకాండ.

ఈ జ్ఞానమును మీరు ప్రపంచమునకు అందించండి. ఎందుకంటే యిప్పుడుగనుక యీ జ్ఞానమును అందించకపోతే తర్వాత బాధపడవల్సివస్తుంది. ఎందుకంటే యిప్పటికే యీ జ్ఞానము పూర్తిగా దిగజారిపోంది. హిమాల్లోనే ఋషులు రెండు కూటమిలుగా విడిపోయి పనిచేస్తున్నారు. అయితే వారికిమాత్రము ఒక బాధ వున్నది. మేము యింతగా చెప్పినాకూడ ప్రతివారు నా ఉద్యోగము, నా పిల్లలు... అనే మాటలనే అంటున్నారుతప్ప ఒక్కరుకూడ యీ విద్యను నేర్చుకునేందుకు సముఖతను చూపించడంలేదు. మరి మేమెందుకు వారికీ విద్యను చెప్పాలి? వారికి యీ రహస్యాలను యెందుకు విప్పి చెప్పాలి? మనము వారికి మన జ్ఞానము నందించి మన శక్తిని యెందుకు దుర్వినియోగం చేసుకోవాలి? అర్హత లేనివారికి యెందుకు మేము యీ విషయాలను చెప్పాలి? మానవులకు చెప్పిచెప్పి మాకు విసుగొస్తోంది అని అంటున్నారు.

పరిణామక్రమమును తెలియనివాడు ఆత్మవిద్యను నేర్చుకోలేడు. ఆ విషయమును కఠోపనిషత్తులోనే తర్వాత చెబుతాడు.

మంత్రము 5 : యథాదర్శే తథాత్మని తథా స్వప్నే తథా పితృలోకే ।
యథాప్సు పరీవ దదృశే తథా గన్ధర్వలోకే ఛాయాతపయోరివ బ్రహ్మలోకే ॥

భావము :- ఏవిధముగ నిర్మలమగు అద్దమందు ప్రతిబింబము స్పష్టముగ కనిపించునో అవిధముగ నిర్మలబుద్ధి యందు ఆత్మయొక్క దర్శనము అస్పష్టముగ కలుగును. ఏ ప్రకారము స్వప్నమందు అస్పష్టముగ కనుపించునో ఆ ప్రకారమే పితృలోకమున అస్పష్టముగ కనుపించును. నీటియందు కనుపించినట్లే గంధర్వలోకమునను అస్పష్టముగనే కనుపించును. బ్రహ్మలోకమున ఛాయాతపములవలె (ప్రకాశము-దాని నీడ స్పష్టముగ కనుపించునట్లు) ఆత్మ స్పష్టముగ కనుపించును.

అంటే ఆత్మ యెక్కడ చాలాబాగ కనిపిస్తుంది? బ్రహ్మలోకంలో. శ్రీకృష్ణుడు యోగవిద్యను నేను మొదట సూర్యుడికి చెప్పాను అని చెబుతాడు. సౌరవ్యవస్థనిగురించి తెల్సికోకపోతే నువ్వు ఆత్మను దర్శించలేవు. నువ్వు ఎలక్ట్రికల్ ఇంజనీర్‌వి అవ్వాలనుకున్నావు. కాని ఒక్క

సూత్రమే నేర్చుకున్నావు. మఱి నువ్వు ఇంజనీర్‌వి యెలా అవుతావు? అవ్వలేవు. మొత్తము విద్యను అభ్యసించాలి. అప్పుడు అవుతావు. సర్వసమర్థత, సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వా న్నందించే యోగవిద్య 3 లేక 4 రోజులు కఠోపనిషత్తో లేదా మఱొకటో చదివితే రాదుగా!! వాటిని చదవడంవలన విషయము తెలుస్తుంది. ఇంకా యేమి చదవాలో తెలుస్తుంది. 1. సుందరకాండ చదవాలి. 2. సౌరవిద్య నేర్చుకోవాలి.

సౌరవిద్య రాబోయే రోజులలో చాల ప్రముఖపాత్ర వహించబోతోంది. సౌరవిద్యను నేర్చుకున్నవారే రాజకీయాలలో బాగ రాణిస్తారు. మీ పిల్లలకు ఈ విద్యను నేర్పించండి. ఈ విద్య నేర్పించకుండా నేడున్న భౌతికవిద్యను నేర్పించి, దానివలన మా పిల్లవాడికి వుద్యోగము రాలేదు అని బెంగపడట మెందుకు? సౌరవిద్య వుంటే వుద్యోగాలు యెందుకయ్యా!! మఱి భౌతికవిద్య నేర్చుకోవాలా? వద్దా? సౌరవిద్య నేర్చుకోనంతవఱకు అది చదవాల్సిందే. సౌరవిద్యను నేర్చుకున్న శిరిడిసాయి, ధునీవాలాబాబా మొ॥గు వుద్యోగాలు చెయ్యరు. మఱేమి చేస్తారు? సౌరశక్తిని వుపయోగించి అనేకమంది కోరికలు తీరుస్తారు, చమత్కారాలు చేస్తారు. ఆ విద్యను ప్రపంచానికి అందించడానికి మనము చేసే ప్రయత్నంలో మీకు వచ్చిన అవకాశాన్ని మీరు వుపయోగించుకుంటారా? లేదా? అన్నది మీ యిష్టమ్మీద ఆధారపడి వున్నది.

.................... సృష్టి ....................